నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 12 | సంచిక 78

గురువారం | 17 జనవరి 2019 | విజయవాడ

| పేజీలు 12+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : ఏకాదశి సా.6.36 నక్షత్రం. కృత్తిక ఉ.9.15, వర్జ్యం రా.2.26 నుంచి 4.02 వరకు
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు, సూర్యోదయం : ఉ.6.38 గం; సూర్యాస్తమయం: సా.5.48

ఫెడరల్ ఫ్రంట్‌కు ముందడుగు

జగన్, కేటీఆర్ కీలక భేటీ





• త్వరలో జగన్‌తో ఏపీలో సమావేశం కానున్న సీఎం కేసీఆర్ • ఇతర రాష్ట్రాల సీఎంలు, పార్టీ అధ్యక్షులతో గులాబీ బాస్ సమావేశం • జాతీయ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసం ప్రయత్నం • దానిలో భాగంగానే జగన్‌తో భేటీ అయి చర్చించిన కేటీఆర్ • రాష్ట్రాలకు అన్యాయం జరగవద్దంటే ఏకతాటిపైకి రావాలన్న జగన్ • పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన ప్రత్యేక హోదా హామీకే దిక్కులేకుండాపోయింది • ఈ పరిస్థితి అధిగమించాలంటే సంఖ్యపరంగా ఎంపీల మద్దతు పెరగాలి • దాని కోసం కేసీఆర్ ఏర్పాటు చేస్తున్న వేదిక మంచిదే...స్వాగతించదగ్గదే

దేశరాజకీయాల్లో గుణాత్మకమైన మార్పు రావాలని సమాఖ్య స్ఫూర్తితో జాతీయ స్థాయిలో ఒక ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ భావించారని టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగానే వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు నేతలను కలిసి మద్దతు కోరినట్లు చెప్పారు. బుధవారం వైస్సార్సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం ఇరువురు నాయకులు మీడియా ముందు మాట్లాడారు.

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు నేపథ్యంలో ఏపీ ప్రతిపక్ష నేత జగన్‌కు ఫోన్ చేసి మాట్లాడామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో, తాము ఈరోజు వచ్చి వారి బృందాన్ని కలిసి అన్ని విషయాలను పంచుకున్నామని తెలిపారు. తప్పకుండా ఒకే ఆలోచనాధోరణి ఉన్న నేతలందరూ ఒకే వేదికపై వస్తారని ఆశిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు దగ్గరగా ఉండే విధంగా జాతీయ రాజకీయాలు, రాజకీయ వ్యవస్థ ఉండాలన్న ఆలోచన ఉన్నవాళ్లు కలిసి వస్తారని తమకు విశ్వాసం ఉందని తెలిపారు. మిగతా 6లో


వాటా దక్కకుండా చేయాలనే



ఆంధ్రాకు రావాల్సిన వాటా దక్కకుండా చేస్తున్న కేసీఆర్‌తో జగన్ జట్టు కట్టారు

– నారా లోకేశ్

మోడీ కీలుబొమ్మల ఫ్రంట్



వైసీపీ, టీఆర్ఎస్‌ది ఫెడరల్ ఫ్రంట్ కాదు. నరేంద్ర మోడీ కీలుబొమ్మల కూటమి

– యనమల రామకృష్ణుడు

రాష్ట్రంపై పెత్తనం కోసమే



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కుట్రలు జరుగుతున్నాయి. ఆస్తులు రానీయకుండా చేస్తున్నారు.

– దేవినేని ఉమ

అమెరికాలో చికిత్స
జైట్లీకి క్యాన్సర్



• వైద్య చికిత్స కోసం అమెరికా వెళ్లిన అరుణ్ జైట్లీ • కిడ్నీ సమస్యే కారణమని అందరి భావన • కేన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లారని 'ది వైర్' కథనం

వివరాలు 6లో

బ్రహ్మానందానికి
బైపాస్ సర్జరీ



• వారం రోజులు ఆసుపత్రిలోనే బ్రహ్మానందం • గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన బ్రహ్మానందం • వెల్లడించిన హృద్రోగ నిపుణుడు రమాకాంత పాండ • పరిస్థితి నిలకడేనన్న వైద్యులు

వివరాలు 6లో

ఏకపక్ష విజయమే

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది టిడిపియేనన్న చంద్రబాబు



• రైతుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం
• వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి
• రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు టీడీపీకి మాత్రమే ఉంది
• ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

చిత్తూరు, /(తిరుపతి) సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగన్, షర్మిల వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఏపీ పోలీసులపై నమ్మకం లేదంటే ఈ రాష్ట్ర పౌరులుగా ఎలా ఉంటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. వైసీపీ నేతలు ఇక్కడ ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తారని ఆయన నిలదీశారు. విశాఖలో జగన్‌పై దాడి జరిగితే హైదరాబాద్ వెళ్లి ఎన్ఐఏ విచారణ కావాలంటున్నారని, కోడి కత్తి కేసును ఎన్ఐఏకి ఇవ్వడంపై కోర్టుకు వెళ్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీ పోలీసులపై మిగతా 6లో

కేరళ ప్రభుత్వానిది
సిగ్గుమాలిన చర్య



• శబరిమల వివాదాన్ని కేరళ ప్రభుత్వం జటిలం చేస్తోంది • ప్రపంచంలోని ఐదు బలమైన ఆర్థిక శక్తుల్లో ఒకటిగా భారత్‌ను నిలిపాం • అగ్ర వర్ణ పేదలకు 10 శాతం కోటా తీసుకొచ్చాం • పద్మనాభ స్వామి దర్శనానికి శశి థరూర్‌కు అనుమతి నిరాకరణ • ఆలయానికి మోడీతో పాటు వెళ్లిన శశి థరూర్ • లోపలికి అనుమతించని అధికారులు • బీజేపీ కుటిల రాజకీయమని వాఖ్యా

తిరువనంతపురం : కేరళలోని సీపీఎం ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలపై ప్రధాని నరేంద్ర మోడీ నిప్పులు చెరిగారు. శబరిమల వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం జటిలం చేస్తోందని, అధికారంలో ఉన్న ఒక ప్రభుత్వం చేపట్టిన అత్యంత సిగ్గుమాలిన చర్యగా ఇది దేశ చరిత్రలో నిలచిపోతుందని మోడీ మండిపడ్డారు. ఆధ్యాత్మికత, మతాలను సీపీఎం ప్రభుత్వం పట్టించుకోదనే విషయం తమకు తెలుసని, అయితే సిగ్గుతో తలదించుకునేలా ఇది రూపాంతరం చెందుతుందని ఊహించలేకపోయామని ఆయన అన్నారు. లైంగిక సమానత్వం గురించి కాంగ్రెస్, వామపక్షాలు భారీ ప్రసంగాలు ఇస్తాయని, కానీ ఆచరణలో దానికి విరుద్ధంగా వ్యవహరిస్తాయని ఎద్దేవా మిగతా 6లో

కుంభమేళా మొదలు



• పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు • భారీగా ఏర్పాట్లు చేసిన యూపీ ప్రభుత్వం • మహా శివరాత్రి వరకు కొనసాగనున్న వేడుకలు • పాల్గొన్న స్మృతీ ఇరానీ

హిందువులు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న ఆధ్యాత్మిక వేడుక కుంభమేళా మంగళవారం ప్రారంభమైంది. ఉదయం 5.15 గంటలకు రాజయోగ స్నానాలతో కుంభమేళా ప్రారంభమైంది. మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం నుంచి మార్చి 4 అంటే మహా శివరాత్రి వరకు ఈ కుంభమేళా సాగనుంది. వివరాలు 6లో

టీచర్లకు కూడా వేతన సంఘం సిఫార్సుల వర్తింపు

• దస్త్రానికి కేంద్రం ఆమోదం • మరింత మంది ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపు • ఉపాధ్యాయులకు, ఎయిడెడ్ ఉద్యోగులకు కూడా వేతనాల పెంపు • ప్రభుత్వంపై రూ. 1241.78 కోట్ల అదనపు భారం



బ్రెగ్జిట్‌లో థెరిస్సా ఓటమి



• బ్రిటన్ ప్రధానికి పార్లమెంటులో ఎదురుదెబ్బ • బ్రెగ్జిట్‌కు వ్యతిరేకంగా 432, అనుకూలంగా 202 ఓట్లు • ప్రధానిపై అవిశ్వాస తీర్మానం • ప్రవేశపెట్టిన ప్రతిపక్ష లేబర్ పార్టీ

వివరాలు 5లో

బిజెపి మేనిఫెస్టో కమిటీ
చైర్‌పర్సన్‌గా పురంధేశ్వరి

• వైసీపీ వైపు దగ్గుబాటి వెంకటేశ్వరావు మొగ్గు • పర్చూరు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీకి అవకాశం • సంక్రాంతి పేరుతో ఫ్లెక్సీలు • దగ్గుబాటి పురంధేశ్వరి కూడా వెళతారని ప్రచారం ? • అందుకేనా పురంధేశ్వరికి మేనిఫెస్టో కమిటీ చైర్‌పర్సన్ బాధ్యతలు ?

బీజేపీ మేనిఫెస్టో కమిటీలోని సభ్యులు: డి.పురందేశ్వరి(చైర్‌పర్సన్), ఐవైఆర్ కృష్ణారావు(కన్వీనర్), పి. విజయ బాబు, పీవీఎన్ మాధవ్, దాసరి శ్రీనివాసులు, షేక్ మస్తాన్, పాక సత్యనారాయణ, కె. కపిలేశ్వరయ్య, పి.సన్యాసి రాజు,సుదీష్ రాంబోట్ల, డీఎఆర్ సుబ్రహ్మణ్యం



(ఏపీ–పొలిటికల్‌బ్యూరో–ఒంగోలు సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఏపీలో పార్టీ సీనియర్ నేతలు చేజారకుండా బీజేపీ నాయకత్వం కసరత్తు చేస్తోంది. వైసీపీలోకి దగ్గబాటి పురందేశ్వరి దంపతులు వెళ్లే అవకాశమున్న నేపథ్యంలో వారిని ఆపేందుకు కమలం నాయకత్వం ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తోంది. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీకి ఛైర్‌పర్సన్‌గా దగ్గబాటి పురందేశ్వరీని ఆ పార్టీ నాయకత్వం నియమించింది. ఇలా ఆంధ్రప్రదేశ్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వం ఏపీకి చేసిన సాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చేపట్టనున్న బస్సు యాత్రకు ఏర్పాట్లు జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఎన్నికల్లో బీజేపీ ప్రజలకు చేరువయ్యేలా మేనిఫెస్టోను రూపొందించడానికి కన్నా లక్ష్మీనారాయణ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా బీజేపీ సీనియర్ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరిని నియమించారు. కమిటీ కన్వీనర్‌గా ఏపీ మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావును నియమించారు. వీరితోపాటు కమిటీలో మొత్తం 11 మంది సభ్యులు ఉన్నారు. ఇదిలావుంటే సీనియర్ రాజకీయ నాయకుడైన డాక్టర్ మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతే ఇంతే!



సార్ త్వరలో మనకు రిటర్న్ గిఫ్ట్ వచ్చేలా ఉంది

సూర్య
హైదరాబాద్
గురువారం
17 జనవరి 2019

హంసలా బతకడం బాబుకు చేతకాదు : కన్నా



విజయవాడ, మేజర్‌న్యూస్: టీడీపీ హయాంలో చెప్పుకోదగ్గ కనీసం 15 అభివృద్ధి పథకాలన్నా ఉన్నాయా అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఎప్పుడూ కాకిలాగా బతుకుతాడే తప్పా హంసలా బతకడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు చేతకాదని ఆయన ఎద్దేవ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి ఇష్టమొచ్చిన ఫ్రంట్‌లోకి వాళ్లు వెళ్లొచ్చని, అందరూ చంద్రబాబు చెప్పిన ఫ్రంట్‌లోకి వెళ్లాలా అంటూ ధ్వజమెత్తారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన టీడీపీ పాలనపై నిప్పులు చెరిగారు. అమిత్ షాను అడ్డుకుంటామనడం టీడీపీ సంస్కృతని ఆరోపించారు. ప్రతిదానికి చంద్రబాబు సైంధవుడిలా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు స్టీల్ ఫ్లాంట్ వస్తుందని తెలిసి టీడీపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు రాయలసీమపై చిత్తశుద్ధి ఉంటే హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేసేవారని అన్నారు. చార్మినార్ కట్టించిన వ్యక్తి రేపు విశాఖ రైల్వే జోన్‌కు కూడా శంకుస్థాపన చేస్తాడని ఎద్దేవ చేశారు. అమిత్ షాను ఎందుకు అడ్డుకుంటారో టీడీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఒంటరిగానే ఎన్నికలకు వెళుతుందని స్పష్టం చేశారు.

కేసీఆర్ ఫ్రంట్... మోడీకి టెంట్

వైసిపి- టిఆర్‌ఎస్‌ల బంధం కాపాడుతున్న ప్రధాని

- మేం చెప్పిందే నిజమవుతోందన్న టిడిపి
- ముగ్గురు మోడీల చీకటి ఒప్పందం బహిర్గతం
- ఏపిపై పెత్తనం కోసం కేసీఆర్ యత్నం
- ఎవరు కలసినా టిడిపినేం చేయలేరు
- విద్వేషాలను రెచ్చగొడితే అనుభవిస్తారు

(ఏపీ-పొలిటికల్ బ్యూరో)

వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డితో టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీపై అధికార పక్షం నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. వారు ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు కోసం భేటీ కాలేదని, ప్రధాని నరేంద్రమోదీని కాపాడే ఫ్రంట్‌కు శ్రీకారం చుడుతున్నారని ఆరోపించారు. ఏపీపై పెత్తనం కోసం ఈ ఫ్రంట్ వస్తుందని విమర్శలుగుప్పించారు. వైసీపీ, టీఆర్‌ఎస్ ములాఖత్‌పై తాము తొలినుంచి చెబుతున్న విషయాలే నేడు నిజమవుతున్నాయని మంత్రులు, అధికార టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఏపీలో వైసీపీ తరపున కేసీఆర్ ప్రచారానికి వస్తే టీడీపీకి 160 ఎమ్మెల్యే సీట్లు వస్తాయని పేర్కొన్నారు. తెలుగు తల్లి, ఆంధ్రోళ్లు దొంగలు, ఆంధ్రోళ్ల బిర్యాని పేడతో సమానం అన్న కేసీఆర్‌తో వైసీపీ దోస్తీయా అని టీడీపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముగ్గురు మోడీ చీకటి ఒప్పందం ఈ భేటీతో బహిర్గతమైందని వైసీపీ, టీఆర్‌ఎస్ భేటీపై మంత్రి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ లాగా తాము ఎవరొచ్చినా అడ్డుకోమని, ఒకవేళ టీఆర్‌ఎస్ అధినేత ఏపీలోకి వచ్చినా అది తమకే మేలు చేస్తుందని వారు స్పష్టంచేశారు.



వాటా దక్కకుండా చేయాలనే : నారా లోకేశ్

ఆంధ్రాకు రావాల్సిన వాటా దక్కకుండా చేస్తున్న కేసీఆర్‌తో జగన్ జట్టు కట్టారని ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. కేసీఆర్‌తో కలిసి జగన్ ఆంధ్రా ద్రోహుల ఫ్రంట్ ఏర్పాటు చేశారన్నారు. ఢిల్లీ మోదీ, ఆంధ్రా మోదీ, తెలంగాణ మోదీ ఒక్కటయ్యారని ఎద్దేవా చేశారు. ఇంతకాలం వారి మధ్యన ఉన్న చీకటి ఒప్పందం ఇప్పుడు బహిర్గతమైందని పేర్కొన్నారు. ఆంధ్రాలో పుట్టిన వారంతా రాక్షసుల వారసులని కేసీఆర్ అవమానించారని, ఆంధ్రా బిర్యాని పేడలా ఉంటుందని అవహేళన చేశారని లోకేశ్ గుర్తుచేశారు.

ఏపీపై పెత్తనం కోసమే : దేవినేని ఉమా

టీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ భేటీపై ఏపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పందించారు. ముగ్గురు మోడీలు ఆంధ్రప్రదేశ్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియాతో సమావేశంలో ఉమా మాట్లాడుతూ ఏపీకి చెందిన ఆస్తుల పంపకాల్లో కేసీఆర్ అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఏపీ భవన్, ఢిల్లీ, హైదరాబాద్‌లో ఆస్తులపై అడ్డుపడుతున్నారు. హైదరాబాద్‌లో సీమాంధ్రులు ఎప్పటికైనా కిరాయిదారులేనని కేసీఆర్ అన్నారు. ఆంధ్రావాళ్లు పన్ను ఎగ్గొడతారు, దొంగలు అని కేసీఆర్ చెప్పారు. లంకలో పుట్టిన వాళ్లు అందరూ రాక్షసులే, ఆంధ్రావాళ్లు కూడా అంతే అన్నారు. తెలుగుతల్లి మా తల్లే కాదు, తెలుగుతల్లి మా పాలిట దెయ్యమన్నారు. రికార్డింగ్ డ్యాన్స్ సంస్కృతి ఆంధ్రా వాళ్లదని కేసీఆర్ చెప్పారు. ఆంధ్రాపోలీసులు మీకు పనికిరారు, న్యాయం చేయరు. జగన్‌కు ఆంధ్ర పోలీసులు వద్దు, తెలంగాణ పోలీసులు ముద్దు. కవిత సహా టీఆర్‌ఎస్ నాయకులు పోలవరం ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలవరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టులో కేసులు వేశారు. ఇప్పటికీ సుప్రీంకోర్టు, ఎన్జీటీలో కేసులు పెండింగ్‌లో ఉన్నా యి. ఒడిశాతో చేతులు కలిపి చేయని కుట్రలు లేవు. రాష్ట్రానికి తెలంగాణ రూ.5200 కోట్లు విద్యుత్ బకాయిలను చెల్లించాలి. పోలవరం ప్రాజెక్టు 62 శాతం పూర్తయితే, పునాదులు కూడా కాలేదంటున్నారు. ఏడు ముంపు మం డలాలు ఏపీలో కలిపితేనే సీఎంగా ప్రమాణం చేస్తానని చంద్రబాబు చెప్పారు అని ఉమా గుర్తు చేశారు. జగన్ మోహన్‌రెడ్డి టీఆర్‌ఎస్‌తో చేతులు కలిపి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జగన్‌ను రిమోట్ కంటల్‌గా వాడుకుని ఆంధ్రప్రదేశ్‌పై పెత్తనం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

అది మోదీ పప్పెట్స్ ఫ్రంట్-యనమల

వైసీపీ, టీఆర్‌ఎస్‌ది ఫెడరల్ ఫ్రంట్ కాదని మోదీ పప్పెట్స్ ఫ్రంట్ అని మంత్రి యనమల రామకృష్ణ ఎద్దేవా చేశారు. ఇంకా చెప్పాలంటే బీజేపీ తోలు బొమ్మల ఫ్రంట్ అని, మోదీ చేతిలో కీలు బొమ్మల ఫ్రంట్ అని విమర్శించారు. ఓట్లను మోదీకి మూటగట్టడం కేటీఆర్, జగన్ భేటీలో కుతంత్రమని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఒకే వేదికపై వస్తున్నాయని తెలిపారు. బీజేపీ వ్యతిరేక పార్టీలను అడ్డుకొనేందుకు ఇది ఫ్రంట్ ఎత్తుగడగా అభివర్ణించారు. ఇంతకాలం వారి మధ్యనున్న చీకటి ఒప్పందం బహిర్గతమైం దని యనమల పేర్కొన్నారు. మోదీ డైరక్షన్‌లోనే కేటీఆర్-జగన్ భేటీ అయ్యారని చెప్పారు. దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఒకే వేదికపైకి వస్తున్నాయని, దానిని అడ్డుకునేందుకే ఫ్రంట్ ఎత్తుగడ అని యనమల చెప్పారు. ఏపీకి అన్యాయం చేసిన వాళ్లంతా ఒకచోట చేరుతున్నారని విమర్శించారు. టీఆర్‌ఎస్, వైసీపీ రహస్య బంధంపై టీడీపీ చెప్పిందే నిజమైందని మంత్రి యనమల చెప్పుకొచ్చారు.

కేసీఆర్‌కు డబుల్ గిఫ్ట్ : బుద్దా వెంకన్న

ఏపీకి సీఎం కేసీఆర్ రావొచ్చని, వస్తే తాము డబుల్ గిఫ్టులు ఇస్తామని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న చెప్పారు. ఏడాదిగా సీఎం చంద్రబాబు చెబుతున్న విషయాలు నిజమయ్యాయని, ప్రధాని మోదీ డైరక్షన్‌లో కేసీఆర్, జగన్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. పదవులు, ఆస్తుల పరిరక్షణ కోసం ఏమైనా చేస్తారని తేలిపోయిందని, వైసీపీకి అంతిమ ఘడియలు వచ్చాయని జోస్యం చెప్పారు. జగన్ తీరును చూసి ప్రజలు ఛీకొడుతున్నారని, ఏపీలో కేసీఆర్ విష రాజకీయాలు చేస్తున్నారని బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఒక్క సీటు కూడా గెలవదని, కేసీఆర్ మాదిరిగా ఇక్కడికి, అక్కడికి ఎవరూ రావొద్దని తాము చెప్పబోమని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

కేసీఆర్ వస్తే టీడీపీకి 160 సీట్లు-ఎంపీ నాని


మోదీపై దేశ ప్రజలు ఎప్పుడో నమ్మకం కోల్పోయారని ఎంపీ కేశినేని నాని అన్నారు. దేశంలో బీజేపీ వ్యతిరేక ఫ్రంట్, అనుకూల ఫ్రంట్ మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు. ఫెడరల్ ఫ్రంట్ ఓ కిచిడీ ఫ్రంట్ అని వ్యాఖ్యానించారు. ఫెడరల్ ఫ్రంట్ తరపున జగన్‌తో చర్చలు నిష్ప్రయోజనమన్నారు. ఏపీలో టీడీపీకి 130 సీట్లు రావడం ఖాయమని అయితే జగన్ తరపున కేసీఆర్ ప్రచారం చేస్తే టీడీపీకి 160 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో బీజేపీకి 130 సీట్లకు మించి రావని ఆయన అన్నారు. మోదీకి మద్దతిచ్చేందుకే కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ అని మండిపడ్డారు. కేసీఆర్ ద్వారా జగన్, మోదీకి మద్దతివ్వబోతున్నారని ఫెడరల్ ఫ్రంట్ పేరిట భేటీ అందులో భాగమే అని అన్నారు. వీరివురూ కలిసి ఏపీ రాజకీయాల్లోకి వస్తే టీడీపీ స్వాగతిస్తోందని ఎంపీ కేశినేని నాని తెలిపారు.

నేడు లండన్‌కు వైఎస్ జగన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత, ఏపీ ప్రధాన ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్‌డ్డి లండన్‌కు వెళ్లనున్నారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి జగన్ కుటుంబంతో కలిసి లండన్‌కు బయల్దేరన్నూరు. ఐదు రోజుల పాటు లండన్‌లోనే ఆయన గడపనున్నారు. పర్యటన ముగించుని ఈ నెల 22వ తేదీ రాత్రికి ఆయన హైదరాబాద్‌కు తిరిగి వస్తారు. ఇదిలావుంటే వై.ఎస్.జగన్ కుమార్తె వర్ష లండన్‌లో చదువుకుంటున్న సంగతి తెలిసిందే. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆమె విద్యాభ్యాసం చేస్తున్నారు. కుమార్తెను చూసేందుకు కుటుంబసమేతంగా జగన్ లండన్ వెళ్తున్నారు. ఇటీవలే జగన్ ఏడాదిపాటు ఏపీలో ప్రజా సంకల్ప యాత్ర ముగించుకున్న ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఇది తొలి సమావేశమే : విజయసాయి రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్:ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటులో భాగంగా టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో భేటీ కావడం ప్రారంభం మాత్రమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. సమావేశం అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్, కేటీఆర్‌లు ఫెడరల్ ఫ్రంట్ గురించి చర్చలు జరిపారన్నారు. త్వరలో కేసీఆరే స్వయంగా వైఎస్ జగన్‌తో చర్చలు జరుపుతారని తెలిపారు. రాష్ట్రాల హక్కు కోసం కేంద్రంతో పోరాడాటానికి ఒక వేదికగా ఫెడరల్ ఫ్రంట్ నిలుస్తుందని, ఇది ఒక్క టీఆర్‌ఎస్, వైసీపీది మాత్రమే కాదన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలు ఇందులో భాగమవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టీఆర్‌ఎస్ పోటీ చేయదని, అభ్యర్థులను నిలపదన్నారు. ఫెడరల్ ఫ్రంట్‌లో ఏ ప్రాంతీయ పార్టీలైతే భాగమవుతాయో వారికి మద్దతుగా ఫెడరల్ ఫ్రంట్ ప్రచారం నిర్వహిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేవారికే వైసీపీ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఎయిర్‌పోర్టులోకి కత్తి ఎలా వచ్చింది, ఎవరు తెచ్చారు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసులో నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ) ఐదోరోజు విచారించింది. నిందితుడి విచారణ న్యాయవాదుల సమక్షంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఐదోరోజు విచారణలో భాగంగా నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావును న్యాయవాది సలీం సమక్షంలో విశాఖపట్నంలోని కైలాసగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విచారించారు. శ్రీనివాస్ 20 మంది యువతులతో మాట్లాడిన కాల్ డేటా వివరాలపై ఎన్‌ఐఏ అధికారులు ప్రశ్నించారని న్యాయవాది సలీం తెలిపారు. ఎయిర్‌పోర్టులోకి కత్తి ఎలా వచ్చింది. ఎవరు తెచ్చారు అనే అంశాలపై శ్రీనివాస్‌కు ప్రశ్నించారని పేర్కొన్నారు. శ్రీనివాస్ కాల్ డేటాను అధికారులు పరిశీలించారని చెప్పారు. మిగిలిన రెండు రోజులు శ్రీనివాస్‌ను ఎక్కడ విచారస్తారనేది ఎన్‌ఐఏ ఇంకా చెప్పలేదని సలీం బుధవారం మీడియాకు చెప్పారు. ఇదిలావుంటే వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిన రోజు ఎయిర్ పోర్ట్ లాంజ్ వద్ద ఉన్న ఇద్దరి వ్యక్తుల నుంచి ఎన్‌ఐఏ అధికారులు వివరాలు సేకరించినట్టు సమాచారం.

బాబుతో భేటి అయిన జెసి బ్రదర్స్

మా పిల్లల గురించి చర్చించలేదు



(ఏపీ-పొలిటికల్ బ్యూరో)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో జే.సీ.బ్రదర్స్ బుధవారంనాడు భేటీ అయ్యారు. రాజకీయ అంశాలు, జిల్లా పరిస్థితులపై వారు సీఎంతో చర్చించినట్లు తెలిసింది. ఇదిలావుంటే తమ కుమారులను రాజకీయాల్లోకి తెచ్చే యోచన జే.సీ.బ్రదర్స్ చేస్తున్న విషయం తెలిసిందే.

తెలంగాణ నుంచి వచ్చి బురద చల్లడానికి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. ఎవరు ఎంత మందిని కలిసినా టీడీపీ ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. వైసీపీ, టీఆర్‌ఎస్ దోస్తీ గురించి తమకు ముందే తెలుసన్నారు. వైసీపీ, టీఆర్‌ఎస్ పార్టీలు ఇప్పుడు కలవడం ఏంటి ఏడాది నుంచే కలిసి పనిచేస్తున్నాయని జేసీ చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్నారు. దేశంలో ఎవరు ఎక్కడికైనా రావొచ్చని తెలిపారు. ఫెడరల్ ఫ్రంట్ లేదు, పాడు లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఒక్కోసారి ఒక్కొక్కరికి కోపం వస్తుందని, ఇప్పుడు కేసీఆర్‌కు వచ్చిందని తెలిపారు. అలాగే వైఎస్ షర్మిళ ఫిర్యాదుపైనా స్పందించిన ఆయన ఆమె తన కుమార్తెలాంటిదన్నారు. వ్యక్తిగతంగా తాను విమర్శించలేదని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి చెప్పారు. కులాంతర వివాహం చేసుకున్నందుకు వైఎస్ కుటుంబాన్ని గతంలోనే అభినందించానని ఆయన చెప్పారు. షర్మిళను విమర్శించి ఉంటే తనకు పాపం తగులుతుందని జేసీ చెప్పారు. వైఎస్ కుటుంబం కులాలను రెచ్చగొట్టడంపైనే విమర్శించానని ఎంపీ జేసీ గతంలో తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తమ పిల్లలకు ఎన్నికల్లో సీట్లు ఇచ్చే అంశంపై సీఎం చంద్రబాబుతో చర్చించలేదని టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించేందుకే సీఎంను కలిశామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉదయం సీఎం చంద్రబాబుతో జేసీ బ్రదర్స్ భేటీ అనంతరం జేసీ ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

తలసాని ఖబడ్దార్

మరోసారి ఆంధ్రాకొచ్చావో తీవ్ర పరిణామాలు

విజయవాడ, మేజర్‌న్యూస్:తలసాని మరోసారి ఆంధ్రాలో అడుగు పెడితే ఖబడ్దార్ అంటూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. సంక్రాంతి వేడుకల కోసం టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ ఏపీకి వచ్చిన సంగతి తెలిసిందే. విజయవాడ దుర్గమ్మ దర్శనాంతరం, యాదవులు ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు, రిటర్న్ గిఫ్ట్ వ్యవహారంపై తలసాని సంచలన వ్యాఖ్యలు చేశారు. రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇస్తామని, గిఫ్ట్ రెడీగా ఉందని వ్యాఖ్యానించిన ఆయన మాటలకు తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. తలసాని వ్యాఖ్యలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తలసాని మరోసారి ఆంధ్రాలో అడుగు పెడితే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. తలసా ని వల్ల ఆంధ్రాలో యాదవులు తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణలో బీసీ కులాలను రిజర్వేషన్ నుంచి తొలగిస్తే తలసాని నోరు ఎత్తకపోవడం సిగ్గు చేటని విమర్శలు గుప్పించారు. తెలంగాణ కంటే ఆంధ్రలో బలమైన బీసీ నేతలు ఉన్నారని . మంత్రి పదవి కోసమే తలసాని ఆంధ్రాలో ఇన్ని పాట్లు పడుతున్నారని శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

ఫ్రంట్ కోసమే జగన్, కేటిఆర్ భేటి

ఏ పార్టీతోనూ పొత్తులుండవని తేల్చి చెప్పిన వైసిపి అధికార ప్రతినిధి అంబటి రాంబాబు



విజయవాడ, మేజర్‌న్యూస్: టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో కేవలం ఫెడరల్ ఫ్రంట్ గురించే మాత్రమే చర్చించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ నేతలు పనిగట్టుకుని విషప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబుది నీచమైన మనస్తత్వమని ఆరోపించారు. బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఫెడరల్ ఫ్రంట్ కోసం దేశవ్యాప్తంగా అందరి నేతలతోనూ చర్చల్లో భాగంగానే వైఎస్ జగన్‌తో టీఆర్‌ఎస్ నేతలు కలిశారని స్పష్టం చేశారు. దీనిపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని అంబటి ధ్వజమెత్తారు. "చంద్రబాబులా మేము ఎవరికి కొమ్ము కాయం, లాలూచీలు ఉండవు, ఏ పార్టీతో పొత్తులుండవు. చంద్రబాబు కేసీఆర్‌ను అమరావతికి ఎందుకు పిలిచారు, కేసీఆర్ నిర్వహించిన యాగానికి చంద్రబాబు ఎందుకు వెళ్లారు. మేము మీలా సీట్ల కోసం పాకులాడే రకం కాదు, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. కేటీఆర్ మాతో ఫెడరల్ ఫ్రంట్ గురించి చర్చలు జరిపితే టీడీపీ నేతలు కుక్కల్లా మొరుగుతున్నారు. హరికృష్ణ శవం పక్కన పెట్టుకుని రాజకీయ ప్రయోజనాల కోసం టీఆర్‌ఎస్‌తో చంద్రబాబు చర్చలు జరిపింది నిజమా, కాదా, టీఆర్‌ఎస్ ఛీ అన్న తర్వాత కాంగ్రెస్‌తో చంద్రబాబు పొత్తుపెట్టుకున్నారు.

షర్మిల వ్యక్తిత్వం దెబ్బతీసేందుకు టీడీపీ కుట్ర

దివంగత నేత వైఎస్సార్ కుమార్తె షర్మిల వ్యక్తిత్వం దెబ్బతీయాలని టీడీపీ చేస్తున్న ప్రయత్నంపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. షర్మిలపై ఇలాంటి దుష్ప్రచారాలు రావటం బాధ కలిగిస్తోంది. చంద్రబాబు తన రాజకీయ ప్రత్యర్థుల వ్యక్తిత్వం దెబ్బతీసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబుది నీచమైన స్వభావం.అంటూ అంబటి రాంబాబు విమర్శించారు.

షర్మిల ఫిర్యాదుపై వేగం పెంచాం

అదనపు డీసీపీ రఘువీర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరి వైఎస్ షర్మిల ఇచ్చిన ఫిర్యాదుపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో విచారణ వేగం పెంచామని అదనపు డీసీపీ రఘువీర్ తెలిపారు. కొన్ని యూట్యూబ్ చానళ్లు, ఫేస్‌బుక్ గ్రూప్‌లలో ఎక్కువగా అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టారన్నారు. సామాజిక మాధ్యమాల్లో వీడియోలు, కామెంట్లకు సంబంధించి యూఆర్‌ఎల్‌లపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.ఇప్పటికే విచారణ కోసం స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశామని, యూట్యూ బ్, ఫేసుబుక్ నుంచి సమాచారం రావలసి ఉందని రఘువీర్ తెలిపారు. వీడియోలు తయారు చేసిన వాళ్లతో పాటు దీని వెనుకాల ఉన్న వాళ్లను కూడా గుర్తించి వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదుపైన ముగ్గురుని అరెస్ట్ చేశామని, తాజాగా చేస్తున్న దాం ట్లో వాళ్ల ప్రమేయం ఉందా అన్న కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని చెప్పారు. సోషల్‌మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నవారితోపాటు చేయిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకుని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరుతూ షర్మిల తన భర్త అనిల్ కుమార్‌తో కలసి సోమవారం హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్‌కు ఫిర్యాదు చేశారు.

తెలుగు చంద్రులిద్దరి ఫ్రంట్లు విఫలమే

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బీజేపీ జాతీయ సమావేశాలు ఉత్సాహభరితంగా జరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మరోసారి మోదీ అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లాలని జాతీయ సమావేశం నిర్వహించిందని పేర్కొన్నారు. ఇద్దరు చంద్రులు ఫ్రంట్ల కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఇద్దరి ప్రయత్నాలు విఫలం కావడం తథ్యమన్నారు.

ఎవరైనా ఫ్రంట్ పెట్టుకోవచ్చు, టెంట్లు వేసుకోవచ్చని, దాని వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని లక్ష్మణ్ తెలిపారు. ఈ ఫ్రంట్లు టెంట్ల వల్ల ప్రయోజనం లేదన్నారు. గతంలో ఇలాంటి ప్రయత్నాలు విఫలమయ్యాయని చెప్పారు. ఇదంతా కుటుంబ పార్టీలన్ని కలిసి తమ ఉనికి చాటుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు మాత్రమేనన్నారు.

జాతీయ పార్టీ లేని కూటములు ఎన్నికట్టినా అది విఫలమవుతుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణప్రజలు సైతం మోదీకే పట్టం కట్టాలని ఆసక్తి చూపుతున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు టీఆర్‌ఎస్‌కు ఓటు వేసే పరిస్థితి లేదని చెప్పారు. కూటములు, ఫ్రంట్లు ప్రధాని అభ్యర్థి ఎవరనేది తేల్చుకోలేకపోతున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కూటమి కూడా ప్రధాని అభ్యర్థి ఎవరనేది తేల్చుకోవాలని లక్ష్మణ్ అన్నారు.

ఏపీలో ఎవరితో కలిసి పోరాటం చేస్తారు

సీపీఐ నేత కె.రామకృష్ణ



విజయవాడ, మేజర్‌న్యూస్: ఫెడరల్ ఫ్రంట్ పేరుతో మోదీకి అనుకూలంగా జగన్, కేసీఆర్ పనిచేస్తున్నారని సీపీఐ నేత కె.రామకృష్ణ విమర్శలు గుప్పించారు. తలసాని శ్రీనివాస్ తెలంగాణలో చేసిందేమిటి అని ప్రశ్నించారు. ఏపీలో ఎవరితో కలిసి పోరాటం చేస్తారని నిలదీశారు. షర్మిళ వ్యవహారంపై మాట్లాడుతూ షర్మిళపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షర్మిళ ఫిర్యాదుకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. 40 ఏళ్ల అనుభవమున్న చంద్రబాబు షర్మిల వ్యవహారంలో ఇలానేనా వ్యవహరించేదని విమర్శించారు. షర్మిళ వ్యవహారంలో చంద్రబాబు తీరు సరికాదని రామకృష్ణ మండిపడ్డారు. టీడీపీ నేతల కనుసన్నల్లో కోడి పందాలు జరుపుతూ వేల కోట్లు బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా కోడి పందాలు, వేలకోట్ల బెట్టింగ్‌లు జరుగుతుంటే హోంమంత్రి పట్టించుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అనే అనుమానం కలిగేలా టీడీపీ నేతల పాలన ఉందని విమర్శించారు.

కేసీఆర్, జగన్ మధ్య ఫెవికాల్ బంధం : తులసిరెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్:కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ మిథ్య అని ఏపీ కాంగ్రెస్ నేత తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. 200 మంది ఎంపీలు మద్దతు ఇచ్చినా ఏపీకి హోదా ఇవ్వలేదన్నారు. తెలుగు రాష్ట్రాల ఎంపీలు కలిస్తే హోదా ఏలా వస్తుంది అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్, జగన్ మధ్య ఫెవికాల్ బంధం ఉందన్నారు. జగన్ సెల్ఫ్ గోల్ కొట్టుకుంటున్నారని తులసి రెడ్డి విమర్శించారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ సస్యశ్యామలం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: వేల కోట్ల రూపాయలు వెచ్చించి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారనుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. దంతాలపల్లి మండలం కుల సంఘాలు, తదితర 25 కుటుంబాల వారు మండలంలోని ఉగ్గంపల్లిలో రెడ్యా సమక్షంలో టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. రెడ్యా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా రెడ్యా మాట్లాడుతూ.. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. సీమాంధ్ర పాలనలో నిర్లక్ష్యానికి గురైన వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఖరీఫ్ నాటికి డోర్నకల్‌కు కాళేశ్వరం జలాలను రప్పించి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.



ఫెడరల్ ఫ్రంట్‌తో హోదా రాదు : కాంగ్రెస్ నేత రామచంద్రారెడ్డి

విజయవాడ, మేజర్‌న్యూస్‌ః ఫెడరల్ ఫ్రంట్‌తో ఏపీకి ప్రత్యేక హోదా రాదు కానీ మోదీని మళ్లీ గద్దెనెక్కించేందుకే ఈ ప్రయత్నం అని వైసీపీ, టీఆర్‌ఎస్‌లపై ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వల్లే ఏపీకి ప్రత్యేక హోదా సాధ్యమవుతుందన్నారు. ఫెడరల్ ఫ్రంట్ మోదీ బినామీ ఫ్రంట్ అని పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని ఏపీలో పర్యటించినప్పుడు, తెలంగాణ ఎన్నికల్లోనూ, దుబాయ్ పర్యటనల్లో కూడా రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారన్నారు. ఏపీకి హోదా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందని, ఆ హామీ విషయంలో తాము బాకీపడ్డామని కూడా రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారని ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధాని మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్రంలోని గడప, గడపకు తీసుకెళ్లే కార్యక్రమం చేపడతామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రంలోని ప్రకాశం, అనంతపురం వంటి జిల్లాలకు పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి రాహుల్‌ను ప్రధాని చేయాలని ఆయన కోరారు. యువత తమ భవిష్యత్తు కోసం రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేసేందుకు కృషిచేయాలన్నారు. యువత దేశ సంపద అని, అలాంటి యువతకు ఉపాధి దొరకాలంటే ఏపీకి ప్రత్యేక హోదాయే ఏకైక మార్గమని ఆయన పేర్కొన్నారు.

వరంగల్ నుంచి కేబినెట్‌లో ఎవరు?

- కేబినెట్ కూర్పుపై సీఎం కేసీఆర్ కసరత్తు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరోసారి పెద్దపీట
- ఇద్దరి కేబినెట్ హోదా... మరొకరి అదేస్థాయి పదవి
- ఈసారి మంత్రివర్గంలో ఎర్రబెల్లి బెర్త్ ఖాయమే?
- రెడ్యానాయక్, వినయ్‌భాస్కర్‌లో ఒకరికి అవకాశం





హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించేలా మంత్రివర్గం ఏర్పాటుపై ముఖ్యమంత్రి కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. మంత్రి కూర్పులో సామాజిక సమీకరణాలకు కూడా ప్రాధాన్యతనివాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెండోసారి ముఖ్యమంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కేసీఆర్, తనతో పాటు మరో మంత్రిగా మహమూద్ అలీ చేత ప్రమాణం చేయించిన విషయం తెలిసిందే. ఇక మిగిలిన బెర్తుల్లో ఎవరిని నింపుతారన్నదే ఇప్పుడు తెలంగాణవ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారింది. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అంతే ప్రాధాన్యం కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో టీఆర్‌ఎస్ పది స్థానాల్లో విజయం సాధించింది. దీంతో వరంగల్ జిల్లాలో ఎవరికి మంత్రివర్గంలో స్థానం లభిస్తుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొన్నది. 2014 ఎన్నికల్లో ఎనిమిది సీట్లు వచ్చినప్పుడే వరంగల్ జిల్లాకు స్పీకర్, డిప్యూటీ సీఎం, ఒక మంత్రి పదవి లభించాయి. ఈసారి పదిసీట్లు వచ్చిన నేపథ్యంలో ఈ జిల్లాకు ముఖ్యమంత్రి మరింత ప్రాధాన్యం ఇస్తారన్న టాక్ వినిపిస్తోంది. అయితే కేసీఆర్ మాత్రం రాష్ట్ర అభివృద్ధి, సామాజికవర్గాల లెక్కలు, భౌగోళిక అంశాలను దృష్టిలో పెట్టుకుని మంత్రివర్గ కూర్పుపై కసరత్తు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీనియర్ ఎమ్మెల్యేలు ఎవరికి వారు మంత్రి పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. తమ మనుసులో మాటను వివిధ మార్గాల ద్వారా టీఆర్‌ఎస్ అధినేత దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యాంగ నియమావళి ప్రకారం తెలంగాణలో సీఎం, మరో 17 మంది మంత్రులు ఉండనున్నారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కనీసం మూడు క్యాబినెట్ హోదాలు కల్పించాలన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్లు తెలిసింది. రెండు మంత్రి పదవులు, ఒకటి క్యాబినెట్ హోదా కలిగిన విప్ లేదా డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చే అవకాశాలున్నాయంటున్నారు.

ఈసారి పక్కాగా ఎర్రబెల్లికి ఛాన్స్ : వరంగల్ జిల్లాకు సంబంధించి పాలకుర్తి ఎమ్మెల్యే, సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు, డోర్నకల్ ఎమ్మెల్యే, మాజీమంత్రి రెడ్యానాయక్‌లకు మంత్రివర్గంలో బెర్తులు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. సామాజికవర్గాల లెక్కల ప్రకారం ఎర్రబెల్లికి మంత్రివర్గంలో స్థానం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. టీఆర్‌ఎస్ బలహీనంగా ఉన్న మహబూబాబాద్ ఎంపీ నియోజక వర్గాన్ని లోక్‌సభ ఎన్నికల నాటికి గాడిలో పెట్టేందుకు గాను రెడ్యానాయక్‌కు కూడా కేసీఆర్ మంత్రిగా అవకాశం కల్పిస్తున్నట్టు తెలిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెలమలు బలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో వారందరూ గంపగుత్తగా టీఆర్‌ఎస్ గెలునె కోసం పనిచేశారు. ఈ నేపథ్యంలో ఆ సామాజికవర్గానికి ప్రాతినిధ్యం కల్పించేందుకు కేసీఆర్ మొగ్గు చూపుతున్నట్లు పార్టీ వర్గాల తెలిపాయి. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో కేటీఆర్, హరీశ్‌రావు కాకుండా అదే సామాజికవర్గానికి చెందిన జూపల్లి కృష్ణారావు మంత్రులు గా ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు ఓడిపోవడంతో, అదే సామాజికవర్గానికి చెందిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అవకాశం కల్పించాలని కేసీఆర్ భావిస్తున్నారంటున్నారు.

పరిశీలనలో రెడ్యానాయక్ : ఎస్టీ కోటాలో డోర్నకల్ ఎమ్మెల్యే, మాజీమంత్రి రెడ్యానాయక్ పేరు కూడా కేసీఆర్ పరిశీలిస్తున్నారంటున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రెడ్యానాయక్, కేసీఆర్ తరానికి చెందిన నేతగా గుర్తుంపు ఉండటం ఆయనకు కలిసివచ్చే అంశమని అంటున్నారు. అదే కాకుండా మహబూబాబాద్ ఎంపీ నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ బలహీనంగా ఉంది. ఎంపీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే డోర్నకల్, మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో తప్ప మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఈసారి గెలిచారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహబూబాబాద్‌ను పార్టీపరంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో, గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతం నుంచి అదే సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, అదీ రెడ్యానాయక్‌కు ఇవ్వడం మంచిదనీ ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

వినయ్ భాస్కర్‌కు పదవి ఖాయమే : ఎర్రబెల్లి, రెడ్యానాయక్‌లతోపాటు టీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడుగా టీఆర్‌ఎస్‌కి వీరవిధేయుడుగా ఉన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ పేరు ఎర్రబెల్లి, రెడ్యాల కంటే ముందునుంచే మంత్రివర్గ రేసులో బలంగా వినిపిస్తోంది. ఎలాంటి పదవులూ ఆశించకుండా పార్టీకి సేవలందిస్తున్న వినయ్ విషయంలో కేసీఆర్, కేటీఆర్‌లిద్దరూ ఆయనకు ఏదో ఒక పదవి కట్టబెట్టాలన్న నిర్ణయానికొచ్చారని పార్టీ వర్గాలంటున్నాయి. వినయ్‌కి గతంలో పార్లమెంటరీ సెక్రటరీగా పదవి ఇచ్చినప్పటికీ కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఆ పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. ఈ తరుణంలో వినయ్‌కి కచ్చితంగా న్యాయంచేయాలని కేసీఆర్ ఫ్యామిలీ భావిస్తున్నట్లు, ఎట్టి పరిస్థితుల్లోనూ వినయ్‌భాస్కర్‌కు మంత్రి పదవి లేదా ఏదైనా క్యాబినెట్ హోదా కల్పించాలన్న నిర్ణయానికి వచ్చారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వినయ్‌కి అవకాశమిస్తే ఒక బీసీకి, ఉద్యమకారుడికి, పార్టీకి వీరవిధేయుడుగా ఉన్న వ్యక్తికి న్యాయం చేసినట్లవుతుందని టీఆర్‌ఎస్ నాయకత్వం భావిస్తుందంటున్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు డీపీఆర్‌పై సీఎం ఆరా

పనుల వేగం పెంచాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రీజినల్ రింగ్ రోడ్ సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) పనులు శరవేగంగా సాగుతున్నాయి. తాజాగా ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు పనుల పురోగతిపై ఆర్ అండ్ బీ అధికారులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా డీపీఆర్ పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు సమాచారం. రాజధానిపై ట్రాఫిక్ కష్టాలను తీర్చడంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కనెక్టివిటీ పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్ నిర్మించాలన్న పట్టుదలతో ఉంది. అందుకే, సీఎం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీంతో అధికారులు పనుల వేగం పెంచేందుకు సమాయత్తమవుతున్నారు. పార్లమెంటులో కేంద్ర సహాయ మంత్రి మాండవీయ రీజినల్ రింగ్‌రోడ్డులోని రెండు రోడ్ల నిర్మాణానికి అంగీకారాన్ని వెల్లడించారు. భూసేకరణలో తెలంగాణ ప్రభుత్వం సగం ఖర్చు భరిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ కూడా డీపీఆర్ పనులపై ఆరాతీయడం ప్రాధాన్యం సంతరించుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు వచ్చే వారాంతానికి డీపీఆర్ పనులు పూర్తికానున్నాయి.



భూసేకరణ మొత్తం గ్రీన్‌ఫీల్డే : మొత్తం 334 కిలోమీటర్ల దూరం రెండు దశల్లో సంగారెడ్డినర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్‌జగ్‌దేవ్‌పూర్ భువనగిరి, చౌటుప్పల్ (దాదాపు 154 కి.మీ), చౌటుప్పల్‌షాద్‌నగర్‌కంది (దాదాపు 180 కి.మీ) రోడ్డును అంతర్జాతీయ ప్రమాణాలతో ఎక్స్‌ప్రెస్ హైవేగా నిర్మించనున్నారు. ఈ రహదారి భూసేకరణకు మొత్తం గ్రీన్‌ఫీల్డ్‌నే తీసుకోవాలని అధికారులు ఇటీవల నిర్ణయించారు. వాస్తవానికి షాద్‌నగర్ నుంచి తూప్రాన్‌భువనగిరి మార్గంలో ఇప్పటికే ఓ రోడ్డు అందుబాటులో ఉంది. తొలుత ఈ రోడ్డును విస్తరిస్తారని, చౌటుప్పల్ నుంచి షాద్‌నగర్ వరకు మాత్రమే గ్రీన్‌ఫీల్డ్ సేకరిస్తారని ప్రచారం జరిగింది. కానీ, ఉన్న రోడ్డు విస్తరణలో పలు సాంకేతిక, న్యాయ సంబంధ చిక్కులు వెల్లువెత్తే అవకాశం ఉండటంతో జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) రెండు రహదారులకు గ్రీన్‌ఫీల్డ్‌నే ఎంచుకోవాలని సూచించింది. దీంతో గ్రీన్‌ఫీల్డ్‌నే సేకరించాలని అధికారులు నిర్ణయించారు. రీజినల్ రింగ్ రోడ్ తూప్రాన్, దౌలతాబాద్, నర్సాపూర్, శివ్వంపేట, తూప్రాన్, గజ్వేల్, జగ్‌దేవ్‌పూర్, తుర్కపల్లి, భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపూర్, యాచారం, కడ్తాల్, కేశంపేట, షాద్‌నగర్, కొందుర్గ్, పరిగి, పూడూరు, చేవెళ్ల, శంకర్‌పల్లితోపాటు కంది, దొంతి తదితర ప్రాంతాల గుండా వెళ్లవచ్చని తెలుస్తోంది. వీటితోపాటు దాదాపు 150 గ్రామాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. డీపీఆర్ పనులు పూర్తయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఇక భూసేకరణపై దృష్టి సారించనున్నట్లు సమాచారం. వీలైనంత త్వరగా భూమిని సేకరించి, ఎన్‌హెచ్‌ఏఐకి అప్పగిస్తే వారు రోడ్డు నిర్మాణం మొదలు పెట్టనున్నారు. రెండు దశల్లో నిర్మించనున్న ఈ రహదారిని ఏకంగా 334 కి.మీల విస్తరణలో ఉండనుంది. మెదక్, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ నాలుగు ఉమ్మడి జిల్లాల చెందిన దాదాపు 22 మండలాలు, సుమారు 150 గ్రామాల గుండా ఈ రోడ్డు వెళ్లనుంది. ఈ నేపథ్యంలో దాదాపు 4,500 హెక్టార్లు లేదా 11,000 ఎకరాల భూమిని సేకరించనున్నారు. ఇందుకోసం అయ్యే రూ. 3,000 కోట్లలో తెలంగాణ ప్రభుత్వం రూ. 1,500 కోట్లు భరించనుంది.

సీసీఎస్‌లకు పోలీస్ స్టేషన్ల హోదా

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లోని క్రైమ్ స్టేషన్లకు (సీసీఎస్) ఎట్టకేలకు పోలీస్‌స్టేషన్ హోదా లభించింది. సీఆర్‌పీసీ 1973లోని సెక్షన్ 2(ఎస్) ప్రకారం సీసీఎస్‌లకు కేసు నమోదు, దర్యాప్తు అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టింది. ఈ మేరకు ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అన్ని జిల్లా కేంద్రాలు, నగర కమిషనరేట్లు, అర్బన్‌తో కలిపి మొత్తం 18 సీసీఎస్‌లు ఉన్నాయి. ఆర్థిక నేరాలు, చోరీలు, భారీ దోపిడీలు, దొంగతనాలు, లాభాపేక్షతో హత్యలు తదితర ప్రధానమైన కేసుల ఛేదనను వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వీటిని గతంలో ఏర్పాటు చేసింది. నగర కమిషనరేట్లలో అదనపు డీసీపీ స్థాయి అధికారి, జిల్లాల్లో డీఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక నేర పరిశోధన బందాలు ఈ కేసుల ఛేదన బాధ్యతల్లో తలమునకలై ఉంటాయి. పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఎక్కువగా బందోబస్తులు, ఇతర శాంతిభద్రతల విధుల్లో తలమునకలై ఉండే నేపథ్యంలో, కేసుల ఛేదనలో జాప్యం జరగకూడదనే ఉద్దేశంతో వీటిని నెలకొల్పారు. సీసీఎస్‌లకు ఇప్పటివరకూ పోలీస్‌స్టేషన్ హోదా లేదు. దీంతో కేసులు నమోదు, దర్యాప్తు చేసే అధికారం వారికి ఉండటం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాలపై ఇతర పోలీస్‌స్టేషన్లలో నమోదైన కొన్ని ప్రధానమైన కేసుల ఛేదన బాధ్యతలను సీసీఎస్‌లు చూస్తున్నాయి. నేరాన్ని ఛేదించటంలో కీలకంగా వ్యవహరిస్తున్నప్పటికీ సొంతంగా అభియోగపత్రాలు దాఖలు చేసేందుకు వీరికి అవకాశం లేదు. ఏ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందో అక్కడి అధికారులే అభియోగపత్రాలు దాఖలు చేస్తున్నారు. కేసులు ఛేదించింది ఒకరు, అభియోగపత్రాలు దాఖలు చేసేది మరొకరు కావడంతో కొంత సారూప్యత కొరవడుతోంది. ప్రధానమైన కేసులపై ప్రత్యేక దష్టి పెట్టేందుకు అవకాశం లేకుండా పోతోంది.

సూర్య
హైదరాబాద్
గురువారం
17 జనవరి 2019

సంపాదకీయం
editpage@suryaa.com

వైట్ హౌస్ కిచెన్ బంద్

వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్... ప్రపంచం లోని అగ్ర దేశానికి అధినేత. అయితేనేం... శ్వేత సౌధంలో తినడానికి తిండి దొరకపోవడంతో బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. వివరాల్లోకి వెళితే, ప్రస్తుతం అమెరికాలో షట్‌డౌన్ కొనసాగుతోంది. జీతాలు అందకపోవడంతో ఉద్యోగులు విధులకు దూరంగా ఉన్నారు. ఇదే సమయంలో మరో వైపు, నేషనల్ చాంపియన్‌షిప్‌లో క్లెమ్సన్ టైగర్స్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ జట్టు విజయం సాధించింది. దీంతో, వారందరినీ ట్రంప్ శ్వేత సౌధానికి విందుకు ఆహ్వానించారు. కానీ షట్‌డౌన్ ఎఫెక్ట్ వల్ల శ్వేత సౌధంలోని ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంతో వంటకాలను తయారు చేసేందుకు అక్కడ ఎవరూ లేరు. వైట్ హౌస్ కిచెన్ మూతపడిన నేపథ్యంలో వేరే ఏమీ లేక బయట నుంచి పిజ్జాలు, బర్గర్లను ట్రంప్ తెప్పించారు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ తెలిపారు. షట్‌డౌన్ కారణంగా ఫాస్ట్ ఫుడ్ ఆర్డర్ చేయాల్సి వచ్చిందని, దానికి డబ్బును తానే చెల్లించానని ట్రంప్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆటగాళ్ల కోసం పిజ్జాలు, 300 హాంబర్గర్స్, ఫ్రెంచ్ ఫ్రైస్‌ను తెప్పించానని తెలిపారు.

ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా వినిపించిన ఒకే ఒక అంశం... రైతు రుణాల మాఫీ. మహారాష్ట్ర, తమిళనాడు, హర్యానా రాష్ట్రాల్లో రైతన్నలు చేసిన ఆందోళనలు దీనిని మరింత ప్రస్ఫుటం చేశాయి. కాలే కడుపుతో రాజధాని బాట పట్టిన రైతన్నల శ్రమ ఈ అంశానికి విస్తృత ప్రచారాన్నిచ్చింది. ఎప్పుడెప్పుడు అప్పులిస్తారా అని పంటల కాలం ముందు ఎదురు చూడడం ఆపై దిగుబడి సక్రమంగా లేక ఆ రుణాలను ఎప్పుడు మాఫీ చేస్తారా అని కళ్లు కాయలు కాసేలా చూడడం రైతుకు పరిపాటైపోయింది. దేశానికి అన్నం పెట్టే రైతుకు ఎందుకీ దురవస్థ? అసలు రైతు కష్టాలు రుణాలను మాఫీ చేయడంతో తీరతాయా? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు. మొత్తం రుణాలను మాఫీ చేసేయాలని దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని రైతులు ఎలుగెత్తి కోరుతున్నారు. ఆ మేరకు ఎన్నికలకు వెడుతున్న రాష్ట్రాలు రుణ మాఫీ హామీ ఇచ్చి, లబ్ది పొందుతున్నాయి. ఇప్పటి వరకూ చేసిన రుణ మాఫీలు అసలు రైతుకు ఏ మేరకు లబ్ది చేకూర్చాయి, ఇది వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచిందా? ఈ అంశాలు విస్తృత చర్చనీయాంశాలయ్యాయి. భారత దేశంలో తొలిసారి రుణ మాఫీ 1990లో జరిగింది. అప్పటి ఉప ప్రధాని దేవీలాల్ పదివేల కోట్ల రూపాయల రుణాలను రద్దుచేశారు. ప్రస్తుత లెక్కల ప్రకారం చూస్తే దాని విలువ 50వేల కోట్ల రూపాయలని చెప్పవచ్చు. కానీ వాస్తవంగా మాఫీ అయిన రుణాలు 2800కోట్లు మాత్రమే. దీనివల్ల రైతులకు ఎంత మేలు జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తరవాత 2008లో 71వేల680 కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నట్లు యూపీఏ 1 ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో సగం కూడా మాఫీ కాలేదని గణాంకాలు తెలియజేస్తున్నాయి. అనంతరం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సిఎజి) రైతు రుణాలను రద్దు చేస్తున్న తీరుపై అభ్యంతరాన్ని, అసంతృప్తిని వ్యక్తంచేసింది. కేవలం 13.6శాతం రైతులకే మాఫీ ప్రయోజనం సిద్ధించింది. 8శాతం మంది అనర్హులు మాఫీ వల్ల లబ్ది పొందారు. ఈ వ్యవహారం మాఫీ ప్రక్రియలోనే గందరగోళాన్ని సృష్టించింది. అంటే రైతులకు కానీ, వ్యవసాయానికి కానీ ఇది మేలు చేసిందనేందుకు నిర్ధారణ లేకుండా పోయింది. ఇప్పటి పరిస్థితిని బేరీజు వేస్తే దేశంలోని అన్ని ప్రాంతాల్లో 14లక్షల 90వేల కోట్ల మేరకు వ్యవసాయ రుణాలు ఉన్నాయి. వీటిలో 8.29కోట్ల రూపాయలలో వ్యవసాయ రుణాలకు సంబంధించి గిడ్డంగుల నిర్మాణం నుంచి ట్రాక్టర్ల కొనుగోలు వరకూ అనేక రకాల సాగు సంబంధిత

రుణ మాఫీయే పరిష్కారమా!

అప్పులున్నాయి. 6.6లక్షల కోట్ల పంట రుణాలలో లక్ష రూపాయల లోపు రుణాలు 71శాతం ఉన్నాయి. బ్యాంకులు రుణాలిచ్చిన వారిలో సన్న, చిన్నకారు రైతులు సగం మంది కూడా కనిపించరు. దీని అర్థం బ్యాంకులు కేవలం పెద్ద రైతులకు మాత్రమే రుణాలను కట్టబెడుతున్నాయని స్పష్టమవుతోంది. నేషనల్ మోడల్ సర్వే ప్రకారం వ్యవసాయ రుణాల్లో సంస్థాగత రుణాలు 60శాతం మాత్రమే. మిగిలిన 40శాతం వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు మినహా మిగిలిన సంస్థలు రైతులకు పెద్దపెద్ద వడ్డీలకు అప్పులిస్తున్నాయి. ఇలా తీసుకుంటున్న వారంతా చిన్న రైతులే. దీన్ని బట్టి ప్రభుత్వం రద్దు చేస్తున్న రుణాల వల్ల లబ్ది పొందుతున్నది ఎవరో సుస్పష్టం. అందుకే అసలు రైతుకు ప్రయోజనం చేకూరడం లేదంటున్నది. సన్న, చిన్నకారు రైతుల కష్టాలు మాత్రం తీరడం లేదు.

ఇలాంటి మాఫీల వల్ల బ్యాంకులపై ఒత్తిడి పెరగడం మినహా మరే ప్రయోజనమూ ఉండడం లేదన్నది సుస్పష్టం. దీనివల్ల బ్యాంకులు కుంగిపోతున్నాయి. నష్టాల బారిన పడుతున్నాయి. ఇది క్రెడిట్ కల్చర్‌ను తీవ్రంగా దెబ్బతీస్తోంది. రుణాలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదనే అభిప్రాయం బలపడుతోంది. ఇటువంటి పరిణామాలు ప్రభుత్వాలను కుదేలు చేస్తున్నాయి. 2014-18మధ్య కాలంలో రాష్ట్రాలు రుణాలు మాఫీ చేసిన లక్షా 82వేల 800కోట్ల రూపాయల రుణాల రద్దు వల్ల ఆర్థిక లోటు విశృంఖలంగా పెరిగిపోయింది. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను అందుబాటులో లేకుండా చేసింది. ఇటీవలి కాలంలో ఆంధ్ర ప్రదేశ్ 24వేల కోట్లు, తెలంగాణ 17వేల కోట్లు, మహారాష్ట్ర 34వేల కోట్లు, ఉత్తర ప్రదేశ్ 36వేల కోట్లు, పంజాబ్ పదివేల కోట్లు, రాజస్థాన్ 8వేల కోట్లు, కర్ణాటక 24వేల కోట్ల రూపాయల చొప్పున రుణ మాఫీని ప్రకటించాయి. ఇది స్థూల జాతీయోత్పత్తికి ఎంత నష్టం కలిగించిందో ఈ లెక్కలు చూసిన ఆర్థికవేత్తలకు ఇట్టే అర్థమవుతుంది. దేశంలో రైతు కుంగిపోవడానికి కారణాలు అనేకం. కరువు, ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు వారిని నిత్యం దెబ్బ తీస్తూనే ఉన్నాయి. దీనికి తోడు పెరిగిన దిగుబడుల కారణంగా ధరలు దిగజారి మరొక శరాఘాతంగా మారాయి. దీనివల్ల కనీస మద్దతు ధరను ప్రభుత్వాలు పెంచినప్పటికీ రైతుకు ఆదాయం కనిపించడం లేదు. ఇది మార్కెట్ నిర్వహణను దెబ్బతీస్తోంది. వరి, గోధుమ పంటలను ఎక్కువగా కొన్న కారణంగా మిగులు నిల్వలు పెరిగిపోతున్నాయి. ఏడు కోట్ల 61లక్షల టన్నుల ధాన్యం నిల్వ ఉండాలి. అదిప్పుడు 14కోట్ల 73 లక్షలకూ, గోధుమ 13కోట్ల 80లక్షల టన్నుల నుంచి 30కోట్ల 60లక్షల టన్నులకు పెరిగిపోయాయి. ఆహార ద్రవ్యోల్బణం పతనానికి ఇదొక కారణం.

వ్యవసాయ రంగంలో గణనీయాభివృద్ధి

● రైతుల నైపుణ్యమే దీనికి కారణం ● ప్రభుత్వ పథకాలతో అధిక దిగుబడులకు కృషి ● వ్యవసాయోత్పత్తులలో సహకారానికి విదేశీ ఒప్పందాలు ● ఏటా పెరుగుతున్న అగ్రి బడ్జెట్ ● ప్రకృతి వ్యవసాయంలో ఏపీ నంబర్ 1

ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ రంగం గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోంది. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు తగినంతగా కురవకపోయినా వ్యవసాయ రంగంలో ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుతోంది. అందుకు ముందుగా వ్యవసాయంలో మన రైతుల నైపుణ్యం గురించి చెప్పుకోవాలి. రాళ్ల భూముల్లో కూడా పంటలు పండించగల సమర్థులు. వ్యవసాయంలో కాస్త అందిస్తే అల్లుకుపోగల దిట్టలు. అన్ని రకాల పంటల సాగులో అనుభవం గడించిన వారు మన రైతులు. సాగు నీరు, సూక్ష్మ నీటి పారుదల వ్యవస్థ, సాంకేతిక అంశాలలో ప్రభుత్వం అందించేవాటిని అందిపుచ్చుకొని ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావడానికి, పంట దిగుబడులు ఎక్కువ సాధించడానికి ప్రయత్నిస్తున్నారు. విజయం సాధిస్తున్నారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదిగారు మన రైతులు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండంకెల స్థిరమైన వృద్ధి రేటు సాధించడానికి ప్రత్యేక ప్రణాళికలతో తీవ్రంగా కృషి చేస్తోంది. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో స్థిరమైన వృద్ధిరేటు సాధించడానికి, వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారి ఆదాయం పెరగడానికి ప్రభుత్వం వివిధ అంశాలకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో పలు సంస్థలు, విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు చేసుకుంటోంది. భూసార పరీక్ష, విత్తన శుద్ధి, వర్షపాతం, విత్తనాలు నాటే సమయం, డ్రోన్ల ఉపయోగం, ఉత్పాదకత పెంచడం, వ్యావసాయంలో సాంకేతికత, వ్యవసాయ, సముద్ర ఉత్పత్తుల నిల్వ, ప్యాకింగ్, మార్కెటింగ్ వంటి అనేక అంశాలలో సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకొని అమలు చేస్తోంది. బిల్ అండ్ మిలిండ్ గేట్స్ ఫౌండేషన్, సస్టెయినబుల్ ఇండియా ఫైనాన్స్ ఫెసిలిటీ వంటి సంస్థలతోపాటు ఆహార శుద్ధి రంగంలో ప్రసిద్ధి చెందిన దాదాపు 25 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికాలోని న్యూ మెక్సికో స్టేట్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోవడానికి సంప్రదిస్తోంది. ఏడాదికేడాది వ్యవసాయ రంగం బడ్జెట్ పెంచుతోంది. 2013-14లో రూ.6,128 కోట్లు ఉన్న వ్యవసాయ బడ్జెట్‌ను 2018-19 నాటికి రూ.19,070 కోట్లకు పెంచింది. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతుల ఆదాయం రెట్టింపు అయ్యింది. 2013-14కు రూ.1.28 లక్షల కోట్లు రాగా, 2017-18లో ఇది 2.53 లక్షల కోట్ల(18.97)కు పెరిగింది. 2016-2017లో ప్రాథమిక వ్యవసాయ రంగం వృద్ధి రేటు దేశంలో 7.11 శాతం కాగా, రాష్ట్రంలో 14.03 శాతం ఉంది. గత నాలుగేళ్లుగా వర్షపాతం తక్కువగా ఉన్నా వ్యవసాయ రంగం వృద్ధి రేటు 2017-18లో 17.18శాతంగా నమోదైంది.

పట్టిసీమ ద్వారా నాలుగేళ్లలో రూ. 44 వేల కోట్ల విలువైన పంట పండింది. ఇదే సమయంలో రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకెళ్లి చెరువులు నింపారు. పట్టిసీమ ద్వారా జూన్ 17న ముందస్తుగా కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేయడం వల్ల 11 లక్షల ఎకరాల విస్తీర్ణాన్ని స్థిరీకరించడమేకాక, రైతులు వరి పంట అధిక దిగుబడులు సాధించారు. ముందస్తుగా నీరు విడుదల చేయడం వల్ల రబీలో అదనంగా 75 వేల ఎకరాలలో వివిధ పంటలు సాగు చేశారు. విషపూరితమైన కృత్రిమ ఎరువులు, క్రిమి సంహారక మందులు లేకుండా సహజసిద్ధ వ్యవసాయం ద్వారా ప్రజలకు మంచి ఆహారోత్పత్తులు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఈ రకమైన ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. రాష్ట్రంలో 2015 సెప్టెంబర్ లో జడ్ బీఎన్ఎఫ్(జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్) ని ప్రవేశపెట్టారు. 2016 ఖరీఫ్ లో అమలు చేయడం మొదలుపెట్టారు. రెండేళ్లలో మంచి ఫలితాలు సాధించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 6 లక్షల ఎకరాల్లో జెడ్‌బీఎన్ఎఫ్ కింద సాగుచేస్తున్నారు. 2018ని ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ సంవత్సరంగా ప్రకటించింది. ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రం దేశంలో నెంబర్ 1 గా నిలిచింది. 2021-22 నాటికి 7.5 లక్షల మంది రైతులు, 2023-24 నాటికి 60 లక్షల మంది రైతు కుటుంబాలను ఈ కార్యక్రమం కిందకు తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 2025-26 నాటికి రాష్ట్రంలో సాగుచేసే మొత్తం ప్రాంతం జడ్ బీఎన్ఎఫ్ పరిధిలోకి తీసుకురావాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం ఎంత చేస్తున్నప్పటికీ వ్యవసాయ, దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవించేవారి ఆదాయం ఆశించిన స్థాయిలో పెరగడంలేదు. వారి ఆదాయం కనీసం నెలకు రూ.10వేలుకు చేరాలని ప్రభుత్వం పలు పథకాలను రూపొందించి అమలు చేస్తోంది.

శిరందాసు నాగార్జున, 9440222914

విద్యార్థుల పాలిట శాపంగా ఎన్నికలు

● పాఠ్యాంశాలు పూర్తి కాని వైనం ● పరీక్ష ఫలితాలపై ప్రభావం

అన్ని పని దినాలలో వార్షిక ప్రణాళికను అనుసరిస్తూ, పాఠ్య ప్రణాళిక సహాయంతో విద్యా బోధన చేసినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటాం. డిసెంబర్ మాసంలోనే పదో తరగతి పాఠ్య బోధనను పూర్తి చేసి, మార్చిలో వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయడంలో భాగంగా ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు, పునః బోధన గావిస్తూ, అర్థంగాని విషయాలను విద్యార్థులకు నివృత్తి చేస్తూ ముందుకెళ్లితేనే విద్యార్థి సమగ్ర ప్రగతికి బాటలు వేసినట్లవుతుంది. పరీక్షలు ముగిశాక, మూల్యాంకనం గావించి ఫలితాలు వెలువడటంలో ఉపాధ్యాయుల, పాఠశాల భవిష్యత్ ఇమిడి ఉంటుంది. ఈ సంవత్సరం రాష్ట్రంలో వరుస ఎన్నికలు ఉండటంతో , వాటి నిర్వహణ బాధ్యత కేవలం ఉపాధ్యాయులపై ఉండటంతో పాఠశాలలో సమయలేమి కారణంగా, సరైన సమయంలో పాఠ్యాంశాలు పూర్తిచేయలేక, వారిపై శ్రద్ధ తీసుకోలేక , వారి పాలిట శాపంగా మారుతున్నాయా అంటే అవుననక తప్పదు. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పూర్తి చేశారు. మూడు దశలలో పంచాయతీ ఎన్నికలను ఈ నెల 21,25,29న నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ సర్వం సిద్ధం చేసుకుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలకు జనవరి 17న నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరి రెండోవారంలో ఒకేరోజున 906 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టి, గెలుపొందిన వ్యక్తులతో కమిటీలను ప్రకటించనున్నాయి. 9 డిసిసిబిలు , 9 జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లతో పాటు టెస్కాలకు ఎన్నికలు నిర్వహించి ఫిబ్రవరి 25 నాటికిపూర్తిచేయాలనే ప్రణాళికతో ఉన్నారు. ఆ తర్వాత శాసన మండలి ఎన్నికలు ఆపై పార్లమెంటు ఎన్నికలు నిర్వర్తించడానికి ఎన్నికల కమిషన్ ప్రణాళికలను రూపొందిస్తున్నారు . ఎన్నికల నిర్వహణకు ఇంచార్జ్ హెడ్ మాస్టర్ , సీనియర్ అసిస్టెంట్ , స్కూల్ అసిస్టెంట్ లతో నిర్వర్తిస్తారు. ఆర్వో, ఏఆర్వో లుగా గెజిటెడ్ అధికారులను నియమించాలి కానీ , వారి స్థానంలో స్కూల్ అసిస్టెంట్‌లను నియమిస్తున్నారు. ఆర్వో, ఏఆర్వో లతో పాటు ఇతర పోలింగ్ సిబ్బంది మాదిరిగా, ఏదో రకమైన విధులను నిర్వర్తించడానికి ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. 34 పంచాయతీలను కలిపి ఒక క్లస్టర్ చేసి, ఆర్వో , ఏఆర్వో లను నియమిస్తే వీళ్ళు స్టేజ్ -1లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ నుంచి మొదలుకొని నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, విత్ డ్రా, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పనులు చేస్తారు. స్టేజ్ -2 లో ఆర్వోలు ఎన్నికల పోలింగ్ , ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన, ఉప సర్పంచ్ నియామకం వంటి పనులు చేయాల్సి ఉంటుంది. ఇతర సిబ్బంది పోలింగ్ కేంద్రాలలో విభిన్న విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ , విధుల నిర్వహణ వంటి పనుల కోసం శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి . వీటన్నిటినీ ప్రభుత్వ ఉపాధ్యాయులే నిర్వహించడం విశేషం.

రాష్ట్రంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ, తదితర రెసిడెన్షియల్ పాఠశాలలున్నా, అందులో కేవలం ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను ఎన్నికల నిర్వహణకు ఉపయోగించుకుంటే అందులో చదివే విద్యార్థులు ముఖ్యంగా పదోతరగతి విద్యార్థుల భవితవ్యమేమిటో ప్రశ్నార్థకంగా మిగిలింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారనడంలో అవాస్తవం లేదు. ఈ రెండు పాఠశాలలోనే ఫలితాలలో అంతంత మాత్రంగా వుండే పరిస్థితులుంటే, ఈ ఎన్నికల వలన ఈ విద్యా సంవత్సరం ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో ఆలోచిస్తే కొంచెం కష్టంగానే ఉంది. ఎన్నికల నిర్వహణ తప్పనిసరి, ఎందుకంటే అభివృద్ధి అనేది ఈ పాలకులపైనే ఆధారపడి ఉంటుంది. రాష్ట్రంలో వివిధ రకాల విభాగాలున్నాయి. పరిస్థితులను అర్థం చేసుకుంటూ, విద్యార్థుల పట్ల సానుకూలంగా ఆలోచించి ఎవ్వరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రణాళికబద్ధంగా ఎన్నికలను నిర్వర్తింపజేయాల్సిన అవసరం ఎన్నికల కమిషన్ పైనే ఉంది. మిగతా ప్రభుత్వ ఉద్యోగులు సైతం స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఎన్నికల కమిషన్‌కు సహకరిస్తూ, విజయవంతం చేయడానికి కృషిచేస్తూ, విద్యార్థుల, వారి తల్లిదండ్రుల అనుమానాల్ని నివృత్తి చేస్తూ, విద్యార్థులకు మంచి ఫలితాలు రావడంలో తమ భాగస్వామ్యం ను ఏర్పర్చుకోవాలని ఆశిద్దాం.

డా .పోలం సైదులు , 9441930361

వ్యక్తులను మార్చి మరకలను మరిపించే ప్రయత్నం



సయ్యద్ నిసార్ అహ్మద్
(సూర్య-పొలిటికల్ బ్యూరో)
780 101 9343

మరో నాలుగు నెలలో దేశ సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశమున్నందున్న ఓ వైపు రాజకీయ సమీకరణలు వేగంగా మారుతుంటే, ప్రజలను ఏమరపాటుకు గురిచేసే వ్యూహాలు అంతర్గతంగా అధికార పక్షాన్ని నడిపించే ఆర్ఎస్ఎస్ రచిస్తోంది. బీజేపీ భవిష్యత్తు కార్యచరణ అంతా ఆర్ఎస్ఎస్ కార్యాలయంలోనే రచిస్తారన్నది బహిరంగ రహస్యమే. వాటిని రుజువుచేసే పరిణామాలను మనం ఇక్కడ ప్రస్తావించుకొందాం. వచ్చే ఎన్నికల్లో గద్దెనెక్కేవిషయంలో కాంగ్రెస్‌తో సహా ఇతర ప్రతిపక్షాలు వ్యూహరచన చేసుకొంటుంటే, అధికారాన్ని తిరిగి సుస్థిరం చేసుకొనేందుకు అధికార బీజేపీ కూడా అంతే కసరత్తు చేస్తోంది. కానీ వచ్చే ఎన్నికల్లో తిరిగి గెలవాలంటే బీజేపీకి అనుకూల పరిస్థితులు అంతగా లేవు అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అందుకే ప్రస్తుతం బీజేపీకి వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే కొత్త ఎత్తుగడ అవసరం. ప్రస్తుతం బీజేపీ నాయకత్వం అనే కంటే ఆ పార్టీని నడిపించే ఆర్ఎస్ఎస్ అంతర్గతంగా కొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. అదే వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ ప్రధాని అభ్యర్థిగా కొత్త వ్యక్తిని ప్రకటించే ఎత్తుగడను ఆర్ఎస్ఎస్ నాయకత్వం రూపొందిస్తోందని విశ్వసనీయ సమాచారం. దేశంలో నాలుగున్నరేళ్ల మోడీ పాలన మసకబారడానికి ప్రధాన కారణాలు రెండు అని అందరూ అంగీకరించే విషయం. 2014 ఎన్నికలకు ముందు చేసిన హామీల్లో ఒకటి కూడా ప్రధాని నరేంద్రమోడీ అమలు చేయకపోవడం ఒకటైతే, రెండోది ఆయన పాలనలో మతం పేరుతో, తక్కువ కులం పేరుతో, గో మాంసం పేరుతో పెట్రేగిన అల్లరిమూకల దాడులను నియంత్రించకపోవడం రెండోది. మతం పేరుతో సాగే ఈ అల్లరి మూకల దాడులను మన దేశ లౌకికవాదులైన హిందూ సోదరులు సైతం అంగీకరించలేదు. ఇది వాస్తవం. అందుకే అల్లరిమూకలు విపరీతంగా పెట్రేగుతున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఘోరపరాజయం పాలైంది. దీంతో బీజేపీని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకత్వం ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని పదునుపెడుతోంది. వచ్చే ఎన్నికలను ఎదుర్కోవాలంటే బీజేపీ ముందున్న సవాళ్లు 2014 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుపై, మతోన్మాద దాడులపై సమాధానం చెప్పకోకతప్పని పరిస్థితి. అదే సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడాన్ని, మతోన్మాద దాడులను సమర్థించుకోలేని పరిస్థితి కూడా బీజేపీకి ఎదురుకానున్నది. కారణం ఈ దేశంలోని మైనార్టీలు అయిన ముస్లిం, క్రైస్తవ, సిక్కులతోపాటు మెజార్టీగా ఉన్న మన హిందూ సోదరులు కూడా మతోన్మాద అజెండా అంగీకరించేది లేదని, కేవలం 2014 ఎన్నికలకు ముందు ఇచ్చిన అభివృద్ధి నినాదానికే పట్టంకట్టామని తమకు అవకాశమొచ్చినప్పుడల్లా ఎన్నికల్లో స్పష్టంచేస్తున్నారు. అందుకే బీజేపీకి మతోన్మాద అజెండా వచ్చే ఎన్నికల్లో పెద్ద సవాల్. కానీ ఈ నాలుగున్నరేళ్ల కాలంలో మతోన్మాద దాడులు, గోమాంసం పేరుతో అల్లర్లు, దళితులపై దాడుల అపవాదును బీజేపీ తప్పించుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఆ అపవాదును వ్యక్తులపై నెట్టి తమ పార్టీ సశ్చీలమైందని చెప్పుకొని ప్రజల్లోకి వెళ్లే ఎత్తుగడను ఆర్ఎస్ఎస్ నాయకత్వం రచిస్తున్నట్లు రాజకీయ వర్గాల అభిప్రాయం. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈ అభిప్రాయం వాస్తవమని అంగీకరించక తప్పదు. తాజాగా ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు అమీత్‌షాపై ఆర్ఎస్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేతల పాలన తీరువల్లే బీజేపీ సర్కార్‌కు అపవాదు వస్తుందని విమర్శలు గుప్పిస్తున్నారు. అంటే ప్రస్తుతం మోదీ, అమీత్‌షాలపై ఈ నాలుగున్నరేళ్ల పాలన తప్పిదాలను, మతోన్మాద దాడులను నెట్టేసి బీజేపీ తాను ఇక క్లిన్‌చీట్ అని తనకు తాను సర్టిఫికెట్ ఇచ్చుకొని వచ్చే ఎన్నికల్లో తలపడాలని యోచిస్తోంది. కాకపోతే ఇక్కడ మనం ఒకటి గమనించాలి. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన పాలన తప్పిదాలు, మతోన్మాద దాడులలో బీజేపీ పాలకులతోపాటు, ఆపార్టీకి భాగస్వామ్యం ఉంటుంది. ఈ అపవాదును ఏ ఇద్దరు వ్యక్తులకే పరిమితం చేయలేం. కానీ బీజేపీ పాలనలో జరిగిన తప్పిద్దాలను ఇద్దరు వ్యక్తులపై నెట్టేసి, తాను క్లిన్‌చీట్ అని స్వతహాగా సర్టిఫికెట్ ఇచ్చుకొనే ప్రయత్న బీజేపీ చేస్తోంది. అంటే ఆర్ఎస్ఎస్ తెరవెనక ఈ రచనచేస్తోందన్న విమర్శలున్నాయి. మోదీపై విశ్వాసం సన్నగిల్లుతోందా ? 2014లో నరేంద్రమోదీ అంటే అభివద్ధికి ప్రతీక. ఆయన ప్రధానమంత్రి అయితే దేశానికి మహర్దశ పట్టినట్లేనని ప్రచారం చేశారు. దానికి తగ్గట్లుగానే మోదీ ఎన్నికల ప్రచార సభల్లో చాలా పెద్ద పెద్ద హామీలే ఇచ్చారు. ఎక్కువగా అభివద్ధి గురించి చెప్పేవారు. కానీ నాలుగున్నరేళ్ల తర్వాత ఇప్పుడేం జరుగుతోంది, ఆయన ఇప్పుడు ఏ ఎన్నికల ప్రచార సభ పెట్టినా దేశాభివద్ధి పైన కానీ, రైతుల సమస్యలపై కానీ, రాఫెల్ డీల్ పై



కానీ, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై కానీ, తాను సాధించిన విజయాలపై కానీ ఒక్క మాట కూడా మాట్లాడటంలేదు. ఆయనంతా కాంగ్రెస్ పార్టీని, ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని ఎగతాళి చేయడానికే సమయాన్ని కేటాయించడం మనం చూస్తూనేవున్నాం. ఈ నేపథ్యంలో మోదీని పక్కనెట్టి ఆయన వల్లే ఈ తప్పిదాలు అన్న సంకేతాలు ప్రజల్లో బలంగా వెళ్లేలా చేసి వచ్చే ఎన్నికల్లో కొత్త ముఖంతో జనంలోకి వెళ్లితే పార్టీ పరిస్థితి మెరుగుపడుతుందని, అధికారాన్ని సుస్థిరం చేసుకొనేందుకు ఉన్న ఏకైక మార్గం ఇదేనని బీజేపీని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ భావనగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏమరపాటుకు గురిచేసే పక్కా స్క్రిప్ట్...?

ఒక కుక్కను చంపాలంటే అది పిచ్చిది అన్న ముద్ర వేయాలి. ఈ సామెతకు దేశంలో జరుగుతన్న పరిణామాలకు ఏంటి సంబంధం అంటారా...? ఇక్కడే మన ఆలోచనలను పదునుపెట్టాల్సిన అవసరముంది. బీజేపీకి వునాది అయిన ఏ.బీ.వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ వంటి వారికి సైతం లేని ప్రజాదరణతో 2014 ఎన్నికల్లో నరేంద్రమోడీ సొంత మెజార్టీతో ప్రధాని అయ్యారు. ఇందుకు కారణం లేకపోలేదు. యూపీఏ-1, యూపీఏ-2 సర్కార్‌పై అవినీతి ఆరోపణలు పెట్రేగిపోవడం, ఆ సమయంలో బీజేపీ ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ తెరపైకి రావడం, ఆయన అచ్ఛేదిన్, నల్లధనం వెలికి తీత, సబ్‌కసాథ్ సబ్‌కా వికాస్ వంటి నినాదాలకు తోడు వాటిని జనంకు ఇంపుగా వినిపించేలా చెప్పడంలో నరేంద్ర మోడీ సఫలీకతంకావడంతో బీజేపీ తొలిసారి కేంద్రంలో సంపూర్ణమెజార్టీతో అధికారంలోకి వచ్చింది. కానీ నాలుగున్నరేళ్ల కాలంలోనే మోదీ సర్కార్‌పై తీవ్రవ్యతిరేకత పెరిగింది. దీంతో ఈ వ్యతిరేకతను మోదీ, అమీత్‌షాలపై నెట్టేసి, బీజేపీని తిరిగి వచ్చే ఎన్నికల్లో గట్టెక్కించాలని ఆర్ఎస్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందుకోసం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ స్థానంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని నిలపాలని మహారాష్ట్ర ఆర్ఎస్ఎస్ చీఫ్ కిషోర్ తివారి డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ ఆర్ఎస్ఎస్ వ్యూహంలో భాగమేనని వాస్తవాన్ని తోసివుచ్చలేని పరిస్థితి. మోదీని తొలగించాలని కిషోర్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు లేఖ రాశారు. ఈ నేతల అహంకారపూరిత ధోరణి వల్లనే ఇటీవల మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఓడిపోయిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రధాని అభ్యర్థిగా నితిన్ గడ్కరీకి అన్ని అర్హతలు ఉన్నాయని కిషోర్ తివారి పేర్కొన్నారు. పార్టీ హైకమాండ్ నియంతత్వ వైఖరి స్థానంలో అన్ని వర్గాల ప్రజలను, ఉదారవాదిని రంగంలోకి దింపాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అటు ప్రభుత్వం, ఇటు పార్టీలో తీవ్రవాద, నియంతత్వ ధోరణి పెరుగుతోందని, ఇది పార్టీకి, ప్రభుత్వానికి ప్రమాదకరమని కిషోర్ హెచ్చరించారు. బీజేపీ నాయకత్వ స్థానంలో ఎవరిని కూర్చోబెట్టాలి, అధికారంలోకి వస్తే పీఠంపై ఎవరిని ఎక్కించాలి అన్న నిర్ణయాలంతా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే సాగుతాయి. ప్రజావ్యతిరేకత బాగా పెరిగిన నేపథ్యంలో వాటినుంచి బయటపడేందుకు మోదీ, అమీత్‌షాలపై అన్ని తప్పిందాలను తోసేసి కొత్త ప్రధాని అభ్యర్థిని వచ్చే ఎన్నికల్లో తెరపైకి తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ పదునుపెడుతోందని విశ్వసనీయ సమాచారం. కానీ దేశంలో నాలుగున్నరేళ్ల కాలంలో సాగిన పాలన తప్పిందాలు, మతోన్మాద దాడుల మరకలను గురించిన ఆర్ఎస్ఎస్ వాటిని వ్యక్తులపై తోసేసి, వచ్చే ఎన్నికల్లో కొత్త ముఖంతో తెరపైకి రావడం ద్వారా ప్రజలను ఏమరపాటుకు గురిచేయాలని చూస్తోంది. ప్రజల మనస్సుల్లోనుంచి దేశంలో జరిగిన మతోన్మాద, కుల దాడుల ఘటనలు చెరిపేసి, పాలనతప్పిందాలకు బాధ్యత వహించే బాధ్యత నుంచి తప్పించుకొంటోంది.

తప్పిదాలను గుర్తించడం కాదు...దోషాలకు శిక్షలు పడాలి : భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో మోడీ స్థానంలో మరొకరిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించుకుని ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుంది అనేది ఆర్ఎస్ఎస్‌లో చాన్నాళ్లుగా ఉన్న చర్చ. బీజేపీ లాంటి పార్టీలో అలాంటిది జరిగే అవకాశాలున్నాయి. ఎందుకంటే బీజేపీ చాలా వరకూ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తుంది. కాబట్టి సంఘ్ అనుకుంటే మోడీని మార్చేయడం పెద్ద కథ ఏమీ కాదు.

అందులోనూ గత ఎన్నికల సమయంలోలా ఇప్పుడు మోడీ హవా లేదు. ఇది స్పష్టం అవుతున్న విషయం. ఇక ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎలా బోల్తా పడిందో అంతా గమనించారు. ఈ ఫలితాలు లోక్ సభ ఎన్నికలపై ప్రభావం చూపించవచ్చు అని అంటున్నారు. ఇలాంటి నేపథ్యంలో మోడీ బదులుగా మరొకరు అనే వాదనకు ఆ పార్టీలో మరికాస్త ఊతం లభించింది. కానీ ప్రస్తుతానికి అయితే మోడీకి సరైన ప్రత్యామ్నాయ లీడర్ లేదు. బీజేపీలో మోడీ నీడన మరో లీడర్ ఎదగడం లేదు. మోడీని కాదంటే ఏ ఆదిత్యనాథ్ నో ప్రధానిగా చేయాలి. అయితే యోగికి అందరి యాక్సెప్టెన్స్ ఉండదు. ఇలాంటి నేపథ్యంలో మోడీ కేబినెట్లో మంత్రి నితిన్ గడ్కారీ పేరు తెరపైకి వచ్చింది. గతంలో బీజేపీ జాతీయాధ్యక్షుడిగా వ్యవహరించారు గడ్కారీ. ఇదిలావుంటే కొత్తముఖాలను తెరపైకి తేవడం ద్వారా ఈ నాలుగున్నరేళ్ల కాలంలో సాగిన మతోన్మాద, కుల దాడులకు పాల్పడిన దానికి బాధ్యతవహించే బాధ్యతల నుంచి బీజేపీ తప్పించుకోలేదని ప్రజాకోర్టు ముందు ఉంచే బాధ్యతను ఈ దేశంలోని ప్రతిపక్షాలు సమర్థవంతంగా వినిపించగలగాలని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అప్పుడే వచ్చే ఎన్నికల్లో కమలం పార్టీని నిలువరించగలరని వారు చెబుతున్నారు.

కాయలు ఏదైనా కల్తీ ఒక్కటే !

● కల్తీ... కల్తీ... కల్తీ... సర్వం కల్తీమయం ● ప్రకృతి సిద్ధమైన పండ్లను వాడడం మంచిది ● బొప్పాయిని వైద్యులు సూచిస్తుంటారు ● మేలు కంటే కీడే ఎక్కువని ఆరోగ్య శాఖ హెచ్చరిస్తున్నది ● కల్తీ విషయంలో చర్యలు తీసుకోవాలి

మనిషి ఆరోగ్యానికి సీజనల్ పండ్లు తీసుకుంటే మంచిదని అందరికీ తెలిసిన విషయమే. వాటిలో యాపిల్, బొప్పాయి, దానిమ్మ, ద్రాక్ష, కమలా, బత్తాయి, నారింజ, అరటిపండ్లు, పైనాపిల్, పుచ్చకాయ, కర్బూజా, మామిడి కాయలు, ఖర్జూరపండు, ఆల్‌బకరా తదితరమైనవి ముఖ్యంగా చెప్పుకునేవి. వీటిని పండించటానికి, రంగురావడానికి, నిల్వ వుండటానికి కూడా కార్బైడ్ రసాయనాలు వాడుతున్నారు. అవి ఆరోగ్యానికి హానికరం. తినే పండ్ల నుండి త్రాగే నీరు, మినరల్ వాటర్, పాలు, పెరుగు, వాడే నెయ్యి, నూనె, రోగికి వాడే మందులు వరకు అన్ని ఎక్కడ చూసినా కల్తీ...కల్తీ...కల్తీ...సర్వం కల్తీమయం. ఎక్కడ చూసినా ఏది కొన్నా ఏది తిన్నా, కల్తీనే...కల్తీ భూతం ఎంతగా విస్తరించిందంటే తల్లిపాలు మినహా అన్ని కల్తీమయంగా మారాయి. మనకు ఏదైనా అనారోగ్యం కలిగినపుడు పండ్లు, పండ్ల రసాలు తీసుకోమంటారు, ఆరోగ్యానికి, శరీరంలో గ్లో, శరీరసౌష్టవం పెరగడానికి, రక్తకణాలు పెరగడానికి, వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, డీహైడ్రేషన్ నుండి తప్పించుకోవడానికి పండ్లనే ఎక్కువగా వాడమని చెబుతారు ఎందుకంటే అరుగుదల తొందరగా అయి అదనపు శక్తిని పుంజుకొని తొందరగా రికవరీ అవకడానికి. పండ్లలో పులుపు, వగర, పిండిపదార్థాలు, తీపి, పీచు తదితర పదార్థాల వల్ల సి విటమన్, రక్తకణాలు పెరగడానికి, బలానికి తదితర ఉపయోగాలకు ప్రకృతి సిద్ధమైన పండ్లను వాడటం ద్వారానే పెంపొందించవచ్చు. అంతేగాని పండ్ల బదులు ప్రత్యామ్నాయం వేరే విధమైన మందులు, పానీయాలు వాడటం వల్ల ప్రయోజనం తక్కువ. రక్తహీనతను సంజీవినిలా అరికట్టి, ఎంతో మేలు చేస్తుంది బొప్పాయిని వైద్యులు సూచిస్తుంటారు. ఎండాకాలంలో రంగురంగు పానీయాలు బదులు కొబ్బరిబొండాలు ఎక్కువగా తీసుకుంటే మంచిదని వడదెబ్బ నుండి కాపాడుకోవచ్చన్నారు వైద్యులు. ముఖ్యంగా రక్త కణాలు తగ్గుతుంటే వైద్యులు ఆ రోగికి బొప్పాయి జ్యూస్‌ని తాగించాలని సలహా ఇస్తుంటారు. కానీ రెండు తెలుగు రాష్ట్రాలలో వ్యాపారులు అవలంభిస్తున్న విధానాల వల్ల పూర్తిగా పక్వానికి రాని పచ్చికాయలు సైతం పండులాగా మారుస్తుండటంతో వినియోగదారులకు మేలు కంటే కీడే ఎక్కువగా వుంటోందని ఆరోగ్యభద్రతా శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో అధికారులు కార్బైడ్ వినియోగాన్ని నిషేధించినా నున్న మ్యాంగో మార్కెట్, కేదారేశ్వరపేటలోని పాత మామిడికాయల పాకల్లో, తదితర ప్రాంతాలలో దాడులు నిర్వహించిన సందర్భంలో 10 షాపులను సీజ్ చేసినా, షరా మామూలుగానే మామిడికాయలు, బొప్పాయిలలో కార్బైడ్ రసాయనాలను వాడుతూనే వున్నారు. అన్ని రకాల కాయలను రసాయనాలతో మగ్గించి లాభాల పంట పండిస్తున్న వ్యాపారులు వినియోగదారుల ఆయురారోగ్యాలతో ఆటాడుకుంటున్నారనేది వాస్తవమే. అన్ని షాపుల్లోనూ కార్బైడ్ రసాయనాలు వాడుతున్నారనేది బహిరంగ రహస్యమే. ఎక్కువగా నగరంలోని కేదారేశ్వరపేటలోని పాత మామిడి కాయల పాకల్లో కార్బైడ్ రసాయనాలు యథేచ్ఛగా వాడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో రక్తహీనత త్వరితగతిన నివారించి మనుషూలను, రోగులను హుషారుగా తయారుచేసే బొప్పాయి కాయలను కృత్రిమంగానే మగ్గిస్తున్నారు. ఇలాంటి పండ్లు కొన్న వారు రోగాలను కొని తెచ్చుకోవటమే అవుతుంది. వినియోగదారులు బొప్పాయి కాయలు రసాయనాలతో పండాయా, సహజంగా పండాయా తేల్చుకోవడానికి ఎలాంటి ప్రయోగశాల లను ఆశ్రయించాల్సిన పనిలేని సులువైన విధానంతో తేడాను గమనించవచ్చు.



రసాయనాలు ఉపయోగించిన బొప్పాయి కాయలను గోటితో గిల్లితే ఎలాంటి పాలూ రావు. అదే తోట లోనే చెట్టుమీదే పండిన బొప్పాయి కాయలను గోటితో గిల్లితే పాలు కారుతాయి. పండు పచ్చగా అక్కడక్కడా పసుపురంగులో వుంటాయి. అదే రసాయనాలతో పండించిన బొప్పాయిలు ఎంతో ఆకర్షణీయంగా మొత్తం పసుపు రంగులో కన్పించి అచ్చమైన పండులాగా భ్రమింపచేస్తాయి. ఈ తేడాను విద్యావంతులు, నిరక్షరాస్యులు సైతం గమనించవచ్చు. బొప్పాయి పండు తినే వారు ఇక ముందైనా ఇలాంటి అతి సులువైన పరీక్షలు నిర్వహించి కొంటే మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చు. సీజనల్ పండ్లు మామిడికాయలు తదితర కాయలు తినాలన్నా కూడా స్వచ్ఛమైనవి దొరకాలంటే కరువయ్యే పరిస్థితి కనపడుతుంది. మామిడికాయలు, అరటికాయలు పండటానికి వాడే కార్బైడ్ రసాయనాలు వల్ల క్యాన్సర్, ఊపిరితిత్తులు, గుండె, కళ్ళు, కిడ్నీలు తదితర అవయవాలపై ప్రభావం ఎక్కువగా చూపుతాయి. వీటివల్ల వ్యాధినిరోధక శక్తి పోతుంది. వీటి వలన అనేక వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యాలు పాలయ్యే అవకాశం వుందని ప్రజలు వాపోతున్నారు. వర్మీ కంపోస్ట్, సేంద్రియ ఎరువులు ద్వారా అధిక దిగుబడి రావడంతో వినియోగదారుడుకి స్వచ్ఛమైన, సహజసిద్ధమైన పండ్లు అందించవచ్చు.



సీబీఐ చీఫ్ ఎంపికకు 24న కమిటీ భేటీ

న్యూఢిల్లీ: తదుపరి సీబీఐ డైరెక్టర్‌ను ఖరారు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎంపిక కమిటీ ఈనెల 24న సమావేశం కానుంది. ప్రధాని నేతృాఎత్వంలోని ఈ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్, లోక్‌సభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సభ్యులుగా ఉన్నారు. తొలుత ఈనెల 21న కమిటీ సమావేశం కావాలని ప్రభుత్వం ప్రతిపాదించగా, ఈనెల 24 లేదా 25న సమావేశం జరగాలని ఖర్గే కోరారు. తర్జనభర్జనల అనంతరం నూతన సీబీఐ చీఫ్‌ను ఎంపిక చేసేందుకు ఈనెల 24న సమావేశం కావాలని ప్రభుత్వం కమిటీ భేటీకి తేదీని ఖరారు చేసింది.

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ చీఫ్‌గా తిరిగి నియమితులైన ఆలోక్ వర్మను ఆ పదవి నుంచి తొలగించి ఫైర్ సర్వీసుల డీజీగా నియమించినప్పటి నుంచి సీబీఐ డైరెక్టర్ పదవి ఖాళీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ తీరుపై ఆగ్రహంతో ఆలోక్ వర్మ ప్రభుత్వ సర్వీసు నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించారు. కాగా సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ప్రభుత్వ ఐపీఎస్ అధికారి ఎం నాగేశ్వరరావును నియమించింది. సీబీఐకి పూర్తిస్థాయి డైరెక్టర్‌ను నియమించాలని కాంగ్రెస్ పార్టీ ప్రధానిపై ఒత్తిడి పెంచుతోంది.



16-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	36,198.13	ఆరంభం	10,899.65
గరిష్ఠం	36,236.70	గరిష్ఠం	10,926.10
కనిష్ఠం	35,734.01	కనిష్ఠం	10,877.35
ముగింపు	**36,321.29**	ముగింపు	**10,890.30**
మార్పు (పా)	2.96	మార్పు (పా)	3.50
మార్పు (శా)	0.01	మార్పు (శా)	0.03

ఎన్‌ఎస్‌ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,392.41	+4.50	+0.04
S&P BSE SENSEX Next 50	32,731.29	-9.56	-0.03
S&P BSE 100	11,169.29	+3.32	+0.03
S&P BSE Bharat 22 Index	3,462.12	+0.41	+0.01

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
GRAPHITE	752.50	+57.85	+8.33
GDL	119.25	+7.95	+7.14
GPPL	95.85	+6.20	+6.92
KRBL	337.95	+21.65	+6.84
MEGH	62.60	+3.40	+5.74

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
JETAIRWAYS	271.00	-23.40	-7.95
ABFRL	201.55	-8.85	-4.21
CUMMINSIND	841.75	-36.40	-4.15
INFIBEAM	45.25	-1.80	-3.83
REDINGTON	80.90	-3.00	-3.58

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HDFCBANK	2120.00	613.28	2892853
JETAIRWAYS	271.00	100.7	3628159
YESBANK	208.35	97.97	4749698
NATCOPHARM*	679.90	64.33	945868
GRAPHITE	752.50	59.09	770236


రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	69.4814	యూరో	79.3890
యన్	64.21	పౌండ్	88.5943

అమెజాన్ ప్రైమ్ హ్యాండ్స్ ఫ్రీ ఫీచర్


ముంబై: అమెజాన్ మొబైల్ యాప్‌పై వాయిస్‌ను ఉపయోగిస్తూ సంగీతాన్ని అందించేలా వానూత్న హ్యాండ్స్ ఫ్రీ ఫీచర్‌ను అందించనున్నామని అమెజాన్ ప్రైమ్ వెల్లడించింది. వినియోగదారులు ప్రైమ్ మ్యూజిక్‌పై మరింతగా కష్టపడకుండానే పాటలను వినే సౌకర్యం దీనితో కలగనుందని సంస్థ డైరెక్టర్ సహాస్ మల్హోత్రా వెల్లడించారు. సంగీతం వినడాన్ని సాధ్యమైనంత సులభంగా, ఆనందించేదిగా చేయాలన్నదే తమ సంకల్పమని, ఈ ఫీచర్‌తో సంగీతానికి, కస్టమర్లకు మధ్య దూరం మరో అడుగు తగ్గిందని ఆయన అభిప్రాయపడ్డారు. అలెక్సా ఐకాన్‌ను ట్యాప్ చేసి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని ఆయన అన్నారు.

మార్కెట్లో ఓరియంట్ ఎలక్ట్రిక్ కొత్త ప్రొడక్టులు



న్యూఢిల్లీ: సీకే బిర్లా గ్రూప్ అనుబంధ సంస్థగా గృహోపకరణాలను అందిస్తున్న ఓరియంట్ ఎలక్ట్రిక్ భారత మార్కెట్లో సరికొత్త ప్రొడక్టులను విడుదల చేసింది. ఏరోస్లిమ్ ప్రీమియం సీలింగ్ ఫ్యాన్లను జాతీయ స్థాయిలో అందుబాటులోకి తెచ్చినట్టు సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ జైన్ వెల్లడించారు. అసాధారణ 240 సీఎంఎం వీటి ప్రత్యేకతని, 40 శాతం మేరకు విద్యుత్‌ను ఆదా చేస్తాయని ఆయన అన్నారు. మారుతున్న ప్రజల జీవన విధానానికి అనుగుణంగా తమ కొత్త ఉత్పత్తులు ఉంటాయని ఆయన అన్నారు.

'అదానీ స్కిల్'కు ఐసీసీ అవార్డు




న్యూఢిల్లీ: అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) అందించే ప్రతిష్ఠాత్మక సోషల్ ఇంపాక్ట్ అవార్డు లభించింది. దేశంలో సిములేటర్ ఆధారిత క్రేన్ల నిర్వహణ, 3డీ ప్రింటింగ్, వెల్డింగ్‌లో సరికొత్త సాంకేతికతలను పరిచయం చేసినందుకు గాను సంస్థకు ఈ అవార్డును లభించింది. కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శశి పంజా, ఈ అవార్డును అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ చైర్ పర్సన్ ప్రీతీ అదానీకి అందించారు.

ఇంటర్నెట్ వేగంలో తగ్గిన రిలయన్స్ జియో

● పుంజుకున్న ఎయిర్‌టెల్ ● వెల్లడించిన టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ● 8 శాతం పడిపోయిన జియో వేగం

● 9.7 ఎంబీపీఎస్ నుంచి 9.8 ఎంబీపీఎస్‌కు పెరిగిన ఎయిర్ టెల్ స్పీడ్

● అయినా ఈ కేటగరీలో జియోదే ఆధిపత్యం



న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ యూజర్లకు అన్‌లిమిటెడ్ డేటాతో వినోదాన్ని అందిస్తున్న టెలికాం సంచలనం రిలయన్స్ జియో డౌన్‌లోడ్ స్పీడ్ గణనీయంగా తగ్గిందని ట్రాయ్ (టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) వెల్లడించింది. గతేడాది నవంబరులో 20.3 ఎంబీపీఎస్ డౌన్‌లోడ్ స్పీడుతో సరికొత్త రికార్డును నమోదు చేసిన జియో.. డిసెంబరులో మాత్రం ఈ స్పీడును 8 శాతానికి తగ్గించి(18.7 ఎంబీపీఎస్) యూజర్లను నిరాశపరిచింది. కాగా జియో దాటికి తట్టుకోలేక చతికిల పడిన ఎయిర్‌టెల్, వొడాఫోన్- ఐడియా మాత్రం ఓ మోస్తరుగా స్పీడును పెంచాయి. నవంబరులో 9.7 ఎంబీపీఎస్‌గా ఎయిర్‌టెల్ 4జీ నెట్‌వర్క్ డౌన్‌లోడ్ స్పీడు డిసెంబరులో 9.8 ఎంబీపీఎస్‌కు చేరింది. ఇక జియో నుంచి ఎదురయ్యే పోటీని తట్టుకునేందుకు ఒకే గొడుగు కిందకి వచ్చినప్పటికీ వొడాఫోన్-ఐడియాల డౌన్‌లోడ్ స్పీడు మాత్రం మెరుగుపడలేదు. అయితే ఈ రెండు నెట్‌వర్క్‌లకు సంబంధించిన గణాంకాలను ట్రాయ్ విడివిడిగానే ప్రకటించింది. నవంబరులో 6.8 ఎంబీపీఎస్‌గా ఉన్న వొడాఫోన్ స్పీడు.. డిసెంబరులో 6.3 ఎంబీపీఎస్.. అదేవిధంగా ఐడియా డౌన్‌లోడ్ స్పీడు నవంబరులో 5.6 ఎంబీపీఎస్ కాగా డిసెంబరులో 5.3 ఎంబీపీఎస్‌కు తగ్గింది. అయితే డౌన్‌లోడ్ స్పీడు తగ్గినప్పటికీ ఏడాది కాలంగా ఈ కేటగిరీలో జియో తన మొదటి స్థానాన్ని నిలబెట్టుకోవడం గమనార్హం.

డేటా షేరింగ్, బ్రౌజింగ్, వీడియోల వీక్షణ తదితర అంశాల్లో కీలకమైన నెట్‌వర్క్ స్పీడు యూజర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్పీడు కాస్త తగ్గినప్పటికీ ఇతర నెట్‌వర్క్‌లతో పోలిస్తే జియోనే తన కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తోంది. ఇక అప్‌లోడింగ్ విషయానికొస్తే... నవంబరులో 4.5 ఎంబీపీఎస్‌గా ఉన్న జియో స్పీడు డిసెంబరులో 4.3కి తగ్గగా.. వొడాఫోన్ మాత్రం 4.9 నుంచి 5.1ఎంబీపీఎస్‌కి స్పీడును పెంచిందని ట్రాయ్ పేర్కొంది. మైస్పీడ్ యాప్ రూపొందించిన డేటా స్పీడ్ వివరాల ఆధారంగా ట్రాయ్ ఈ గణాంకాలను వెల్లడించింది.

బ్రిటన్ ప్రధానికి పార్లమెంటులో ఎదురుదెబ్బ

బ్రెగ్జిట్‌పై ఓటింగ్‌లో థెరిస్సా ఓటమి



● బ్రెగ్జిట్‌కు వ్యతిరేకంగా 432, అనుకూలంగా 202 ఓట్లు

● ప్రధానిపై అవిశ్వాస తీర్మానం

● ప్రవేశపెట్టిన ప్రతిపక్ష లేబర్ పార్టీ

లండన్: బ్రెగ్జిట్‌పై బ్రిటన్ పార్లమెంటులో నిర్వహించిన చారిత్రక ఓటింగ్‌లో ఆ దేశ ప్రధాని థెరిస్సా మే ఓటమి పాలయ్యారు. యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాలన్న బ్రిటన్ నిర్ణయం (దీనినే సంక్షిప్తంగా 'బ్రెగ్జిట్' అంటారు) పై పార్లమెంటులో చారిత్రక ఓటింగ్ నిర్వహించారు. ఇందులో బ్రెగ్జిట్‌కు వ్యతిరేకంగా 432 మంది, అనుకూలంగా 202 మంది ఓటేశారు.

బ్రెగ్జిట్‌కు అనుకూలంగా ఓటేయాలన్న ప్రధాని అభ్యర్థనను సభ్యులు పట్టించుకోలేదు. ఫలితంగా థెరిస్సా మే ఓటమి పాలయ్యారు. దీంతో ఆమె విశ్వాస పరీక్షను ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రతిపక్ష లేబర్ పార్టీ ప్రధానిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానం కనుక నెగ్గితే, మెజారీ పార్టీ ఆ తర్వాత విశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే, ఇందుకు రెండు వారాల గడువు ఉంటుంది. నిర్దేశిత గడువులోవు విశ్వాస తీర్మానంలో నెగ్గలేకపోతే బ్రిటన్‌లో సాధారణ ఎన్నికలు నిర్వహిస్తారు.

ఈ కామర్స్ రంగానికి అడ్వాన్స్డ్ ఫీచర్స్



న్యూఢిల్లీ: శరవేగంగా విస్తరిస్తున్న భారత ఈ-కామర్స్ రంగంలో 13 రకాల వినూత్న కొత్త అడ్వాన్స్డ్ ఫీచర్స్‌ను పరిచయం చేస్తూ, టాటా మోటార్స్ తొలి ప్రదర్శనను నిర్వహించింది. ఈ రంగంలో ఎస్‌సీవీలు, ఎంహెచ్‌సీవీలకు ఉపయోగపడేలా కంప్లీట్ రేంజ్‌లో ఈ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు సంస్థ సీవీబీయూ అధ్యక్షుడు గిరీష్ వాగ్ వెల్లడించారు. ప్రజల ఆదాయం పెరుగుతోందని, ఇదే సమయంలో ప్రభుత్వ మద్దతు కూడా తోడవుతుండటంతో ఇంటర్నెట్ వాడకందారుల సంఖ్య 2025 నాటికి 200 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్టు ఆయన తెలిపారు. పెరుగుతున్న డిమాండ్లకు అనుగుణంగా తాము అధునాతన ఫీచర్లను అందించాలని నిర్ణయించామని తెలిపారు.

ఫుల్ వ్యూ డిస్‌ప్లేతో వివో వై 91



న్యూఢిల్లీ: వెనుకవైపు రెండు కెమెరాలు, హాలో ఫుల్ వ్యూ డిస్ ప్లేతో కూడిన సరికొత్త స్మార్ట్‌ఫోన్ వై 91ను వివో విడుదల చేసింది. 4,030 ఎంఏహెచ్ బ్యాటరీతో ఉండ ఈ ఫోన్ అన్ని ఆఫ్‌లైన్ పార్టనర్ స్టోర్లతో పాటు అమెజాన్, పేటీఎం, వివో ఇండియా ఈ-స్టోర్లలో అందుబాటులో ఉందని సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెరోమ్ షెన్ వెల్లడించారు. దీని ధరను రూ. 10,990గా నిర్ణయించినట్టు తెలిపారు. ఇదే సమయంలో రిలయన్స్ జియో నుంచి రూ. 4 వేల విలువగల 3 టీబీ డేటా, రూ. 2 వేల క్యాష్ బ్యాక్, రూ. 500 ఎక్స్ఛేంజ్ బోనస్ లభిస్తాయని అన్నారు.

స్పెల్ బీ 11వ సీజన్ మొదలు

న్యూఢిల్లీ: 5 నుంచి 9వ తరగతి విద్యార్థుల మధ్య జరిగే దేశవ్యాప్త పోటీ స్పెల్‌బీ 11వ సీజన్ తిరిగివచ్చింది. 'క్లాస్‌మేట్ స్పెల్‌బీ డాట్ ఇన్'లో దరఖాస్తు చేయడం ద్వారా ఈ పోటీల్లో పాల్గొని రూ. 2 లక్షల వరకూ బహుమతిని గెలుచుకోవడంతో పాటు వాషింగ్టన్‌లో జరిగి స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీలో పాల్గొన వచ్చని , విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ప్రయాణించ వచ్చని ఐటీసీ ఎడ్యుకేషన్ అండ్ స్టేషనరీ ప్రొడక్ట్స్ బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శైలేంద్ర త్యాగి తెలియజేశారు. ఈ పోటీలు డిస్కవరీ, డిస్కవరీ కిడ్స్, తమిళ చానెళ్లలో ప్రసారమవుతాయని తెలిపారు.

ప్రపంచ బ్యాంక్ అధ్యక్ష పదవికి ఇంద్రానూయి పేరు

● స్వయంగా ప్రతిపాదించిన చేసిన ఇవాంకా ట్రంప్

● 2018, ఆగస్టులో పెప్సీకోను వీడిన ఇంద్రనూయి

● వరల్డ్ బ్యాంక్ అధ్యక్ష పదవికి నామినేషన్

● సభ్య దేశాలు ఆమోదించే అవకాశాలు



వాషింగ్టన్: పెప్సీ కో కంపెనీని వీడిన ఇంద్రనూయికి మరో ప్రతిష్ఠాత్మక ఆఫర్ వచ్చింది. ఆమెను వరల్డ్ బ్యాంక్ అధ్యక్ష పదవికి డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ నామినేట్ చేసినట్టు 'న్యూయార్క్ టైమ్స్' వెల్లడించింది. స్వయంగా అమెరికాయే ప్రతిపాదించడంతో, ఇంద్రనూయి ఆ పదవిని చేపట్టే అవకాశాలు పుష్కలమని తెలుస్తోంది. ప్రపంచ బ్యాంక్ ప్రస్తుత అధ్యక్షుడు జిమ్ యాంగ్ కిమ్ ఫిబ్రవరి 1న బాధ్యతల నుంచి తప్పుకోనున్నారన్న సంగతి తెలిసిందే.

దీంతో అధ్యక్ష ఎన్నిక అనివార్యం కాగా, 12 ఏళ్లు పెప్సీ కో సీఈఓగా పనిచేసిన ఇంద్రనూయి పేరు తెరపైకి వచ్చింది. గత సంవత్సరం ఆగస్ట్ లో పెప్సీ కో నుంచి ఇంద్రనూయి వైదొలగారు. వరల్డ్ బ్యాంక్ లో అతిపెద్ద భాగస్వామిగా అమెరికా ఉన్నందున, ఆ దేశం సూచించిన వ్యక్తికే పదవి దక్కే అవకాశాలు పుష్కలం. ఇక ఇవాంక నామినేషన్ ను పలు సభ్య దేశాలు ఆమోదించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అత్యంత శక్తిమంతురాలైన మహిళల జాబితాలో ఇంద్రనూయి పేరు పలుమార్లు చోటు సంపాదించుకున్న సంగతి తెలిసిందే.


ఖగోళ శాస్త్రంలో మరో ఘనత

● చంద్రుడిపై పత్తి విత్తనాన్ని మొలకెత్తించిన చైనా

● పత్తి, బంగాళాదుంపలను నాటిన రోవర్

● తొలుత మొలకెత్తిన పత్తి విత్తనం

● చిత్రాన్ని విడుదల చేసిన చైనా



బీజింగ్: చైనా మరో ఘనతను సొంతం చేసుకుంది. భూమి పైనుంచి మనకు కనిపించని చంద్రుని వెనుక ప్రాంతానికి మానవ రహిత వ్యోమనౌకను పంపిన చైనా, అక్కడ ఓ విత్తనాన్ని నాటి, దాన్ని మొలిపించింది. పత్తి, బంగాళాదుంప తదితర విత్తనాలను తీసుకెళ్లిన చైనా రోవర్, వాటిని నాటి, 100 రోజుల పాటు వాటిని పరిశీలిస్తూ, ఆ సమాచారాన్ని భూమిపైకి పంపనుంది. మొక్కలు ఎదిగేందుకు అవసరమైన మట్టి, ఎరువులను సైతం ఈ రోవర్ ఇక్కడి నుంచి తీసుకు వెళ్లింది. భూమి కాకుండా, నివాసయోగ్యమైన మరో గ్రహాన్ని వెతికే మార్గంలో ఇది కీలకమైన పరిణామమని స్పేస్ సైంటిస్టులు వ్యాఖ్యానించారు. ఇతర గ్రహాలకు వెళ్లే వ్యోమగాములకు అవసరమైన ఆహార వనరులను అక్కడే అందించేందుకు జరుగుతున్న పరిశోధనల్లో కీలక అడుగులు పడ్డాయని చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ వ్యాఖ్యానించింది. రోవర్ అక్కడ పత్తి విత్తనాలను నాటుతున్న చిత్రాన్ని విడుదల చేసింది. తాము పత్తి విత్తనాలతో పాటు బంగాళాదుంపనూ రోవర్ తో నాటించామని, అయితే, పత్తి విత్తనం తొలుత మొలకెత్తిందని ఈ రీసెర్చ్ ని పర్యవేక్షిస్తున్న ప్రొఫెసర్ లియూ హాన్ లాంగ్ వెల్లడించినట్టు 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' వెల్లడించింది.

లెక్సస్ డిజైన్ అవార్డ్స్‌లో భారతీయ డిజైనర్ల ప్రతిభ



న్యూఢిల్లీ: వినూత్న డిజైన్‌పై దృష్టిని సారించి ప్రోత్సాహకాలు అందిస్తున్న లెక్సస్ ఇండియా రెండో లెక్సస్ డిజైన్ అవార్డ్ ఇండియా (ఎల్‌డీఏఐ) విజేతలను ప్రకటించింది. 12 విభాగాల్లో పోటీలు జరుగగా, మొత్తం 557 ఎంట్రీలు వచ్చాయని, వాటి నుంచి విజేతలను ఎంపిక చేశామని, లెక్సస్ ఇండియా ప్రెసిడెంట్ పి.బి. వేణుగోపాల్ వెల్లడించిరు. 'డిజైన్ ఫర్ ఎ బెటర్ టుమారో' అనే థీమ్‌తో ఎల్‌డీఏఐ 2019 జరిగిందన్నారు. ఈ పోటీల్లో సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సరైన పరిష్కారాల కోసం ఆలోచనలు వచ్చాయని అన్నారు. లెక్సస్ ఇండియా చైర్మన్ ఎన్ రాజా మాట్లాడుతూ, సౌకర్యం, విలాసం, సురక్షిత, సుస్థిరదాయకతలకు హామీ ఇచ్చేలా లెక్సస్ నిలిచిందని అన్నారు.

ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ మార్కెట్లు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాడు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయంగా ఎలాంటి అనుకూలతలు లేకపోవడంతో ఇన్వెస్టర్లు వేచి చూసే ధోరణిని ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 3 పాయింట్ల లాభంతో 36,321కు పెరిగింది. నిఫ్టీ 3 పాయింట్ల లాభంతో 10,890 వద్ద స్థిరపడింది. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్ టెల్, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, హీరో మోటో కార్ప్ తదితర షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ తదితర కంపెనీలు లాభపడ్డాయి.

భారత యువతిని అసభ్యంగా తాకిన పాక్ దౌత్యాధికారి

అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు

● రాతపూర్వకంగా క్షమాపణ చెప్పిన దౌత్యాధికారి ● ఫిర్యాదు చేయకుండా వెళ్లిపోయిన యువతి

● భారత్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన పాకిస్తాన్

న్యూఢిల్లీ: భారత్, పాకిస్తాన్ ల మధ్య దౌత్యాధికారుల విషయంలో ఇప్పటికే గొడవ నడుస్తున్న సంగతి తెలిసిందే. పాక్ రాజధాని ఇస్లామాబాద్ లోని భారత దౌత్యాధికారుల ఇళ్లు, కార్యాలయాలకు విద్యుత్, గ్యాస్ నిలిపివేస్తూ ఆ దేశం ఇబ్బంది పెడుతోంది. తాజాగా ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారే ఘటన చోటుచేసుకుంది. ఓ అమ్మాయిని అసభ్యంగా తాకినందుకు పాకిస్తాన్ కు చెందిన దౌత్యాధికారిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని పాకిస్తాన్ దౌత్య కార్యాలయంలో షౌకత్ అనే అధికారి నేవల్ అడ్వైజర్ కు సహాయకుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఓ షాపింగ్ మాల్‌కు వెళ్లిన షౌకత్.. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన ఓ యువతిని అసభ్యంగా తాకాడు. వెంటనే స్పందించిన యువతి అతడి కాలర్ పట్టుకుని పోలీసులకు అప్పగించింది. దీంతో అతడిని పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. చివరికి షౌకత్ రాతపూర్వకంగా సదరు యువతికి క్షమాపణలు చెప్పడంతో ఆమె ఫిర్యాదు ఇవ్వకుండానే వెనుదిరిగింది. కాగా, ఈ ఘటనపై పాకిస్తాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వియన్నా ఒప్పందం ప్రకారం దౌత్యాధికారులను పోలీసులు అదుపులోకి తీసుకోరాదనీ, తాజా చర్యతో భారత్ దాన్ని ఉల్లంఘించిందని ఆరోపించింది.

హానర్ 10 లైట్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ: చైనా కంపెనీలలో షావోమి తరువాత హువావే బ్రాండ్‌కింద హానర్ స్మార్ట్‌ఫోన్లు భారతీయ కస్టమర్లను పలకరిస్తున్నాయి. అద్భుత ఫీచర్లతో యూజర్లను ఆకట్టుకుంటున్నాయి. తాజాగా హానర్ 10 లైట్ అనే స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లో కంపెనీ విడదల చేసింది హానర్. హానర్ 8 లైట్, 9 లైట్ డివైస్‌ల వరుసలో ఈ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకొచ్చింది. డ్యూ డ్రాప్ డిస్‌ప్లే, ఏఐ ఆధారిత 24ఎంపీ సెల్ఫీ కెమెరా ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నాయి. రెండు వేరియంట్లలో దీన్ని తీసుకొచ్చింది. ధరలు 13,999 రూపాయల నుంచి ప్రారంభం. ప్రత్యేకంగా ఫ్లిప్‌కార్ట్ జనవరి 20నుంచి ఈ స్మార్ట్‌ఫోన్ విక్రయానికి లభ్యం. అలాగే జియో నుంచి 2200 క్యాష్‌బ్యాక్‌తో పాటు రూ.2800 క్లియర్‌ట్రిప్ వోచర్‌ను కూడా ఆఫర్ చేస్తోంది. ఈ ఫోన్ ఫీచర్లలో 6.21 అంగుళాల డిస్‌ప్లే, ఆండ్రాయిడ్ పై9, ఆక్టాకోర్ కిరిన్710 ప్రాసెసర్, 4జీబీ/6జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజ్, 13+2 ఎంపీ రియర్ కెమెరా, 24 ఎంపీ సెల్ఫీ కెమెరా, 3400 ఎంఏహెచ్ బ్యాటరీ తదితరాలుంటాయి.

సుప్రీం కోర్టుకు ఇద్దరు జడ్జీల నియామకం

• జస్టిస్ ఖన్నా, జస్టిస్ మహేశ్వరిలకు పదోన్నతి • కొలీజియం సిఫార్సుపై వివాదం • సీనియర్లను అలక్ష్యం చేశారని విమర్శ



న్యూఢిల్లీ : సుప్రీం కోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దినేష మహేశ్వరిలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బుధవారం నియమించారు. జస్టిస్ ఖన్నా పదోన్నతితో సీనియర్ న్యాయమూర్తులను అలక్ష్యం చేశారనే వివాదం సాగుతుండగానే ఈ నియామకం జరిగింది. జస్టిస్ మహేశ్వరి ప్రస్తుతం కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండగా, జస్టిస్ ఖన్నా ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు. వారిద్దరి నియామకంతో సుప్రీం కోర్టులో 28 మంది న్యాయమూర్తులు ఉంటారు. అయితే, సుప్రీం కోర్టుకు మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 31. ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్, నలుగురు సీనియర్ న్యాయమూర్తులు ఎకె సిక్రి, ఎస్‌ఎ బొబ్డే, ఎన్‌వి రమణ, అరుణ్ మిశ్రాలతో కూడిన కొలీజియం వారిద్దరి పేర్లను సిఫార్సు చేసింది. అయితే, సుప్రీం కోర్టుకు జస్టిన మహేశ్వరి, జస్టిస్ ఖన్నా పదోన్నతికి సిఫార్సు చేయాలనే సర్వోన్నత న్యాయస్థానం కొలీజియం సిఫార్సును 'ఉపసంహరించాలి, సమీక్షించాలి' అని భారత బార్ కౌన్సిల్ (బిసిఐ) బుధవారం విజ్ఞప్తి చేసింది. రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రదీప్ నంద్రజోగ్‌ను, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేంద్ర మీనన్‌ను పదోన్నతిపై సుప్రీం కోర్టుకు న్యాయమూర్తులుగా నియమించాలని డిసెంబర్ 12న చేసిన సిఫార్సును కొలీజియం రద్దు చేయడం 'అన్యాయం, బేసబబు' అని బిసిఐ విమర్శించింది. కొలీజియం సిఫార్సుపై మరికొందరు న్యాయప్రముఖులు కూడా విమర్శలు చేయడం గమనార్హం.


యూపీలో ప్రారంభమైన కుంభమేళా

• పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు • భారీగా ఏర్పాట్లు చేసిన యూపీ ప్రభుత్వం • మహా శివరాత్రి వరకు కొనసాగనున్న వేడుకలు • చిన్నారులు తప్పిపోకుండా ట్యాగ్‌ల అందజేత • కుంభమేళా తొలి రోజున ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తిన భక్తులు • గంగా, యమున, సరస్వతి సంగమం హిందువులకు అత్యంత పవిత్రం • పాపాలు పోతాయని, సమస్యలు తీరుతాయని నమ్మకం

అలహాబాద్ : హిందువులు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న ఆధ్యాత్మిక వేడుక కుంభమేళా మంగళవారం ప్రారంభమైంది. ఉదయం 5.15 గంటలకు రాజయోగ స్నానాలతో కుంభమేళా ప్రారంభమైంది. మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం నుంచి మార్చి 4 అంటే మహా శివరాత్రి వరకు ఈ కుంభమేళా సాగనుంది. ఈ ఉత్సవాల్లో దాదాపు 12 కోట్ల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. గట్టి భద్రతతో పాటు భక్తుల కోసం 100 హెక్టార్లలో గుడారాలు ఏర్పాటు చేసింది. ఇందు కోసం యూపీ ప్రభుత్వం రూ. 4,300 కోట్లను వెచ్చించనుంది. వాస్తవానికి ఈ వేడుకను అర్ధ కుంభమేళాగా వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ యూపీ ప్రభుత్వం మాత్రం కుంభమేళాగానే చెబుతోంది. ఇందు కోసం గంగా- యమున నదీ తీరాన 32,000 హెక్టార్లలో ఏర్పాటు చేసిన కుంభ్ నగరి ప్రపంచంలోనే తొలి అతిపెద్ద తాత్కాలిక నగరంగా రికార్డు సృష్టించింది. మరో వైపు కుంభమేళా సందర్భంగా తప్పిపోయిన పిల్లలను గుర్తించేందుకు రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్) ట్యాగ్‌లు అందజేస్తున్నారు. వొడాఫోన్ సంస్థ సాయంతో దాదాపు 40 వేల రేడియో ఫ్రీక్వెన్సీ ట్యాగ్‌లు అందజేశారు.

ఆరు రోజులు : అత్యంత పవిత్రం

త్రివేణీ సంగమంలో స్నానం ఆచరించేందుకు ఆరు రోజులు పవిత్రమైనవి. అవి మకర సంక్రాంతి పర్వదినం కాగా, పౌష్ పూర్ణిమ (జనవరి 21), మౌని అమావాస్య (ఫిబ్రవరి 4), వసంత పంచమి (ఫిబ్రవరి 10), మాఘి పూర్ణిమ (ఫిబ్రవరి 19), ఆఖరిది మార్చి 4 మహాశివరాత్రి. కాగా, వీటిలో మొదటి, ఆఖరి రోజులను అత్యంత పవిత్రమైనవిగా భావిస్తారు. ఈ రోజుల్లో తెల్లవారు జామున 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు స్నానం చేయడం శుభప్రదంగా చెబుతారు.



త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేసి ఫోటో షేర్ చేసిన స్మృతి ఇరానీ

హిందువులు అత్యంత పవిత్రంగా భావించే కుంభమేళా బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లో ఉన్న పవిత్ర త్రివేణి సంగమంలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పవిత్ర స్నానమాచరించారు. దీనికి సంబంధించిన ఫోటోను సోషల్ మీడియాలో ఆమె పంచుకున్నారు. 'హర హర గంగా' అంటూ క్యాప్షన్ పెట్టారు.



మరో వైపు కుంభమేళా తొలి రోజున లక్షలాది మంది భక్తులు గంగా సంగమంలో స్నానమాచరించారు. ఈ సంగమంలో గంగా, యమున, అంతర్వాహిని అయిన సరస్వతి నది కలుస్తాయి. ఈ కారణంగానే ఈ సంగమాన్ని హిందువులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. పవిత్ర స్నానమాచరిస్తే చేసిన పాపాలు తొలగిపోతాయని, సమస్యలు పరిష్కారమవుతాయనేది హిందువుల నమ్మకం.

సంక్రాంతి నాడు బైపాస్




• వారం రోజులు ఆసుపత్రిలోనే బ్రహ్మానందం
• గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన బ్రహ్మానందం
• వారం తరువాత మరోసారి పరీక్షలు నిర్వహిస్తాం
• వెల్లడించిన హృద్రోగ నిపుణుడు రమాకాంత పాండ
• 1000కి పైగా చిత్రాల్లో నటించిన బ్రహ్మానందం
• ఆదివారం గుండెపోటు
• ముంబయిలోని ఏహెచ్ఐలో చికిత్స

ముంబయి : టాలీవుడ్‌లోనే టాప్ కమేడియన్‌గా, హీరోలతో సమానంగా పారితోషికం తీసుకునే కన్నెగంటి బ్రహ్మానందంకు గుండెపోటు వచ్చిందని, ఆయనకు బైపాస్ సర్జరీ జరిగిందని బుధవారం ఉదయం తెలియడంతో టాలీవుడ్ ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయింది. గుండెలో నొప్పితో శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడుతున్న ఆయనను ఆసుపత్రికి తరలించగా, ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణుడు రమాకాంత పాండ సంక్రాంతి పర్వదినం నాడు (జనవరి 15, మంగళవారం) ఆపరేషన్ చేశారు. ఆపై ఆయన మాట్లాడుతూ, మరి వారం రోజుల పాటు బ్రహ్మానందాన్ని ఆసుపత్రిలోనే అబ్జర్వేషన్‌లో ఉంచనున్నామని, ఆపై మరోసారి అన్ని రకాల పరీక్షలూ చేసి డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు. 23 లేదా 24న ఆయన ఆరోగ్య పరిస్థితిని బట్టి ఇంటికి పంపుతామని అన్నారు.

ముంబయి ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ : దాదాపు 1000కి పైగా చిత్రాల్లో నటించిన ప్రముఖ కమేడియన్ కన్నెగంటి బ్రహ్మానందంకు గుండెపోటు వచ్చింది. ఆదివారం ఈ ఘటన జరగగా, కాస్తంత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో ఆయన ముంబయిలో ఉండగా పరిస్థితి విషమంగా మారిన వేళ, ఆసియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌కు ఆయనన్న తరలించారు. ఆపై పలు పరీక్షలు చేసిన ప్రముఖ హార్ట్ సర్జన్ రమాకాంత పాండా ఆయనకు బైపాస్ చేయాలని నిర్ణయించారు. ఆ వెంటనే ఆయనకు బైపాస్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం ఆయన పరిస్థితి స్థిరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. బ్రహ్మానందం వయసు ప్రస్తుతం 62 సంవత్సరాలు కాగా, ఆపరేషన్ సమయంలో ఆయన కుమారులు రాజా గౌతమ్, సిద్ధార్థ్ అక్కడే ఉన్నారు. బ్రహ్మానందంకు గుండెపోటు వచ్చిందని తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

కేన్సర్‌తో బాధ పడుతున్న అరుణ్ జైట్లీ?



• వైద్య చికిత్స కోసం అమెరికా వెళ్లిన అరుణ్ జైట్లీ • కిడ్నీ సమస్యే కారణమని అందరి భావన • కేన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లారని 'ది వైర్' కథనం • కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న జైట్లీ • గత మే నెలలో మూత్రపిండాల మార్పిడి చేయించుకున్న ఆర్థిక మంత్రి • గతంలో బేరియాట్రిక్, హార్ట్ సర్జరీలు కూడా జరిగాయి

న్యూఢిల్లీ : వైద్య చికిత్స కోసం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ అమెరికా వెళ్లిన సంగతి తెలిసిందే. కిడ్నీ సమస్య కారణంగానే ఆయన అమెరికా వెళ్లినట్టు అందరూ భావించారు. కానీ ఆయన కేన్సర్‌తో బాధపడుతున్నారని 'ది వైర్' వెబ్ సైట్ ప్రకటించింది. ఆయన తొడపై సున్నితమైన కేన్సర్ టిష్యూ ఉందని, అది శరీరంలోని ఇతర భాగాలకు సోకే అవకాశం ఉందని, అందుకు చికిత్స కోసం జైట్లీ అమెరికాకు వెళ్లారని తెలిపింది. మరో వైపు గత ఏడాదే జైట్లీ కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. మరో వైపు రెండు వారాల పాటు లీవుపై వెళుతున్నట్టు జైట్లీ అధికారికంగా తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు వారాల్లో ఆయన తిరిగి రాలేరని చెబుతున్నారు. ఇదే జరిగితే ఫిబ్రవరి 1న ఆయన స్థానంలో మరొకరు కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు.

చికిత్స కోసం హఠాత్తుగా అమెరికా వెళ్లిపోయిన అరుణ్ జైట్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ మంగళవారం రాత్రి హఠాత్తుగా అమెరికాకు వెళ్లిపోయారు. కొంత కాలంగా ఆయన కిడ్నీ సంబంధిత ఇబ్బందితో బాధ పడుతున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరిన ఆయనకు డయాలసిస్ నిర్వహించారు. అనంతరం గత మే 14న ఆయనకు మూత్రపిండాల మార్పిడి సర్జరీ నిర్వహించారు. గతంలో 2014 సెప్టెంబర్‌లో బరువు తగ్గడం కోసం ఆయన బేరియాట్రిక్ సర్జరీ చేయించుకున్నారు. అధిక బరువు వల్ల ఆయనకు షుగర్ లెవెల్స్ పెరిగిపోతుండడమే దీనికి కారణం. అలాగే కొన్ని సంవత్సరాల క్రితం ఆయనకు హార్ట్ సర్జరీ కూడా జరిగింది. విషయానికి వస్తే... గత మే నెలలో మూత్రపిండాల మార్పిడి సర్జరీ జరిగిన తరువాత జైట్లీ విదేశాలకు వెళ్లలేదు. అనారోగ్య కారణాలతో విదేశీ ప్రయాణాలను ఆయన రద్దు చేసుకున్నారు. గత ఏప్రిల్‌లో లండన్‌లో జరిగిన 10వ ఇండియా- యూకే ఎకనామిక్ అండ్ ఫైనాన్షియల్ సమావేశాలకు ఆయన షెడ్యూల్ ఖరారైనప్పటికీ కిడ్నీ సమస్యతో ఆయన పర్యటనను రద్దు చేసుకున్నారు. తాజాగా, మెడికల్ చెకప్ కోసమే మంగళవారం రాత్రి అమెరికాకు జైట్లీ వెళ్లారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 1న తన ఆరవ బడ్జెట్‌ను, ఎన్డీయే చివరి బడ్జెట్‌ను పార్లమెంటులో అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టాల్సి ఉంది. ఇది మధ్యంతర బడ్జెట్ మాత్రమే అయినప్పటికీ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయి బడ్జెట్ మాదిరే ఉండవచ్చని చెబుతున్నారు.

టీచర్లకు కూడా వేతన సంఘం సిఫార్సుల వర్తింపు

న్యూఢిల్లీ : మరింత మంది ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం సంక్రాంతి కానుక అందించింది. ఏడవ వేతన సంఘం సిఫార్సులను ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ అకడమిక్ ఉద్యోగులు, ప్రభుత్వ ఎయిడెడ్ సాంకేతిక విద్యా సంస్థల ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని నిర్ణయించింది. మంగళవారం ఈ దస్త్రానికి ఆమోద ముద్ర లభించగా, ప్రభుత్వంపై రూ. 1241.78 కోట్ల అదనపు భారం పడనుంది. ఏడవ వేతన సంఘం సిఫార్సులకు అనుగుణంగా పెరిగిన వేతన బకాయిలను రాష్ట్రాలకు కేంద్రం రీ ఇంబర్స్ చేస్తుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస వేతనం రూ. 18 వేలు ఉండగా, దాన్ని రూ. 26 వేలకు పెంచాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. 2.57 రెట్లుగా ఉన్న ఫిట్‌మెంట్‌ను 3.68 రెట్లకు పెంచాలని కూడా వారు కోరుతున్నారు. ఎన్నికల ఏడాది కావడంతో వేతన పెంపుపై కేంద్రం సానుకూల నిర్ణయమే తీసుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 1న అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టనున్న తాత్కాలిక బడ్జెట్‌లో నిర్ణయం ఉంటుందని దాదాపు 50 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఆశతో ఉన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఏకపక్ష విజయమే



చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు ఒక్క టీడీపీకే ఉందని చెప్పారు. ఏపీలో టీడీపీ ఏకపక్షంగా విజయం సాధించబోతోందని, జనం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్, మోదీ, జగన్ ఏకమైనా జనం అభిప్రాయం మార్చలేరని ఆయన చెప్పారు. రైతుల సహకారంతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. పోలవరంతో సహా పలు సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణానికి రైతులు ఎంతో సహకరించినట్లు గుర్తుచేశారు. సంక్రాంతి పండుగను కుటుంబసభ్యులతో కలిసి తన స్వగ్రామంలో జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి సోమవారం చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లికి వచ్చారు. ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంటకు చేరిన ముఖ్యమంత్రి, అక్కడినుంచి నేరుగా చంద్రగిరి మండలం కాశీపెంట్ల గ్రామంలోని హెరిటేజ్‌కు చెందిన గోకుల్‌ప్లాంట్‌కు వెళ్లారు. అక్కడ కొత్తగా ఏర్పాటుచేసిన నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. పాడి రైతులు, హెరిటేజ్ సంస్థ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. 'జాతీయ వ్యవసాయ వద్ధి రేటు 2.4 శాతంఉంటే రాష్ట్రంలో అంతకు ఐదింతలు 11 శాతం సాధించాం. నిత్యం కరవుతో విలవిల్లాడే రాయలసీమలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాం' అని వివరించారు.

సంస్థను దెబ్బతీసే ప్రయత్నం : 'హెరిటేజ్ సంస్థ ఏర్పాటు చేసినప్పుడు మాకు అనుకూలంగా చేయాలని ఎవరినీ అడగలేదు. ఎక్కడా పైరవీలు చేయలేదు. పరిశ్రమలకు అనుమతులు తీసుకునే సమయంలో ఎలాంటి నిబంధనలు అవలంబిస్తారో అవే పాటించాం. హెరిటేజ్ సంస్థ ద్వారా నిత్యం 15 లక్షల మంది వినియోగదారులకు పాలు సరఫరా చేస్తున్నారు. ఇక్కడ ఉండే రైతులకు బ్యాంకుల ద్వారా ఏటా రూ.వంద కోట్ల రుణాలు ఇప్పిస్తున్నారు. వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇందుకు కషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సంక్రాంతి పండుగను సొంతూరులో జరుపుకోవడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా నారావారి పల్లెలోని టీటీడీ కల్యాణ మండపంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. "జన్మభూమి కార్యక్రమంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాం. జన్మభూమిలో ప్రజల భాగస్వామ్యం పెరిగింది. స్మార్ట్, పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నాం. గ్రామాల్లో చెత్త సేకరించి ఎరువుగా మారుస్తున్నాం. సమస్యలను రియల్ టైమ్‌లో పరిష్కరించగలిగాం. పేదలకు ఆసరాగా నిలబడేందుకు భరోసా కల్పించాం. కేవలం పింఛన్లకే రూ.12వేల కోట్లు ఖర్చవుతోంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా వంద యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం. తెలంగాణ లాంటి ధనిక రాష్ట్రాలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. వ్యవసాయ, ఉద్యాన పంటల్లో అనంతపురం, చిత్తూరు జిల్లాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఉద్యాన పంటలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్, హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు తెలుగుదేశంపార్టీకి మాత్రమే ఉందన్నారు. "ప్రజలకు మేలు జరగాలని 24 గంటలు కష్టపడ్డాం. దాని ప్రభావం రాబోయే రోజుల్లో చూస్తారు. నరేంద్రమోదీ, కేసీఆర్, జగన్ రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. అది సాధ్యం కాదు. రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. షర్మిల చేసిన ఆరోపణలు సరికాదు. తీవ్రంగా ఖండిస్తున్నాం. టీడీపీ ఎప్పుడూ అలాంటి పనులు చేయదు. ఈ రాష్ట్ర పౌరుడిగా ఉన్నప్పుడు ఇక్కడి పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన బాధ్యత లేదా? హైదరాబాద్‌లో ఉండి ఆంధ్రప్రదేశ్ పోలీసులపై నమ్మకం లేదంటున్నారు. ఇది కరెక్టు కాదు. ప్రతి వ్యక్తి బాధ్యతగా ఉండాలి. విభజన చట్టంలో హామీలు బీజేపీ అమలు చేయలేదు. దర్యాప్తు సంస్థలు, వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. సీబీఐ, ఈడీ దాడులతో అణచివేయాలని చూశారు. అన్యాయం చేసినప్పుడే తిరుగుబాటు చేశాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేని పరిస్థితికి వస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

కేరళ ప్రభుత్వానిది సిగ్గుమాలిన చర్య



చేశారు. ట్రిపుల్ తలాఖ్‌ను నిషేధించడానికి తాము ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్, వామపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అగ్ర వర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కోటా తీసుకువచ్చామని చెప్పారు. కేరళలో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న యూడీఎఫ్ (ప్రతిపక్షం) పరిస్థితి కూడా అంతేనని మోడీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి స్థిరమైన అభిప్రాయాలు ఉండవని మోడీ విమర్శిస్తూ, శబరిమల వివాదం విషయంలో యూడీఎఫ్ అభిప్రాయం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కేరళలోని కొల్లాంలో బుధవారం రెండు ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ, 'అనేక కారణాలతో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి కొనసాగుతుండడం, ఆపివేయడం మనం చూశాం. దీని వల్ల ప్రజా ధనం, సమయం వృథా అవుతాయి. ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదనేదే మా అభిమతం. ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తూ, సమస్యలను అధిగమిస్తున్నాం. మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు కేవలం 56 గ్రామీణ ప్రాంతాలు రోడ్లతో అనుసంధానమై ఉన్నాయి. ఇప్పుడు 90 శాతం పైగా మారుమూల ప్రాంతాలను రోడ్లతో అనుసంధానం చేశాం. త్వరలోనే వంద శాతం ఫలితాన్ని రాబడతాం' అని చెప్పారు. ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్న శక్తిగా భారత్ అవతరిస్తుందని నాలుగు సంవత్సరాల క్రితం ఎవరైనా ఊహించారా అని మోడీ ప్రశ్నించారు. ఈ నాలుగు సంవత్సరాలలో ప్రపంచంలోని ఐదు ఆర్థిక శక్తులలో ఒకటిగా భారత్‌ను నిలబెట్టామని ఆయన తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో 142వ స్థానం నుంచి 77వ ర్యాంకుకు ఎదిగామని మోడీ చెప్పారు.

కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి శశి థరూర్‌కు తిరువనంతపురంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో అవమానం ఎదురైంది. ఆయనను ఆలయంలోకి అనుమతించలేదు. 'స్వదేశీ దర్శన్' ప్రాజెక్టులో భాగంగా ఓ పర్యాటక కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ ఆలయాన్ని సందర్శించిన వేళ ఈ ఘటన జరిగింది. తన పర్యటన అనంతరం మోడీ పద్మనాభుని దర్శనానికి వెళ్లగా, ఆయనతో పాటు శశి థరూర్ కూడా వెళ్లారు. అయితే, ఆయనను ఆలయంలోకి అనుమతించేది లేదని అక్కడి అధికారులు చెప్పడంపై శశి థరూర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే పీఎంఓ తనతో పాటు మరి కొందరి పేర్లను తొలగించిందని ఆయన ఆరోపించారు. కుటిల రాజకీయాలకు బీజేపీ పాల్పడుతోందని చెప్పడానికి ఇంత కన్నా నిదర్శనమేమి కావాలని ఆయన ట్వీట్ చేశారు.

బిజెపి మేనిఫెస్టో కమిటీ చైర్‌పర్సన్‌గా పురంధేశ్వరి

దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పార్టీలో చేర్చుకునేందుకు రమారమి ఏడాదికిపైగా వైసీపీ నాయకులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. తొలుత ఆయన్ను వైసీపీలో కీలక నేతల్లో ఒకరైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హైదరాబాద్‌లో కలిసి మంతనాలు జరిపారు. నాలుగైదు నెలలుగా ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు. దగ్గుబాటితో ఆయన టచ్‌లో ఉన్నారు. ఇటీవల డాక్టర్ దగ్గుబాటిని వైసీపీ అధినేత జగన్‌తో ఫోన్‌లో కూడా మాట్లాడించినట్లు చెప్తున్నారు. నిజానికి వైసీపీ నాయకులు దగ్గుబాటి కుమారుడికి పర్చూరు అసెంబ్లీ టికెట్టు ఇవ్వడంతోపాటు, ఆయన సతీమణి, మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరికి పార్లమెంట్ టికెట్టు ఇవ్వడానికి కూడా సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే దగ్గుబాటి కుమారుడిని పర్చూరు నుంచి రంగంలోకి దింపడానికి రంగం సిద్ధమైనప్పటికీ బీజేపీలో ఉన్న పురందేశ్వరి విషయంలో స్పష్టత రాలేదని సమాచారం.

2009 నుంచి రాజకీయాలకు దూరంగా దగ్గుబాటి : టీడీపీ ఆవిర్భావంతో రాజకీయరంగ ప్రవేశం చేసిన డాక్టర్ దగ్గుబాటి 1996 తర్వాత నెలకొన్న రాజకీయ పరిణామాలతో క్రమేపీ ఆ పార్టీకి దూరమయ్యారు. ఆ తర్వాత క్రియాశీలక రాజకీయాల నుంచి కూడా కొద్ది రోజులు తప్పుకున్నారు. అనూహ్యంగా 2004 ఎన్నికలకు ముందు మళ్లీ తెరపైకి వచ్చారు. ఆయనతోపాటు, సతీమణి పురందేశ్వరి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. 2004 ఎన్నికల్లో డాక్టర్ దగ్గుబాటి పర్చూరు అసెంబ్లీ స్థానం నుంచి, పురందేశ్వరి బాపట్ల పార్లమెంటు సెగ్మెంట్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తిరిగి 2009 ఎన్నికల్లో దగ్గుబాటి కాంగ్రెస్ పక్షానే పర్చూరు నుంచి గెలుపొందగా, పురందేశ్వరి విశాఖ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అనంతరం ఆమె యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన సమయంలో విభజన ద్వారానే ఆంధ్రప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న భావనను వ్యక్తం చేసిన డాక్టర్ దగ్గుబాటి ఆ తర్వాత క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. పురందేశ్వరి మాత్రం బీజేపీలో చేరారు. నాలుగేళ్ల నుంచి పురందేశ్వరి బీజేపీ పార్టీ తరపున రాష్ట్రంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుండగా, డాక్టర్ దగ్గుబాటి మాత్రం ఏ పార్టీలో చేరకుండా ముందుకు సాగారు.

ఈ నేపథ్యంలో ఆయన్ను సంప్రదించిన వైసీపీ నాయకులు తొలుత దగ్గుబాటి దంపతులిద్దరినీ పార్టీలో చేరాలని, కోరిన అవకాశం ఇస్తామని విజ్ఞప్తి చేశారు. కారణాలు ఏమైనప్పటికీ చాలాకాలం డాక్టర్ దగ్గుబాటి రాజకీయాలకు దూరంగానే ఉన్నట్లు కన్పించగా బీజేపీలో ఉన్న పురందేశ్వరి మాత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలకు కూడా దిగారు. అదేసమయంలో దగ్గుబాటి కుమారుడు కుటుంబపరమైన బంధుత్వంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు కుమారుడైన రాష్ట్ర మంత్రి లోకేష్‌కు సన్నిహితంగా ఉన్నారని, ఆవైపు ఆయన అడుగులు పడవచ్చన్న ప్రచారం కూడా జరిగింది.

వైసీపీ వైపు దగ్గుబాటి మొగ్గు : అనేక మలుపుల అనంతరం డాక్టర్ దగ్గుబాటి వైసీపీ వైపు ముగ్గు చూపారు. తన రాజకీయ వారసుడిని రంగంలోకి దింపాలన్న లక్ష్యంతో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఆయన వైసీపీని ఎంచుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. అయితే వైసీపీ నాయకులు ఇక్కడ దగ్గుబాటి కుమారుడు పోటీతోపాటు, ఆయన సతీమణిని కూడా పార్టీలో చేర్చుకుని పార్లమెంట్ స్థానం ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఆ విషయంలో దగ్గుబాటి కుటుంబ నిర్ణయం ఏమిటి? వైసీపీ అధిష్ఠానం స్పందన ఏమిటి? అన్న విషయాన్ని పక్కనపెడితే పర్చూరు అసెంబ్లీ స్థానం నుంచి దగ్గుబాటి కుమారుడు హితేష్ చెం చురామ్‌ను రంగంలోకి దించేందుకు అంగీకారం కుదిరినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన రాజ్యసభ సభ్యుడు, వైసీపీ ముఖ్య నాయకుల్లో ఒకరైన విజయసాయి రెడ్డి పార్టీ ముఖ్యనాయకులకు దగ్గుబాటి చేరిక, ఆయన కుమారుడు పర్చూరు నుంచి పోటీ చేయడం ఖాయమైందని సమాచారం ఇచ్చారు. పార్టీలో వారు ఎప్పుడు, ఎలా చేరతారని త్వరలో వెల్లడిస్తామని చెప్పినట్లు తెలిసింది. పర్చూరు నియోజకవర్గంలో తమ పట్టును కాపాడుకునేందుకు కుమారుడిని రంగంలోకి దించాలని దగ్గుబాటి భావించినప్పటికీ బీజేపీలో ఉన్న పురందేశ్వరి విషయంలో తన అభిప్రాయాని కన్నా ఆమె తీసుకునే నిర్ణయానికే ప్రాధాన్యం ఇస్తానని దగ్గుబాటి వైసీపీ నేతలకు చెప్పినట్లు తెలిసింది. వచ్చే పదిహేను రోజుల్లో పురందేశ్వరి రాజకీయపయనంపై ఎలాంటి స్పష్టత వచ్చినా హితేష్‌ను మాత్రం వైసీపీ నుంచి పర్చూరులో పోటీ చేయించేందుకు దగ్గుబాటి సిద్ధమైనట్లు తెలిసింది.

ఫెడరల్ ఫ్రంట్‌కు ముందడుగు



ఇటీవల కేసీఆర్ ఏవిధంగానైతే ఇతర రాష్ట్రాలకు వెళ్లి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులతో చర్చించారో అదే విధంగా త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డితో భేటీ అయి మిగిలిన విషయాలను మాట్లాడతారన్నారు. ఏపీకి ప్రత్యేక హోదాపై టీఆర్ఎస్ ఇప్పటికే తమ విధానాన్ని స్పష్టం చేసిందన్నారు. ఏపీకి ప్రత్యేకహోదాకు మద్దతునిస్తున్నట్లు ఇప్పటికే తమ పార్టీ అధినేత కేసీఆర్, రాజ్యసభలో తమ పార్టీ ఎంపీ కేశవరావు, లోక్‌సభలో కవిత సహా మా పార్టీ నేతలందరం స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. అనంతరం వైస్సార్సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడిన తర్వాత తారక్(కేటీఆర్) వచ్చి ఫెడరల్ ఫ్రంట్ గురించి తనతో చర్చించారన్నారు. రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాల గురించి, అన్యాయం జరగకుండా రాష్ట్రాలు నిలబడాలంటే, దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కలవాల్సి ఉందన్నారు. ప్రత్యేక హోదా విషయంలో పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీకే దిక్కు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను అధిగమించాలంటే ఒక్కో రాష్ట్రం పరిధిలో వాళ్లకున్న ఎంపీల సంఖ్యాపరంగా చూస్తే, అధిగమించే పరిస్థితి ఉండదన్న ఆయన, 25మంది ఎంపీలతో ప్రత్యేకహోదా కోసం తాము డిమాండ్ చేసినా, పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తమకు తోడు తెలంగాణ నుంచి మరో 17మంది ఎంపీలు కూడా జతకూడితే, మొత్తం 42మంది ఎంపీలు ఏక తాటిపైకి వచ్చి, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి పోరాడితే మేలు జరిగే పరిస్థితి ఉందని చెప్పారు. ఇది స్వాగతించదగ్గ విషయమన్న జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్రాల హక్కులు కాపాడాలంటే సంఖ్యాపరంగా ఈ నెంబరు పెరగాల్సిన అవసరముందన్నారు. అప్పుడే రాష్ట్రాలకు అన్యాయం చేసే విషయంపై కేంద్ర ప్రభుత్వాలు వెనకడుగువేస్తాయని తెలిపారు. దానికోసం కేసీఆర్ ఏర్పాటు చేస్తున్న వేదిక మంచిదని, ఈ విషయంపైనే కేసీఆర్, తనతో ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు. కేటీఆర్ తనతో భేటీ అయి అదే విషయాన్ని చర్చించారన్నారు. మళ్లీ నేరుగా ఏపీ వచ్చి కేసీఆర్ తనతో మాట్లాడతానన్నారని వివరించారు. ప్రస్తుతం కేటీఆర్‌తో చర్చించిన విషయాలు పార్టీలో మరింత సుదీర్ఘంగా చర్చిస్తామని జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.



ఆర్టీసీకి సంక్రాంతి బోతనంజా

విజయవాడ, సూర్య బ్యూరో : ఆర్టీసీ (రోడ్డు రవాణా సంస్థ) కష్ణా రీజియన్ సంక్రాంతి భోనంజా ఆదాయం లభించింది. పండగకు ముందు నడిపిన స్పెషల్ సర్వీసులతో రూ. 1.72 కోట్ల ఆదాయాన్ని పొందింది. సంక్రాంతి పండగను పురస్కరించుకుని సొంతూళ్లకు వెళ్లి వచ్చే వారి కోసం రికార్డు స్థాయిలో 1700 బస్సులు తిప్పాలని నిర్ణయించింది. పండక్కి ముందుగానే 1220 స్పెషల్ బస్సులను నడిపేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, రాయలసీమ తదితర సెక్టార్లకు భారీగా ప్రత్యేక సర్వీసులు నడిపారు. ఈ నెల 9వ తేదీన 23 స్పెషల్స్, 10న 125 బస్సులు, 11వ తేదీన 262, 12వ తేదీన అత్యధికంగా 451 స్పెషల్ బస్సులు, 13వ తేదీన 309 స్పెషల్ బస్సులను నడిపింది. భోగి రోజున కూడా 50 స్పెషల్ బస్సులను ఆర్టీసీ తిప్పింది. తిరుగు ప్రయాణాలకు రికార్డు స్థాయిలో స్పెషల్ బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. కష్ణా రీజియన్‌లోఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు 670 స్పెషల్ బస్సులు నడపాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా నుంచి మరో 250 స్పెషల్ బస్సులను నడపబోతున్నారు. రీజియన్‌లో వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు 8, విశాఖపట్నం రూట్‌లో 35, బెంగళూరుకు 5, చెన్నైకు 35, హైదరాబాద్‌కు 275, తిరుపతికి 4, అమలాపురం, రాజమండ్రి సెక్టార్‌లో 175, ఇతర ప్రాంతాలకు 140 కలిపి మొత్తంగా 677 స్పెషల్ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. దసరా జోష్‌తో ఈసారి రెట్టించిన ఉత్సాహంతో సంక్రాంతి పండగకు షెడ్యూల్స్‌ను నిర్దేశించుకోవడం, వాటిని మించేలా రీజియన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయించడంతో సత్ఫలితాలే వచ్చాయి. సంస్థ పరిరక్షణకు డబుల్ డ్యూటీలు చేశారు. కార్మిక సంఘాలు కూడా కార్మికులను ఈ దిశగా మోటివేట్ చేశాయి. పండగ తర్వాత మరో రూ.1.30 కోట్ల వరకు ఆదాయం రావచ్చని ఆర్టీసీ వర్గాలు భావిస్తున్నాయి. రీజియన్‌లో సంక్రాంతి స్పెషల్ ఆపరేషన్లతో రూ.3 కోట్ల ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది.

విజయవాడ ఎయిర్‌పోర్టుకు సముచిత ప్రాధాన్యత

• భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మెగా విస్తరణ • రాష్ట్రంలోనే అతి పెద్ద రన్‌వే



విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం ఎయిర్‌పోర్టులకు దీటుగా విజయవాడ ఎయిర్‌పోర్ట్ భవిష్యత్తుపై మరింత ఆశలు రేపుతోంది. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా తాజాగా నిర్వహించిన సర్వేలో ఈ ఎయిర్‌పోర్టు శరవేగంగా పురోగమిస్తోందని తేలింది. ఈ నేపథ్యంలో, విమానయాన రంగాన్ని మరింత అభివద్ధి పథంలోకి తీసుకువెళ్ళటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికలలో విజయవాడ ఎయిర్‌పోర్టుకు సముచిత ప్రాధాన్యత దక్కే అవకాశాలున్నాయి.

రోజూ 57 విమానాలు

విజయవాడ విమానాశ్రయం దేశీయంగా అందిస్తున్న సేవల ప్రాతిపదికగానే పురోగామిశక్తిగా నిలిచింది. అంతర్జాతీయ యవనికపై ఇప్పుడిప్పుడే ముద్ర వేస్తున్న దశలో.. మరింత ప్రబలశక్తిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయన్నది ఏఏఐ గుర్తించింది. విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రస్తుతం 57 విమానాలకు పైగా రోజూ దేశీయంగా నడుస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ, దేశ ఆర్థిక రాజధాని ముంబైలతో పాటు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లకు ప్రాంతీయంగా విశాఖపట్నం, కడప, తిరుపతిలకు విమాన సేవలను అందిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రలో డొమెస్టిక్ సేవలందిస్తూనే నాలుగేళ్ళలో అనూహ్య వ ద్ధిని నమోదు చేయటం విశేషం. 2014-15 ఆర్థిక సంవత్సరంలో 2.3 లక్షలమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తే 2017-18 ఆర్థిక సంవత్సరంలో 7.5లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసింది. 2018-2019 ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఇప్పటివర కు చూస్తే అర్థ సంవత్సరకాలంగా నెలకు లక్షమందికి పైగా విజయవాడ నుంచి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మిలియన్ మార్కు దాటే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

అంతర్జాతీయ యవనికపై అడుగులు

దేశీయంగా ముంబాయితో పాటు కలకత్తా, అహ్మదాబాద్, కోయంబత్తూరు, వారణాసి వంటి ప్రాంతాలకు విమాన సర్వీసులు నడపటానికి మార్గం సుగమం అవుతోంది. దీంతో మరింత వద్ధి సాధించటానికి దోహదపడుతుంది. జైపూర్‌తో పాటు ఉత్తరభారతదేశ ప్రాంతాలకు మరిన్ని విమాన సర్వీసులు నడపాలన్న డిమాండ్ల వస్తోంది. విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి భవిష్యత్తు అవసరాలను ఇవి తేటతెల్లం చేస్తున్నాయి. 2019-2020 ఆర్థిక సంవత్సరంలో విజయవాడ విమానాశ్రయం విప్లవాత్మక అడుగు వేసింది. డొమెస్టిక్ రంగంలో దుమ్ము దులుపుతున్న విజయవాడ అంతర్జాతీయ యవనికపై అడుగులు వేస్తోంది.

చరిత్ర సష్టించే అవకాశం

ఏడాది కిందట అంతర్జాతీయ హోదా అందుకుంది. అంతర్జాతీయ సర్వీసు ప్రారంభం కావటానికి కొంత సమయం పట్టినప్పటికీ, ఇప్పుడిపుడే ఈ దిశగా అడుగులు వేస్తోంది. అంతర్జాతీయంగా మరిన్ని విమానాలకు మార్గం సుగమం అవుతోంది! సింగపూర్‌కు తొలి విదేశీ సర్వీసు ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానంలో ఈ సర్వీసును ప్రవేశపెట్టగా, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి భారం పడకుండానే విజయవంతంగా ఈ సర్వీసు నడుస్తోంది. ఇదే దుబాయ్‌కు కూడా విమాన సర్వీసు ప్రారంభం అయితే విజయవాడ ఎయిర్‌పోర్టు చర్త్రి సష్టించే అవకాశం ఉంటుంది. ఇతర గల్ఫ్ దేశాలు, అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలకు కూడా విమాన సర్వీసులు నడ వటానికి అనేక అవకాశాలు ఉన్నాయి.

మౌలిక సదుపాయాలు ఏర్పాటు

రాష్ట్రంలో కష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణా రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా ప్రజలకు కూడా విజయవాడ ఎయిర్‌పోర్టు అతి దగ్గరగా ఉంటుంది. దీంతో విదేశీయానానికి ఇక్కడ నుంచి క్రేజు ఉంది. ఈ ప్రాంతాల నుంచి విదేశాలకు వెళ్ళే వారి సంఖ్య ఎక్కువుగా ఉండటం, ఎన్ఆర్ఐలు, చదువుకునే విద్యార్థులు, పర్యాటకంగా టూర్లు చేసే వారి సంఖ్య గణనీయంగా ఉండటం వల్ల కూడా విదేశీ విమానయానానికి భవిష్యత్తు ఉంటుందన్నది సుస్పష్టంగా అర్థమౌతోంది. దీనికి తగినట్టుగానే విజయవాడ విమానాశ్రయంలో మౌలిక సదుపాయాలు కూడా విస్త త మౌతున్నాయి. రూ.148 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్ ప్రస్తుత అవసరాలను తీర్చుతోంది. ఈ టెర్మినల్ కూడా ఇప్పుడు సరిపోని పరిస్తితి ఏర్పడటంతో రానున్న రెండు, మూడు సంవత్సరాలలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ల టెర్మినల్ బిల్డింగ్ చేపట్టాలని కేంద్రాన్ని కోరటం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికి సంబంధించిన ప్రతిపాదనను , ఏఏఐ ముందుంచారు. ఏఏఐ కూడా వెంటనే స్పందించింది. రూ.611 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ల టెర్మినల్ బిల్డింగ్‌కు ఇటీవల భూమి పూజ కూడా చేసుకోవటం జరిగింది. ఏరోబ్రిడ్జిలతో పాటు రాష్ట్రానికే ఐకానిక్‌గా నిలిచే విధంగా ఎయిర్‌పోర్టును అభివద్ధి చేయనున్నారు. విదేశీయానం దష్టిలో ఉంచుకుని రన్‌వే విస్తరణ పనులను కూడా రూ.160 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు.

రాష్ట్రంలోనే అతి పెద్ద రన్‌వే... బెజవాడ ఎయిర్‌పోర్టు రన్‌వే విస్తరణ పనుల వల్ల రాష్ట్రంలోనే అతిపెద్ద రన్‌వే కలిగిన ఎయిర్‌పోర్టుగా నిలువబోతోంది. ప్రస్తుతం 2286 మీటర్లుగా ఉన్న రన్‌వేను 3362 మీటర్ల మేర విస్తరిస్తున్నారు. విస్తరణ పనులు తుది దశలో ఉన్నాయి. రన్‌వే అందుబాటులోకి వస్తే.. ఎయిర్‌బస్ 747, 777 విమానాలు కూడా ల్యాండ్ల అయ్యే అవకాశాలు ఉంటాయి. నైట్ ఆపరేషన్స్ నిర్వహించుకోవటానికి కూడా అవసరం ఉంది. విమానాశ్రయం నుంచి కార్గోకు కూడా మంచి డిమాండ్ల ఉంది. ఇక్కడి ఉత్పత్తులు, ఆక్వా ఉత్పత్తులను దేశీయంగా, విదేశాలకు ఎగుమతి, దిగుమతులు చేసుకోవటానికి అనేక అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా అంతర్జాతీయగా విజయవాడ ఎయిర్‌పోర్టు భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయి. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సర్వేలో వెలుగు చూసిన అంశాల ద్వారా విజయవాడ ఎయిర్‌పోర్టుకు ఎంతో ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉంటుంది.

విశాఖ ఎంపీ రేసులో బీజేపీ

మారుతున్న పరిస్థితులే కారణమంటున్న పార్టీ వర్గాలు



(విశాఖపట్నం సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కేంద్ర మాజీ మంత్రి, విశాఖ పూర్వ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వచ్చే ఎన్నికల్లో విశాఖ నుంచి బీజేపీ తరపున పోటీ చేసే అవకాశం వున్నదని తెలుస్తోంది. పార్టీ ఆమెను ఉత్తరాంధ్ర క్లస్టర్ ఇన్‌ఛార్జిగా నియమించింది. ఆమె విశాఖపట్నంతో పాటు శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, అరకు లోయ పార్లమెంటు నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు. తరచూ విశాఖపట్నం వచ్చి ఇక్కడి నేతలతో చర్చిస్తున్నారు. మరోవైపు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కూడా అవకాశం వస్తే బీజేపీ తరవున విశాఖ ఎంపీగా పోటీ చేయాలని భావిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల కొద్దికాలంగా పార్టీ వ్యవహారాలకు దూరంగా వుంటున్న ఆయన అందుకే ఢిల్లీలో పార్టీ కోర్ కమిటీ సమావేశానికి హాజరయ్యారని విశ్లేషిస్తున్నారు. అయితే విష్ణుకుమార్‌రాజుకు తెలుగుదేశం పార్టీ నుంచి కూడా ఆఫర్ వుందని ఏ పార్టీ తరవున బరిలో దిగుతారో వేచి చూడాల్సిందేనని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

మారనున్న పరిస్థితులే కారణమా?



(విశాఖపట్నం సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ప్రధాని నరేంద్రమోదీ మళ్లీ అధికా రంలోకి రావడానికి మరికొన్ని ప్రజాకర్షక పథకాలు త్వరలోనే ప్రకటిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పది శాతం రిజర్వేషన్ ప్రకటించిన నరేంద్ర మోదీ ఫిబ్రవరిలో ప్రవే శపెట్టే బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఆదాయ పన్ను పరిమితిని రూ. 5 లక్షలకు పెంచుతారని చెబుతున్నారు. అలాగే రైతులకు, ఉద్యోగులకు ఉపయోగపడే పథకాలు ప్రకటిస్తారని, అయోధ్యలో రామమందిర నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం కూడా ఉందంటున్నారు. వీటన్నింటితో బీజేపీపై, మోదీపై ఉన్న వ్యతిరేకత పోయి, మళ్లీ మోదీయే కావాలనే వాతావరణం వస్తుందని, అందుకే అంతా ఎంపీలుగా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇవన్నీ అనుకున్నట్టు జరిగితే సిటింగ్ ఎంపీ హరిబాబు కూడా మళ్లీ పోటీగా రంగంలో వుండే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది. ఆయన ఎంపీగా సమర్థవంతమైన సేవలు అందించారని, ఎలాంటి వివాదాల జోలికి పోలేదని, అందువల్ల ఆయన్ను మరోసారి పోటీ చేయమని పార్టీ ఆదేశించినా ఆశ్చర్యపోవలసిన పనిలేదని పార్టీ వర్గాల్లో అంతర్గత ప్రచారం జరుగుతోంది. విశాఖ ఎంపీ స్థానానికి ఇంకా ఎంత మంది పోటీ పడతారనేది ముందు ముందు తెలుస్తుంది.

ఎలక్ట్రానిక్ హబ్‌గా, సిలికాన్ సిటీగా తిరుపతి

• యువతకు పెద్ద ఎత్తున లభిస్తున్న ఉపాధి
• ప్రధాన మజిలీగా ఎదిగిన శ్రీసిటీ
• ప్రత్యేకంగా ఈఎంసీ జోన్లు



(తిరుపతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నవ్యాంధ్ర ఆవిర్భావం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక విధానం ఫలితాలు చిత్తూరు జిల్లాలో ప్రతిబింబిస్తున్నాయి. యువతకు ఉపాధి రూపంలో ఆ ఫలాలు అందుతున్నాయి. ఆధ్యాత్మికధామాలుగా భాసిల్లుతున్న తిరుపతి, శ్రీకాళహస్తి పరిసరాలు నేడు ఎలక్ట్రానిక్, హార్డ్‌వేర్ పరికరాల తయారీ కేంద్రాలుగా ఎదుగుతున్నాయి. ఈ ప్రాంతం ఎలక్ట్రానిక్ హబ్‌గా, సిలికాన్ సిటీగా కొత్త రూపు సంతరించుకుంటోంది. నాలుగేళ్లలో సాధ్యమైన ఈ ప్రగతి ప్రస్థానాన్ని అవలోకనం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వ కషి తేటతెల్లం అవుతుంది.

తిరుపతి పరిసరాలను ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల కేంద్రంగా మారుస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు వాస్తవ రూపం దాలుస్తున్నాయి. ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండటంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే సెల్‌కాన్ సంస్థ భారీ ఎత్తున సెల్‌ఫోన్లను ఉత్పత్తి చేస్తుండగా, డిక్సన్ సంస్థ టీవీలు, సీసీ కెమెరాలు తయారు చేస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో అపోలో టైర్స్, ఖజారియాతోపాటు మరికొన్ని సంస్థలు భారీ మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నాయి.

ప్రత్యేకంగా ఈఎంసీ జోన్లు : రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ప్రభుత్వం రెండు ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి కేంద్రాలను (ఈఎంసీ) ఏర్పాటు చేసింది. ఈఎంసీ-1లో 122 ఎకరాలు కేటాయించింది. ఇందులో 19.28 ఎకరాల స్థలం తీసుకున్న సెల్‌కాన్.. రూ.150 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తులను ప్రారంభించింది. ఇందులో 1,500 మంది పని చేస్తున్నారు. సమీపంలోనే కార్బన్ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడితో పరిశ్రమను నెలకొల్పింది. మొత్తంగా ఈఎంసీ-1లో సుమారు రూ.960 కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలను స్థాపించడం ద్వారా 15వేల మందికి ఉపాధి లభించనుందని అంచనా. దీనికి సమీపంలోనే 514.67 ఎకరాల విస్తీర్ణంలో ఈఎంసీ-2ని విస్తరిస్తున్నారు. ఇందులో 129.35 ఎకరాల్లో సుమారు రూ.797 కోట్ల పెట్టుబడితో పది కంపెనీలు తమ యూనిట్లు ఏర్పాటు చేయనున్నాయి. తద్వారా 5,660 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. ప్రస్తుతానికి డిక్సన్ కంపెనీ రూ.150 కోట్ల పెట్టుబడితో అడుగు పెట్టింది. 900 మందికి ఉపాధినిస్తోంది. ఈ రెండు క్లస్టర్లలోనూ పనిచేస్తున్నది 80 శాతం మంది మహిళలే కావడం విశేషం.

ప్రధాన మజిలీగా ఎదిగిన శ్రీసిటీ : దేశంలో బాగా విజయవంతమైన ప్రత్యేక ఆర్థిక మండళ్ల(సెజ్)లో శ్రీసిటీ ఒకటి. ఆదిలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్న ఈ పారిశ్రామిక క్షేత్రం. నేడు దేశ, విదేశీ కంపెనీలకు నెలవై మరో ప్రపంచాన్ని తలపిస్తోంది. శ్రీసిటీ విస్తరణతో చిత్తూరు జిల్లాలోని సత్యవేడు, శ్రీకాళహస్తి, నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో పరిస్థితులు మారాయి. చెన్నై-విశాఖ పారిశ్రామిక నడవలో, శ్రీసిటీ ప్రధాన మజిలీగా ఎదిగింది. ఇక్కడ 27 దేశాలకు చెందిన 180 సంస్థలు కార్యకలాపాలు సాగిస్తుండగా, సుమారు 40 వేల మందికి ఉపాధి లభిస్తోంది. ఇసుజి, క్యాడ్గబరీ, పెప్సికో,



కోల్గేట్ పామోలివ్, కెల్లాగ్ వంటి ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు తమతమ యూనిట్లు స్థాపించాయి. యాపిల్ సహా ప్రపంచ ప్రఖ్యాత సెల్‌ఫోన్ సంస్థలకు మొబైల్ ఫోన్లు తయారు చేసి అందించే ఫాక్స్‌కాన్ కంపెనీ శ్రీసిటీలో మొబైళ్లను ఉత్పత్తి చేస్తోంది. ఈ ప్రభావం సహజంగానే పొరుగున ఉన్న శ్రీకాళహస్తి, తిరుపతికి విస్తరించింది.

పరిసరాలకు గల అనుకూలతలు : పరిశ్రమల స్థాపనకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు, భౌగోళిక అనుసంధానత, రవాణా, ఎగుమతి సదుపా యాలు. పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీటిని అందించేందుకు హంద్రీ-నీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి, సోమశిల-స్వర్ణముఖి కాలువల నిర్మాణం వేగవంతం. 150 కి.మీ. పరిధిలో తిరుపతి, చెన్నై విమానాశ్రయాలుబీ చెన్నై, కష్ణపట్నం నౌకాశ్రయాలు ఉండటం. జిల్లా అధికారులు పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక భూనిధి(ల్యాండ్ల బ్యాంకు)ని సిద్ధం చేశారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములను అధీనంలోకి తీసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 47,872 ఎకరాల ఖాళీ స్థలాలు గుర్తించగా, ఒక్క తిరుపతి డివిజన్‌లోనే 32,319 ఎకరాల భూమి ఉంది. జిల్లాలో ఇప్పటికే 6,614 ఎకరాలను ఏపీఐ ఐసీకి అప్పగించారు. తిరుపతి-చెన్నై, తిరుపతి- బెంగళూరు జాతీయ రహదారులు ఇప్పటికే ఉండగా, తాజాగా చిత్తూరు-తిరుపతి-నాయుడుపేట, నాయుడు పేట-కష్ణపట్నం పోర్టుల వరకు ఆరు వరుసల రహదారి నిర్మాణంలో ఉంది. చెన్నై-తిరుపతి-మదనపల్లె నాలుగు వరుసల రహదారి పనులు ప్రారంభించారు.

18న సత్తెనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు- స్పీకర్ కోడెల



కాకినాడ, సూర్య ప్రతినిధి : జనవరి 18 అన్న ఎన్టీఆర్ వర్థంతి సందర్భం గా ఆయనకు నివాళిగా సత్తెనపల్లి పట్టణంలో రాష్ట్రంలో పెద్దదైన ఎన్టీఆర్ విగ్రహన్ని సీఎం చంద్ర బాబునాయుడు ప్రారం భిస్తారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లా డుతూ ఆయన యుగ పురుషుడు, తెలుగుజాతి ఉన్నంతకాలం ఆయన పేరు చర్త్రిలో నిలిచిపోతుందన్నారు. ఆయన వర్థంతికి ప్రతి సంవత్సరం అన్నదానం, రక్తదానంవంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలే దేశంలో ఎక్కువ ప్రభుత్వాలు నేటికి అమలు చేయడం జరుగుతుందన్నారు. సత్తెనపల్లిలో విశాలమైన చెరువులో అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తలంపుతో ఈ ప్రాజెక్టు చేయడం జరిగిందన్నారు. గతంలో మురికి కూపంలాగా ఉన్న ఆ చెరువును మరమ్మతులు చేసి 40 అడుగుల పీఠంపై 36 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే చెరువులో ఎనిమిది అడుగుల నీటిని నింపడం జరుగుతుందన్నారు. ఆ విగ్రహం చూడడానికి విగ్రహం దగ్గర గ్యాలరీ ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. అక్కడ బోటింగ్ ఏర్పాటు చేసి పర్యాటకంగా అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు. అక్కడ చెరువు వాకింగ్ ట్రాక్ పై నిత్యం వేల మంది వాకింగ్ వస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు తారకరామా సాగర్ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. అక్కడ 7ఎకరాల విస్తీర్ణంలో పార్క్, వావిలాల ఘాట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్క్‌లో యాంపి దియేటర్, చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యాంపి దియేటర్లో సాంస్క తిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో మురికివాడలా ఉన్న ప్రాంతాన్ని ఈరోజు ఎన్టీయార్ గార్డెన్స్‌గా తీర్చిదిద్దామన్నారు. ఈ ప్రాంతం మొత్తం ఎన్టీఆర్ నివాళిగా సుందరమైన పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేశామన్నారు. గతంలో వెనుకబడిన సత్తెనపల్లి నియోజకవర్గం నేడు అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు, సీఆర్డీఏ సహకారంతో ఈ అభివద్ధి చేయడం జరిగిందన్నారు. సత్తెనపల్లి ప్రజల ఆకాంక్ష మేరకు ఈ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దీనిని జాగ్రత్తగా కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. 18న సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ విగ్రహం, పార్క్ ను ప్రారంభించనున్నారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నాలాంటి లక్షల మంది రాజకీయాల్లోకి వచ్చారన్నారు. వీటితో పాటు 35కోట్లతో కేంద్రీయ విద్యాలయ భవనాలు ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. అలాగే సత్తెనపల్లి అచ్చంపేట 90 కోట్లతో రైల్వే అండర్ బిడ్జీకి శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. కోడమోడు నుండి పేరెచర్ల వరకూ రోడ్డు పూర్తియితే సత్తెనపల్లి జీవనరేఖ మారిపోయిందన్నారు.

ఏపీలో ఆన్‌లైన్ అనుమతుల విధానం

• ఇతర రాష్ట్రాలకు ఏపీ ఆదర్శం
• ప్రజలు చెంతకే అనుమతులు
• సాంకేతిక ఇబ్బందులకు గుడ్‌బై

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కొత్త భవన నిర్మాణాలకు రాష్ట్రం అందుబాటులోకి తెచ్చిన ఆన్‌లైన్ అనుమతుల విధానం (డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్-డీపీఎంఎస్) ఆదర్శంగా నిలుస్తోంది. ఏపీలో ప్రారంభించి అమలు చేశాకే తెలంగాణ, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రవేశపెట్టాయి. రాష్ట్రంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు వచ్చాక, మొదట అనుమతులిచ్చాకే తదుపరి పరిశీలన (పోస్ట్ వెరిఫికేషన్) చేస్తున్నారు. మిగతా రాష్ట్రాల్లో దరఖాస్తు వచ్చాక పత్రాలన్నీ పరిశీలించాకే (ప్రీ వెరిఫికేషన్) అనుమతులిస్తున్నారు. ఆన్‌లైన్ విధానాన్ని రాష్ట్రంలో మొదటిసారి ప్రవేశపెట్టాక ఇందులో కొన్ని లోపాలను ఉపయోగించుకుని పట్టణ ప్రణాళిక ఉద్యోగులు సొమ్ము చేసుకోవడంతో గత ఏడాదిన్నరలో అనేక సవరణలు చేసి క్షేత్రస్థాయిలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేశారు. దీంతో ఇదే విధానాన్ని తమ రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టేందుకు కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ్‌బెంగాల్, ఉత్తర్‌ప్రదేశ్ యత్నిస్తున్నాయి. ఈ మేరకు అక్కడి పట్టణ స్థానిక సంస్థల అధికారులు తాజాగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ నుంచి వివరాలు కోరారు.

సాంకేతిక ఇబ్బందులకు గుడ్‌బై...

రాష్ట్రంలోని పురపాలక, నగరపాలక సంస్థల్లో 2016కు ముందు కొత్త భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక అధికారులు భౌతికంగా అనుమతులిచ్చే పరిస్థితి. దీనివల్ల అవినీతి పెరగడంతోపాటు సకాలంలో అనుమతులివ్వడం లేదన్న ఫిర్యాదులపై పురపాలక, పట్టణాభివద్ధిశాఖ ఆధునిక సాంకేతికతను అనుసంధానించి ఆన్‌లైన్ అనుమతుల విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రారంభంలో సాంకేతికంగా ఎదురైన పలు ఇబ్బందులను సవరించడంతో దేశంలోనే ఉత్తమ విధానంగా గుర్తింపు పొందింది. ఈ పద్ధతి అమలులోకి వచ్చాక కొత్త నిర్మాణాలకు అనుమతులు తీసుకునే వారి సంఖ్య, పట్టణ స్థానిక సంస్థల ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది.


ప్రజలు చెంతకే అనుమతులు...

భవన నిర్మాణాలకు ఆన్‌లైన్ అనుమతులపై ప్రజల్లో చక్కటి స్పందనతోపాటు సంత ప్తి స్థాయి కూడా గణనీయంగా పెరిగింది. ఇళ్లు, కార్యాలయాల నుంచే అత్యధికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నారు. దేశంలోనే మంచి విధానం కింద గుర్తింపు లభించడంతో అనేక రాష్ట్రాలు మన దగ్గర అమలవుతున్న తీరును పరిశీలిస్తున్నాయి. తప్పుడు దస్తావేజులు పెట్టి అనుమతులు తీసుకుంటే రద్దు చేయడంతోపాటు తదుపరి చర్యలు తీసుకుంటాం. ఇలాంటి సంఖ్య తక్కువగానే ఉంటోందని పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకుడు, వి.రాముడు అన్నారు.



15 రోజుల్లోనే..


కొత్త నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులొచ్చాక వెంటనే అనుమతులిచ్చేలా ఏర్పాట్లు చేశారు. వీటిలో గతంలోలా ప్రాథమిక దశలో అధికారులు, ఉద్యోగుల జోక్యాన్ని పూర్తిగా నిరోధించారు. తదుపరి పరిశీలన (పోస్ట్ వెరిఫికేషన్) కోసం



సంబంధిత అధికారులకు ఆన్‌లైన్‌లో సమాచారం వెళ్లాక 15 రోజుల్లో విధిగా పూర్తి చేయాలి. దస్త్రాలన్నీ సక్రమంగా ఉన్నాయనుకుంటే అదే విషయాన్ని ఉన్నతాధికారులకు మళ్లీ ఆన్‌లైన్‌లో తెలపాలి.

తప్పుడు దస్తావేజులు పెట్టినా, నిర్మాణ స్థలంపై కోర్టు కేసులు ఉన్నా, ప్రభుత్వ స్థలం కలిసి ఉన్నట్లు గమనించినా ప్లాను రద్దు కోసం సిఫార్సు చేయాలి. 15 రోజుల గడువు దాటితే ఎవరి ప్రమేయం లేకుండానే పోస్ట్ వెరిఫికేషన్ పూర్తయినట్లుగా పరిగణించే ఏర్పాట్లు చేశారు. గడువులోగా తదుపరి పరిశీలన ఎందుకు పూర్తి చేయలేదో ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయి అధికారులు సంజాయిషీ ఇచ్చుకోవాలి.

సంక్షేమ నిధి కింద భారీగా సాయం



విజయవాడ : తెలుగు రాష్ట్రాల్లో గత రెండేళ్లలో 3,031 మంది టీడీపీ సభ్యుల కుటుంబాలను పార్టీ బీమా ఆదుకుంది. ప్రమాదాల్లో చనిపోయిన వారిలో నవ్యాంధ్రలో 2610 కుటుంబాలకు రూ.60 కోట్ల వరకూ సాయం అందింది. ప్రమాదాల్లో గాయపడిన వారికి రాష్ట్రంలో 63 మందికి, తెలంగాణలో 26 మందికి సుమారు రూ.50 లక్షల వరకూ సాయం అందజేశారు. దీనికి సమాంతరంగా పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధిని కూడా లోకేశ్ ప్రారంభించారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో 2 వేల మందికి సుమారుగా రూ.8 కోట్లు అందజేశారు. కార్యకర్తల పిల్లల పెళ్లి సందర్భంగా తెలుగురాష్ట్రాల్లో 365 నూతన జంటలకు పట్టు వస్త్రాలు, కానుకలు ఇచ్చారు.

ఎన్నికల ప్రచారానికి భారీ బడ్జెట్


(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) నాలుగున్నరేళ్లపాటు ఈవెంట్లు, సదస్సులు, దీక్షల పేరుతో లెక్కాప్రం లేకుండా కోట్ల రూపాయలను ఇష్టారాజ్యంగా వ్యయంచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం. తాజాగా ఎన్నికల ప్రచారానికి భారీగానే ప్రణాళికను సిద్ధంచేసింది. ఇందులో భాగంగా రూ.582 కోట్ల అదనవు బడ్జెట్‌కు సమాచార శాఖ ప్రతిపాదించింది. ముఖ్యమంత్రి సూచనతోనే సమాచార శాఖ ఈ ఏడాది మార్చిలోగా ఔట్‌డోర్, ఇన్‌డోర్ పేరుతో ప్రచారానికి ఏకంగా రూ.482 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధంచేసింది. ఇప్పటికే ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రచారం కోసం కేటాయించిన రూ.121.72 కోట్లను ఖర్చు చేసేశామని.. బకాయిల కోసం రూ.100 కోట్లతో పాటు మార్చి నెలాఖరు వరకు ప్రచార నిమిత్తం రూ.482 కోట్లతో కలిపి మొత్తం రూ.582 కోట్లను అదనంగా కేటాయించాల్సిందిగా ఆర్థిక శాఖకు సమాచార శాఖ ప్రతిపాదనలు పంపించింది. వీటిని పరిశీలించిన ఆర్థిక శాఖ ఆశ్చర్యానికి గురైంది. ఎన్నికల ముందు ప్రచారం కోసం ఇంత పెద్దఎత్తున వ్యయం చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఎన్నికల ముందు ప్రజాధనాన్ని ఇంత పెద్ద మొత్తంలో వినియోగించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. అలాగే, ప్రస్తుత పరిస్థితుల్లో అదనవు బడ్జెట్ ఇవ్వడం సాధ్యంకాదని స్పష్టంచేసింది. దీంతో నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారు. సమాచార శాఖ పంపిన ప్రతిపాదనలను ఆమోదించడంతో పాటు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. ముఖ్యమంత్రే ఒత్తిడి చేయడంతో ఆర్థిక శాఖ చేసేదేమీలేక ప్రతిపాదనల్లో సగం మొత్తాన్ని తగ్గించాల్సిందిగా సమాచార శాఖకు సూచించింది.



కామేధపల్లిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

● చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు ● కష్టకాలంలోనూ నవ్యాంధ్ర ప్రగతి పథం ● బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట ● నదుల అనుసంధానంతో చరిత్ర తిరగరాసిన చంద్రబాబు ● నాణ్యమైన విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ● కామేపల్లిలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు ● సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు ● గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు ● గంటా శ్రీనివాసరావు, శిద్ధా రాఘవరావు, దామచర్ల, స్వామి

కొండేపి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గంటా మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని దేశంలో ఎక్కడా లేని విధంగా 111 రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని సంవత్సరానికి రూ 65 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేస్తుమన్నామని తెలిపారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ పన్నులు అదనంగా పెంచలేదని, సంక్షేమ కార్యక్రమాలు నిలుపుదల చేయలేదని ఆయన అన్నారు. కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని సిసి రోడ్లు, కాలవులు, డ్రైన్ల వ్యవస్థ, అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటి హాల్స్, హాస్పటిల్స్, వంటివి చేపట్టామన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం చంద్రన్న భీమా, చంద్రన్న పెళ్లికానుక, సామాజిక భద్రత, పింఛన్లు అందిస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్ అనే మహత్తర కార్యక్రమం చేపట్టి పేద ప్రజల ఆకలి తీరుస్తున్నారని తెలిపారు. ప్రతీ వర్గానికి ప్రభుత్వం నుంచి ఏదొక సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న తోఫా, చంద్రన్న క్రిస్మస్‌కానుకలు అందజేస్తున్నట్లు తెలియజేశారు.



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామ నూటికి నూరు శాతం అమలు చేసిందన్నారు. చెప్పిన కార్యక్రమాలతో పాటు చెప్పని కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు పాద యాత్రలో అన్నీ రకాల వర్గాల ప్రజలను కలిసి వాళ్ల కష్ట నష్టాలు స్వయంగా తెలుసుకొని ప్రతీ పేద వాడి గుండె చప్పుడులను ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారని మంత్రి తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర విభజన చేశారని, హేతుబద్ధంగా విభజన జరగలేదని ఆదాయ వనరులు గల ప్రాంతాన్ని తెలంగాణకు అప్పులు ఆంధ్రప్రదేశ్‌కు వర్తింప జేశామన్నారు. వనరులు గల ప్రాంతానిన తెలంగాణకు అప్పులు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారన్నారు. రూ 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అపార అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేసినట్లు వివరించారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫి చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ఆహర్నిశలు కృషి చేనన్నారని, దేశంలోని మిగిలిన రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ను రోల్ మోడల్‌గా అనుసరిస్తున్నాయన్నారు. నదుల అనుసంధానం చేపట్టారని, పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి వంటిదని, ఇప్పటికీ 70 శాతం పనులు పూర్తి అయ్యాయని మంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొని రావడం జరిగిందని, నాణ్యమైన విద్యా అందిస్తున్నామని ఏటా రూ 25 వేల కోట్లు విద్యపై ఖర్చు పెడ్తున్నామన్నారు.

శాసన సభ్యులు, ప్రజల విజప్తి మేర పశువుల హాస్పటిల్ భవన నిర్మాణంతో పాటు డాక్టర్ నియామకం, చెరువు కట్ట బలోపేతంకు అవసరమైన నిధులు మంజూరుకు తన వంతు సహాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జిల్లాకు త్రిపుల్ ఐటి తీసుకొని రావడం జరిగిందని, అదే విధంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు యూనివర్శిటీకి శంఖుస్థాపన చేసుకున్నామన్నారు. బిట్రగుంట, సిఎస్‌పురం కెజిబివి ఇంటర్ అప్‌గ్రెడేషన్‌కు కోటి 50 లక్షలు నిధులు మంజూరు, పామూరు జూనియర్ కళాశాలు కోటి 25 లోలు నిధులు మంజూరు చేశామన్నారు. కామేపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రూ 568 లక్షల అంచనా విలువతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మంజూరు చేయించడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో రాష్ట్రం మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుత భావితరాలు సంస్కృతి, సాంప్రదయాలు మరిచి పోకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలన్న ఆలోచనలతో వేయి రూపాయలు గల సామాజిక భద్రత పింఛన్లు రెట్టింపు చేస్తూ రూ 2 వేలుకు ప్రభుత్వం పెంచిందన్నారు. కొండేపి శాసన సభ్యులు డా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. కామేపల్లి గ్రామానికి అవసరమైన అవసాన్నింటిని రాష్ట్రా మానవ వనరుల శాఖామంత్రి తీరుస్తున్నారని గుర్తు చేశారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు గ్రామంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలుగా తీర్చిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ క్లాసులు, ప్రహరి గోడల నిర్మాణాలు చేపట్టారన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా బడి బయట గల పిల్లలందరిని బడలో చేర్పించే కార్యక్రమం చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముందుగా కామేపల్లి గ్రామంలో రూ 5 కోట్ల 68 లక్షల అంచనా విలువతో చేపట్టిన భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థకు, హై బ్రిడ్ యాన్యూటి ప్యాకేజి నం 4 పథకం ద్వారా ప్రకాశం జిల్లాలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలులు, కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాలు, భవిత పాఠశాలకు అదనపు తరగతి గదులు, మౌలిక వసతులు, రూ 31,680 అంచనా విలువలతో చేపట్టి పనులకు, కామేపల్లి జెడ్పీ హై స్కూల్ బాలికల వసతి గృహం రూ 194.21 లక్షల అంచనా విలువతో నిర్మాణానికి రాష్ట్ర మంత్రి గంటా చేతుల మీదగా శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా కామేపల్లి గ్రామంలో రూ ఒక కోటి 64 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులు, మౌళిక వసతుల అభివృద్ధి పనులు అదే విధంగా వర్చువల్ క్లాస్ రూంను మంత్రి గంటా ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో మంత్రి శిద్ధా రాఘవరావు, కొండేపి ఎమ్మెల్యే స్వామి, దామచర్ల, అటవీ శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ డా దివి శివరాం, గ్రంథాలయ ఛైర్మన్ సంస్థ వైవి సుబ్బారావు, దామచర్ల సత్య, ఆర్డీడి శ్రీనివాసరావు, డిఈవో సుబ్బారావు, ఎస్ఎస్ఏ పివో వెంకటేశ్వరరావు, ఈదర వెంకట్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో సంక్రాంతి సంబరాలు కార్యక్రమాలు వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు మంత్రి చేతుల మీదగా బహుమతులు, జా పికలు అందజేశారు. కార్యక్రమంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.రాష్ట్ర మంత్రి గంటా, రాష్ట్ర అటవీ శాఖామంత్రి శిద్ధా రాఘవరావులను గజ మాల, శాలువ,



జా పికలతో అధికారులను సత్కరించారు.

కార్యక్రమంలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. విద్యార్థి, విద్యార్థులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ తో చేతులు కలిపి ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని జగన్ దెబ్బతీశారు - కలిశెట్టి అప్పలనాయుడు,



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృాఎద్ధి కమిటీ సభ్యులు. ఆంధ్ర సంస్కృాఎతిని, సంప్రదాయాలను అత్యంత నీచంగా కించపంచిన టీఆర్ఎస్ తో వైకాపా పొత్తుతో అయిదు కోట్ల ఆంధ్రుల్ని కించపరచడమే. అయిదు కోట్ల ఆంధ్రుల మనోభావాల ను, హక్కులను ప్రతి క్షణం కాలరాసే టీఆర్ఎస్ తో వైకాపా పొత్తుపై తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృాఎద్ధి కమటీ సభ్యులు కలిశెట్టి ఘాటుగా స్పందించారు. ఉద్యమ సమయంలోనే కాకుండా గత నాలుగేళ్లలో ప్రతి అంశంలో ఆంధ్ర ప్రజల్ని మానసికంగా అవమానించిన కేసీఆర్ తో ఇన్నాళ్లూ చీకటి పొత్తులు సాగిస్తోన్న వైకాపా గుట్టు నేటితో రట్టైందని అన్నారు. పోలవరాన్ని అడ్డుకునేందుకు గ్రీన్ ట్రిబ్యునల్ లో టీఆర్ఎస్ కేసు వేసిన విషయం నిజం కాదా అని నిలదీశారు. ప్రత్యేక హోదా ఆంధ్రకు ఇస్తే అడ్డుకుంటాం అని హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు మరచిపోయారా అని జగన్ ను ప్రశ్నించారు. అడుగడుగునా ఆంధ్ర ప్రయోజనాలను హరించే వారితో జతకట్టడం అంటే ఆంధ్రుల్ని అవమానించడమే అని అన్నారు. గతంలో తెలుగు తల్లిని అవమానించిన ఘటన మీకు గుర్తులేదా అని జగన్ ను ప్రశ్నించారు. అయిదు కోట్ల ప్రజల మనోభావాలను కించపరిచేలా ప్రవర్తించిన వైకాపా మరియు జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రాంత ప్రజల సంస్కృాఎతిని, బాషను పదే పదే అవమాన పరచిన వ్యక్తులతో అధికారం కోసం జట్టుకట్టడం అత్యంత నీచమని చెప్పారు.

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మోదీ డైరెక్షన్ లోనే కేసీఆర్, జగన్ నడుస్తున్నారనప్పుడు అపహాస్యం చేసిన మీరు ఇప్పుడు ఏం చెబుతారని కలిశెట్టి ప్రశ్నించారు. మోదీ, జగన్, కేసీఆర్ లు మోడీలు కలసి ఆంధ్ర ప్రదేశ్ లో పూర్తి స్థాయి కుట్ర రాజకీయాలకు తెరతీశారని చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ అభివృాఎద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన కీలక సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

టీడీపీ సభ్యత్వ నమోదులో చరిత్ర


అమరావతి, సూర్య బ్యూరో : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పాత రికార్డులను తిరగరాస్తోంది. నవ్యాంధ్రలో ఇప్పటికి 65 లక్షలు దాటింది. అసెంబ్లీ ఎన్నికల దష్ట్యా తెలంగాణలో ఇంకా దీనిని ప్రారంభించలేదు. రెండేళ్ల క్రితం జరిగిన సభ్యత్వ నమోదులో నవ్యాంధ్రలో 64.42 లక్షల మంది చేరారు. ఈసారి ఇప్పటికే వారి సంఖ్య 65.29 లక్షలకు చేరింది. ఈ నెలాఖరు వరకూ ఈ కార్యక్రమం నడుస్తుంది. గత ఏడాది నవంబరు నుంచి కొనసాగుతోంది. తొలి సభ్యత్వాన్ని పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు తీసుకున్నారు. ఇప్పటివరకూ జరిగిన నమోదులో గుంటూరు, క ష్ణా, పశ్చిమ గోదావరి, చిత్తూరు, తూర్పు గోదావరి జిల్లాలు తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చూస్తే పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మల రామానాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకొల్లు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. చంద్రబాబు నియోజకవర్గం కుప్పం రెండో స్థానంలో ఉంది. తర్వాతి మూడు స్థానాల్లో ఉదయగిరి, ఆత్మకూరు, మైలవరం ఉన్నాయి. మైలవరానికి మంత్రి దేవినేని ఉమ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తిగా ఆన్‌లైన్ చేశారు. ట్యాబ్‌ల ద్వారా దీనిని నిర్వహిస్తున్నారు. శిక్షణ పొందిన ఆపరేటర్లను ప్రతి మండలం లేదా పట్టణానికి పంపి వారి ద్వారా సభ్యత్వ నమోదు చేయిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన కంట్రోల్ రూం దీనిని పర్యవేక్షిస్తోంది. సభ్యత్వ నమోదు రుసుం రూ.100 చెల్లించి సభ్యులుగా చేరిన వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. ఇప్పటికి ఆ పార్టీ ఖజానాకు సభ్యత్వ రుసుం రూపేణా రూ.65 కోట్లు చేరాయి. చురుగ్గా పాల్గొంటున్న పార్టీ నేతలు, కార్యకర్తలకు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు.

5.29 లక్షల ఇళ్లు...! ఇంధన సామర్థ్య నిలయాలు! - ప్రభుత్వ లక్ష్యం

● తొలి దశలో 75వేల యూనిట్లలో లబ్ధిదారులకు స్టార్ రేటెడ్గ ఉపకరణాలు ● 'ఎన్టీఆర్ నగర్స్' విప్లవాత్మక గృహ నిర్మాణ పథకం ● ఏపీటిడ్కో ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణం ● ఎన్టీఆర్ నగర్స్ దేశానికే ఆదర్శంగా నిలవాలి ● గేటెడ్గ కమ్యూనిటీలతో సమానంగా సదుపాయాలుండాలి ● పేదలకు పక్కా ఇళ్లలో స్టార్ రేటెడ్ గృహోపకరణాలు ● దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలోనే అందజేయనున్నాం ● ఎన్టీఆర్ నగర్‌లో బలహీన వర్గాలకు సొంతింటి కల సాకారం ● ఇంధన సామర్థ్య ఫలాలు సామాన్యులకు అందాలి ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం ● ఎన్టీఆర్ నగర్ పథకానికి రూ.176 కోట్లతో 511 ఎకరాల కొనుగోలు: మంత్రి నారాయణ

విజయవాడ, సూర్య బ్యూరో : 'ఎన్టీఆర్ నగర్స్' పథకం దేశంలోనే విప్లవాత్మకమైందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. బలహీన వర్గాల కోసం చేపట్టిన ఈ గహ నిర్మాణ పథకం దేశంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. ఈ పథకం కింద ఇళ్ల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గేటెడ్గ కమ్యూనిటీ గ హ నిర్మాణ పథకాలతో సమానంగా ఎన్టీఆర్ నగర్స్ గ హ నిర్మాణ పథకాల్లో సమస్త సదుపాయాలు కల్పించాలని, ఇందుకోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ అండ్గ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్గ (ఏపీటిడ్కో) ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా ఈ గహ నిర్మాణ పథకాల్లో ఇంధన సామర్థ్య కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. ప్రభుత్వం నిర్మించే ఈ పక్కా ఇళ్లలో ఇంధన సామర్థ్య స్టార్ రేటెడ్గ గహోపకరణాలు అందజేయనున్నామన్నారు. 9వాట్స్ ఎల్ఈడీ బల్బులు, 20 వాట్స్ ఎల్ఈడీ ట్యూబ్ లైట్లు, 50 వాట్స్ ఇంధన సామర్థ్య ఫ్యాన్లు, వీధుల్లో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయనున్నారు. రూ.30 కోట్ల వ్యయ అంచనాతో ఈ ఉపకరణాలను లబ్ధిదారులకు అందజేయాలని నిర్ణయించారని.. ఇది దేశంలోనే తొలిసారి అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యల వల్ల పేదలకు నెలవారీ కరెంటు బిల్లు తగ్గుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన సామర్థ్య అభివ ద్ధి సంస్థ(ఏపీసీడ్కో) ఆధ్వర్యంలో ప్రస్తుతం ప్రాథమికంగా 75వేల యూనిట్లలో లబ్ధిదారులకు స్టార్ రేటెడ్గ ఉపకరణాలను అందజేయనున్నారు. ఈ చర్యల వల్ల ఏటా 54.5 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్ ఆదాతో, రూ.32 కోట్ల వరకు పొదుపు చేయొచ్చని అంచనా. ఎన్టీఆర్ నగర్ కింద ఈ పథకాన్ని దశలవారీగా 5 లక్షల యూనిట్లకు విస్తరించనున్నారు. ఎన్టీఆర్ నగర్స్ దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు





ద్వారా రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం విస్త తంగా లబ్ధి పొందాలి. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. అదే నా ఏకైక లక్ష్యం. ఎన్టీఆర్ నగర్స్ పథకానికి వేల కోట్ల విలువైన భూమిని ఉచితంగా ఇవ్వడంతో పాటు సబ్సిడీ, మౌలిక స ద ు పా య ా ల క ు ప్రభుత్వం రూ.13,035 కోట్లు అందజేయనుంది. ఈ పథకం కింద

పురపాలక, ఇంధన శాఖ అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్సులో ధీమా వ్యక్తం చేశారు. "పేదల కోసం నిర్మిస్తున్న ఈ ఇళ్లు ధనికుల ఇళ్లతో సమానంగా ఉండాలి. గేటెడ్గ కమ్యూనిటీల్లో ఉండే కనీస సదుపాయాలన్నీ తప్పనిసరిగా కల్పించాలి. అలాంటి ఇళ్లలో నివసిస్తున్నందుకు ప్రజలు సంతోషంగా ఉండాలి. గర్వపడాలి" అని సీఎం చెప్పారు. అన్ని సౌకర్యాలతో సొంత ఇంటిని సమకూర్చుకోవాలన్నది ప్రజల కల మ్రామే కాదని, వారికది సెంటిమెంట్ అని చెప్పిన సీఎం, ఎన్టీఆర్ నగర్‌లో అంతర్గత రహదారులు, విద్యుత్తు, నీటి సరఫరా, మురుగు కాల్వలు, ఆస్పులు, పాఠశాలలు, పచ్చదనం వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ప్రధానంగా దష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంధన సంరక్షణ, సామర్థ్యం, నీటి సంరక్షణపైనా దష్టి పెట్టాలన్నారు. పట్టణాలు, పల్లెల్లో ప్రతి పేదవాడికి సొంత ఇంటిని అందజేయాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఎన్టీఆర్ నగర్స్ పథకాన్ని ప్రారంభించిందని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం కోసం పథకాలు చేపట్టడంలో నేనెన్నడూ వెనకాడను. సంక్షేమ పథకాల ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.4-5 లక్షలు ఖర్చు చేస్తోంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గహ నిర్మాణ పథకాల్లో ఇంధన సామర్థ్య కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేస్తున్నారంటూ పురపాలకశాఖ, ఏపీటిడ్కోలను ముఖ్యమంత్రి అభినందించారు. రాష్ట్రంలోని ప్రతి ఇల్లు, సంస్థలు ఇంధన సామర్థ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. "దేశంలోనే తొలిసారిగా పేదల ఇళ్లకు ఇంధన సామర్థ్య ఉపకరణాలు అందజేయనుండడం నాకెంతో సంతోషంగా ఉంది. ఇంధన సామర్థ్య ఫలాలు సామాన్య ప్రజలకూ అందాలన్న నా ఆకాంక్ష ఈ చర్యలతో నెరవేరుతుంది. దేశంలోనే ఇది ఉత్తమ ఇంధన సామర్థ్య కార్యక్రమం. దీనివల్ల సామాన్యులకు ప్రయోజనంతో పాటు ఆర్థిక, పర్యావరణ లబ్ధి కూడా చేకూరుతుంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంధన సామర్థ్యంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే చర్త్రి సష్టించిందన్నారు. ఇంధన సామర్థ్య సన్నద్ధత సూచీలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని సీఎం చెప్పారు. ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలు సన్నద్ధతలో నెంబర్ 1గా ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు ప్రకటించిందని తెలిపారు. ఎల్ఈడీ వీధి లైట్ల ఏర్పాటులో జాతీయ రికార్డు సష్టించామన్నారు. కోటి కుటుంబాలకు 2 కోట్ల ఎల్ఈడీ బల్బులు అందించి మరో జాతీయ రికార్డు సష్టించినట్లు వివరించారు. రాష్ట్రంలోని 101 పురపాలికల్లో పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ పథకం కింద 5.29 లక్షల ఇళ్లు మంజూరైనట్లు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఈ పథకం కింద 511 ఎకరాల భూమి కొనుగోలుకు ప్రభుత్వం రూ.176 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. గహనిర్మాణ పథకంలో 5స్టార్ రేటెడ్గ ఫ్యాన్లు, ఎల్ఈడీ ట్యూబ్ లైట్లు, బల్బులను ఏర్పాటు చేయుటకు ప్రాజెక్ట్ మానిటరింగ్ కన్సల్టెన్సీ బాధ్యత తీసుకొనుటకు సంసిద్ధంగా ఉన్న ఏపీసీడ్కోకు, ఇంధన సామర్థ్య ఉపకరణాలను అందజేసేందుకు ఈఈఎస్ఎల్ అంగీకరించిందని, ఈ స్కీం లో ఇంధన పొదుపు కార్యక్రమాలు చురుకుగా కొనసాగిస్తామని పురపాలక, పట్టణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల్ వలవెన్ చెప్పారు. కోర్టు భవనాలు, పాఠశాల విద్యాశాఖ, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ ఎల్ఈడీ ప్రాజెక్టు వంటి ఇంధన సామర్థ్య(ఈఈ) కార్యక్రమాలలో ప్రాజెక్ట్ మానిటరింగ్ కన్సల్టెన్సీ బాధ్యతను చేపట్టిన ఏపీసీడ్కో ఇక ఎన్టీఆర్ నగర్ పథకంలోనూ ఈఈ కార్యక్రమాలలో పాలు పంచుకుంటుందని ఇంధన శాఖ, ఐ అండ్గ ఐ, సీఆర్డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్సులో పురపాలక మంత్రి పి.నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠా, సీఎం ప్రత్యేక కార్యదర్శి సతీశ్ చంద్ర, సీఎం ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, సీఎం కార్యదర్శి ఎం.గిరిజాశంకర్, సీఎం అదనవు కార్యదర్శి వి.రాజమౌళి, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి, ఏపీ ట్రాన్స్కో సీఎండీ కె.విజయానంద్, విద్యుత్ శాఖ సలహాదారు కె.రంగనాథం, ఏపీటీఐడీసీవో ఎండీ బి.ఎం.దివాన్ మైదీన్, పురపాలక శాఖ ఆర్థిక సలహాదారు జగదీశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం గిరిసేవ కేంద్రాల ఏర్పాటు

తొలి దశలో 300 కేంద్రాలు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఐటీడీఏల పరిధిలోని 300 గ్రామ పంచాయతీల్లో 'గిరిసేవ' కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం 1098 ఏర్పాటు చేయాలని నిర్ణయించగా తొలిదశలో భాగంగా వీటిని ఏర్పాటు చేసేందుకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మారుమూల ప్రాంతాల్లోని గిరిజన ఆవాసాల వద్దకు డిజిటల్ సేవల్ని తీసుకెళ్లడమే గిరిసేవ కేంద్రాల ఏర్పాటు వెనుక ఉద్దేశం. ఒక్కో కేంద్రాన్ని రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తారు. వీటి నిర్మాణం, పురోగతి, పర్యవేక్షణ కోసం సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. జిల్లా కమిటీకి కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. గిరిసేవ కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.90 కోట్లను కేటాయించింది.

గిరిసేవ కేంద్రాలు అందించే సేవలు : మీ సేవ తరహాలో అన్ని ధ్రువీకరణపత్రాలు తీసుకునే వెసులుబాటు. ఆధార్ అనుబంధ సేవలు. టెలీ మెడిసిన్ సేవలు. అందుబాటులో అన్ని ప్రభుత్వ పథకాల వివరాలు. మైక్రో ఏటీఎం కేంద్రాలు. వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ఉన్న గది. ప్రజా సాధికార సర్వే నమోదు కేంద్రం. స్వయం సహాయక బందాల చేయూత.

హోదాపై ఎందుకు ప్రకటన చేయించరు - సీఎం చంద్రబాబు

చిత్తూరు, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు ఒక్క టీడీపీకే ఉందని, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే పార్టీలన్నీ కలిసిరావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. వైసీపీతో కలిసి టీఆర్ఎస్ ఇక్కడ పోటీ చేయొచ్చు కదా అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా, పోలవరానికి ఎందుకు అడ్డంపడ్డారని ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై వైసీపీ ఎందుకు మాట్లాడదని మండిపడ్డారు. రాష్ట్రానికి న్యాయం జరగాలంటే మోదీ ప్రభుత్వం పోవాలని చంద్రబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్‌తో కలిసి ప్రత్యేక హోదా తెస్తానని జగన్ చెబుతున్నారని, టీఆర్ఎస్, జగన్, మోదీ అంతా ఒకటే కదా. హోదాపై ఎందుకు ప్రకటన చేయించరని చంద్రబాబు ప్రశ్నించారు.

రైతులతోనే హెరిటేజ్ అభివృద్ధి




చిత్తూరు: చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం కాశిపెంట్ల గ్రామంలోని హెరిటేజ్ డెయిరీ ప్లాంట్‌లో నిర్వహిం చిన సంక్రాంతి సంబరాల్లో భువనేశ్వరితో కలసి సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్‌ను స్థాపించిన తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. పాతికేళ్లలో ఈ స్థాయికి ఎదగడం వెనుక తన సతీమణి భువనేశ్వరి నిరంతర కషి ఉందంటూ ఆమెను అభినందించారు. కంపెనీ ఎదుగుదలకు రైతులే దోహదపడ్డారని చెప్పారు. ఎడ్ల బండిపై తాతా మనవడు క్షణం తీరిక లేకుండా గడిపే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వగ్రామం నారావారి పల్లెలో సంక్రాంతిని కుటుంబసభ్యులతో కలిసి జరుపుకున్నారు. ఉదయం పూజలు, ఆ తర్వాత గ్రామస్తుల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన తర్వాత కాసేపు మనవడు దేవాన్ష్‌తో కలిసి సందడి చేశారు. తాతా, మనవడు ఇద్దరూ కలిసి ఎడ్లబండి ఎక్కారు. ముఖ్యమంత్రి అయ్యాక క్షణం తీరిక లేకుండా చంద్రబాబు గడుపుతున్నారు. ఒక్కోసారి కుటుంబసభ్యులతో సరదాగా గడిపే అవకాశం కూడా లేకుండాపోతోందని ఆయన పలు సందర్భాల్లో చెబుతూ వచ్చారు. ఇప్పుడు చాలా రోజుల తర్వాత కాస్త తీరిక దొరకడంతో మనవడుతో చంద్రబాబు ఎడ్లబండిపై నారావారిపల్లెలో షికారు చేశారు. తాత నిలబడి బండినడువుతుంటే, మనవడు కూర్చోని హల్ చల్ చేశాడు. మనవడు ఉత్సాహాన్ని చూసి తాత కూడా సంబరపడ్డారు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని కూడా మరిచిపోయి ఎంజాయ్ చేశారు.

ముగ్గురు మోడీల జగన్నాటకం నేడు బట్టబయలైంది


మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ మేజర్ న్యూస్ :- నాలుగు సంవత్సరాలుగా చీకట్లో సాగుతున్న ముగ్గురు మోడీల జగన్నాటకం నేడు బట్టబయలైందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు బుధవారం విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయంలో మంత్రి ఉమా మీడియాతో మాట్లాడుతూ జగన్ తీరుపై ధ్వజమెత్తారు ఏపీ ప్రజలను తిట్టిన కేసీఆర్ తో కలవడానికి జగన్ కు సిగ్గుండాలని అది ఫెడరల్ ఫ్రంట్ కాదు మోడీ ఫ్రంట్ అని ముగ్గురు మోడీల జగన్ నాటకమని మంత్రి దేవినేని జగన్ పై ధ్వజమెత్తారు కెసిఆర్ తో కుమ్మక్కై జగన్ తెలంగాణలో జెండా ఎత్తేశారని రాజకీయాల్లో రంకూ బొంకూ దాగవని నాలుగేళ్లుగా జగన్ చేస్తున్న చీకటి రాజకీయాలు నేడు బట్టబయలైనాయని మంత్రి దేవినేని అన్నారు. కెసిఆర్ దూషణలు ఏపి ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని హైదరాబాదులో ఏపీ వారు కిరాయిదారులే అని కెసిఆర్ అన్నారని,ఏపీ బ్రాహ్మణులకు మంత్రాలు రావని,లంకలో పుట్టిన వాళ్లంతా రాక్షసులే అని కేసీఆర్ అనలేదా అని మంత్రి దేవినేని ప్రశ్నించారు తెలుగు తల్లి అంటే దెయ్యమని కేసీఆర్ దూషించారని ఏపీ ప్రజలను తిట్టిన కేసీఆర్ తో కలవడానికి జగన్ కు సిగ్గు ఉండాలని చంద్రబాబుపై కక్షతో కేసిఆర్ నీచ రాజకీయాలు చేస్తున్నారని జగన్ అడ్డుపెట్టుకొని ఏపీ పై పెత్తనం చేయాలని కేసీఆర్ కుట్ర పన్నారని మంత్రి దేవినేని ఆగ్రహం వ్యక్తం చేశారు పోలవరాన్ని అడ్డుకునేందుకు ఒరిస్సా ప్రభుత్వంతో కెసిఆర్ చేతులు కలిపారని సుప్రీంకోర్టులో ఎన్జీటిలో కేసులు వేయించారని ఆస్తులు విభజనపై పేచీలు పెడుతూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టిన కెసిఆర్ జగన్ పక్షాన చేరి పండగ రోజు కుట్రలు చేశారని మంత్రి అన్నారు 42 ఎంపీ స్థానాలు ఉన్న రాష్ట్రాన్ని విడగొట్టిన కేసీఆర్ తో కలిసి జగన్ సంఖ్యా బలం గురించి మాట్లాడు తున్నారని ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వాళ్ళకే వైసీపీ సీటు అని 20 కోట్లు ఇస్తే రజినీలు అభ్యర్థులవుతారని,33 కోట్లు ఇస్తే రమేష్ లు పోయి కృాఎష్ణ ప్రసాద్ లు వస్తారని ఎద్దేవా చేశారు. దమ్ము గా ధైర్యంగా రాజకీయం చేస్తూ సంక్షేమ పథకాలతో ప్రజల ముందుకు వెళ్తున్నామని ఒకవైపు అభివృాఎద్ధి మరోవైపు సంక్షేమంతో ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకుపోతుందని చంద్రబాబు నాయుడు పెన్షన్లు పెంచితే మాకు ముందే సంక్రాంతి వచ్చిందని ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి 72 గంటల నుంచి జగన్ కు నిద్ర పట్టడం లేదని నిద్రలేమితో నేడు ఆంధ్రప్రదేశ్ బయట ఆంధ్ర ప్రదేశ్ పై పండగపూట కుట్ర రాజకీయాలకు తెరలేపారని మంత్రి దేవినేని అన్నారు ఎవరు సంక్షేమం చేస్తున్నారో ఎవరు కుట్రలు చేస్తున్నారో ప్రజలకు తెలుసని ఆంధ్ర ప్రజల సత్తా ఏంటో తెలుగువారి పౌరుషం ఏంటో 2019



ఎన్నికల్లో కెసిఆర్ కు జగన్ కు చూపిస్తామని తగిన గుణపాఠం వారికి చెబుతామని తెలుగుదేశం సత్తా ఏంటో జగన్ కు కెసిఆర్ కు రుచి చూపిస్తామని మంత్రి దేవినేని అన్నారు ఎందుకు మా రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ ని అవమానాల పాలు చేసి వారి మీద ఏసీబీ దాడులు చేస్తామని బెదిరించారని ఎందుకు ఆంధ్రప్రదేశ్ కు రావలసిన విద్యుత్ బకాయిలు మీరు కట్టలేదు ఇందుకు సంబంధించి మీ భేటీలో ఎం చర్చించారో సమాధానం చెప్పాలని జగన్ ను ఈ సందర్భంగా నిలదీశారు

ఎల్లలెరుగని ఎల్వీ ప్రతిభ



నేడు ఎల్. వి. ప్రసాద్ 110వ జన్మదినం

సరిగ్గా 110 ఏళ్ళ క్రితం పుట్టిన దిగ్గజం ఆయన. 65 ఏళ్ల క్రితం సినిమాను తెరపై ఆవిష్కరించిన అపురూపం ఆయన. ఎందరికో ఆదర్శప్రాయులు.. మరెందరికో మార్గ దర్శకులు. స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు ని 'మన దేశం' సినిమా ద్వారా తెలుగు ప్రజలకు పరిచయం చేసిన ఘనత ఆయనది. ఆయనే అక్కినేని లక్ష్మీ వర ప్రసాద రావు. ఈ ప్రజ్ఞాశాలికి భారతీయ చలన చిత్ర అన్ని విభాగాలలో ప్రత్యేక స్థానం ఉంది. పట్టుదలే పెట్టుబడిగా తన జీవితాన్ని ఆరంభించి 1931లోనే నటన మీద మక్కువతో తల్లిదండ్రులను, సొంత ఊరు (సోమవరపాడు)ను వదిలి బొంబాయి వెళ్లిన ఈ సామాన్యుడు మొదటగా థియేటర్స్ వద్ద వాచ్ మ్యాన్‌గా పనిచేసి.. అదే థియేటర్ లోనే తను వేషం వేసిన చిత్రం విడుదల అయ్యేంత స్థాయికి ఎదిగారు. ఎల్. వి. ప్రసాద్ గారి ప్రస్థానాన్ని ఒక్కసారి చూద్దాం.

సాధారణ రైతు కుటుంబంలో జనవరి 17, 1908లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఏలూరు తాలూకాలోని సోమవరప్పాడు గ్రామమునందు అక్కినేని శ్రీరాములు, బసవమ్మ దంపతుల రెండవ సంతానముగా జన్మించాడు. గారాబంగా పెరిగిన ప్రసాద్, చురుకైన కుర్రవాడే కానీ చదువులో ఎప్పుడూ శ్రద్ధ చూపలేదు. ఉరూరా తిరిగే నాటకాల కంపెనీలు, డాన్సు ట్రూపుల డప్పుల చప్పుల్లు ప్రసాద్ ను ఆకర్షించేవి. పాత అరిగిపోయిన సినిమా రీళ్ళను ప్రదర్శించే గుడారపు ప్రదర్శనశాలల్లో ప్రసాద్ తరచూ వాటిని ఆసక్తిగా చూసేవాడు. స్థానిక నాటకాల్లో తరచుగా చిన్న చిన్న వేషాలు వేసేవాడు. ఇదే ఆసక్తి పెద్దయ్యాక కదిలే బొమ్మలు, నటనపై ఆసక్తిని పెంచి సినిమా రంగంలో ప్రవేశించడానికి పునాదులు వేసింది.

17 యేళ్ళ వయసులో 1924లో మేనమామ కూతురు సౌందర్య మనోహరమ్మను సినిమా ఫక్కీలో పెళ్ళి చేసుకున్నాడు. వెనువెంటనే వీరికి ఒక ఆడపిల్ల పుట్టింది. ప్రసాద్ తండ్రి కొండలా పెరిగిపోతున్న అప్పులను భరించలేక, ఇళ్ళు గడవక చేతులెత్తేసి కుటుంబాన్ని తలదించుకునేట్టు చేశాడు. ఇదే సమయంలో ప్రసాద్ తన నటనా ప్రతిభను జీవనోపాధికై ఉపయోగించాలని నిశ్చయించుకుని జేబులో వంద రూపాయలతో ఎవరికీ చెప్పకుండా ఊరు విడిచి వెళ్ళాడు.



ఎల్వి ప్రసాద్‌గా

ప్రసాద్ బొంబాయి (ముంబై) చేరి వీనస్ ఫిల్మ్ కంపెనీలో చిన్నచిన్న పనులు చేసే సహాయకుడుగా పనిచేశారు. అచట ఇండియా పిక్చర్స్ అక్తర్ నవాజ్ తను నిర్మిస్తున్ననిశ్శబ్ద చిత్రం స్టార్ ఆఫ్ ది ఈస్ట్‌లో చిన్న పాత్ర ఇచ్చాడు. 1931 లో, అతను వీనస్ ఫిలిం కంపనీలో నియమితుడై భారతదేశం యొక్క మొదటి టాకీ, ఆలం అరాలో నటించాడు. తరువాత ఇతర చిన్న పాత్రలు పోషించారు. ఇంపీరియల్ ఫిలింస్ సినిమాల ద్వారా ప్రసాద్‌రెడ్డిని కలుసుకున్నారు. అప్పుడే రెడ్డి తను నిర్మిస్తున్న మొదటి తమిళ టాకీ కాళిదాస్ లో ఒక చిన్న పాత్ర ఇచ్చారు. ఆపై తొలి తెలుగు టాకీ భక్త ప్రహ్లాదలో కూడా అవకాశందక్కించుకున్నారు.

సహాయ దర్శకుడిగా

ప్రసాద్‌తన భార్య మరియు కుమార్తెని బొంబాయితీసుకువచ్చిన సమయంలో అనుకోని విధంగా ఆలీ షా దర్శకత్వం వహిస్తున్నకమర్–ఆల్–జమాన్ చిత్రం లో అసిస్టెంట్ డైరెక్టర్ గా అవకాశం కుదిరింది. ఈ సమయంలో చిత్ర టైటిల్స్ వేసేందుకు తన పేరు పొడవుగా ఉందన్న ఒక గుమస్తా కారణముగా అక్కినేని లక్ష్మి వర్రపసాద్ రావు పేరు ఎల్వి ప్రసాద్ గా కుదించబడింది .ఆపై తంత్ర సుబ్రహ్మణ్యం తన కష్ట జీవి చిత్రంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగం ఇచ్చా డు. ఈ చిత్రం మూడు రీల్స్ షూటింగ్ తర్వాత ఆగిపోయింది. ప్రసాద్ కి మరి కొన్ని ఇతర చిత్రాలలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరిన ఆయన పృథ్వీరాజ్ కపూర్ తో పరిచయం పృథ్వీ థియేటర్స్‌లో చేరేందుకు అవకాశం కలిపించింది. దీంతో తనలోని నటుడిని మరోమారు ప్రదర్శించుకునే అవకాశం లభించింది. ఈ సమయంలోనే ప్రసా ద్ తన మొదటి మొదటి హిందీ సినిమా శారద హీరో రాజ్ కపూర్ కలవటంతో ఆతని ద్వారా మరిన్ని అవకాశాలందుకున్నారు. 1943లో అతను గృహ ప్రవే శం కోసం అసిస్టెంట్ డైరెక్టర్ బాధ్యతను నిర్వహించే అవకాశం అందిపుచ్చుకున్న ఆయనని అప్పటి పరిస్థితుల కారణంగా ఆ సిని మాకు దర్శ కుడిని చేసాయి.ఈ చిత్రం లో ప్రధాన నటుడి గా పాత్ర పోషణ చేస్తునే మరోవైపు దర్శకత్వం బాధ్య తలు నెరపిన ప్రసా ద్ వృత్తికి అంకిత భావంతో పనిచేయ టం పట్ల అనేక అంశాలు చిత్ర సీమని ఆకర్షించాయనే చెప్పాలి. ఇక 1946 లో విడుదలైన గృహ ప్రవేశం ఆనాటి అత్యుత్తమ చిత్రాల లో ఒకటిగా నిలచింది. ఈ చిత్రంతో ప్రకాశ రావు ప్రసాద్ ని ద్రోహి చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రకు ఎంపిక చేసారు. అయితే ఆర్థిక కారణాలతో చిత్ర నిర్మాణం పూర్తికాక ఇబ్బంది ఎదుర్కొనటంతో తనే ఈ చిత్రాన్ని పూర్తి చేయాలని నడుం బిగించి రంగంలోకి దిగారు ఎల్వి ప్రసాద్. మూకీ సినిమాల దశ ముగిసి టాకీ సినిమాలు మొదలైన తరుణంలో 'ఆలం ఆరా' అనే హిందీ సినిమాలో ఒక చిన్నవేషంలో కనిపించారు. ఆ తరువాత తెలుగు లో 'భక్త ప్రహ్లాద', 'బొండం పెళ్లి', 'చదువుకున్న భార్య', 'అమావాస్య చంద్రుడు', 'తెనాలి రామకృష్ణ' వంటి పలు చిత్రాలలో మెప్పించారు.

తెలుగు సినిమాపై దృష్టి

1949 వరకు చిన్న చిన్న పాత్రలతో పాటు ప్రత్యేక పాత్రలు, ప్రాధాన్యం ఉన్న పాత్రలలో కనిపించిన ప్రసాద్ తెలుగు సినిమాలని భారతీయ సినీ ప్రపంచానికి ఒక ఇతిహాసంగా పరిచయం చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే మన దేశం చిత్రాన్ని తన దర్శకత్వంలో తెరపై ఆవిష్కరించేందుకు సిద్ధం చేసారు. ఎన్టీఆర్‌ను ఈ చిత్రంద్వారా వెండితెరకు అందించింది ఈ చిత్రం ద్వారానే. 1950 లో విజయ పిక్చర్స్ స్థాపించటం వారి మొదటి చిత్రం దర్శకు డిగా ఎల్వి ప్రసాద్ ఎంపిక కావటం జరిగింది. ఆ సంస్థ నిర్మించిన అనేక చిత్రాలు రికార్డులు సృష్టిం చాయి. సామాజిక అంశాలనే కథాంసాలుగా తీసుకుని చిత్ర నిర్మాణం గావించిన ఆ సంస్థ నాగేశ్వరరావుతో నిర్మించిన సంసారం విజయం సాధించింది. ఆపై మెలోడి డ్రామాకు ధీటుగా హాస్యానికి ప్రాధాన్యత ఇచ్చే అనేక సినిమాలకు దర్శకత్వం వహించారు ప్రసాద్ మరోవైపు రాణి హిందీ చిత్రంతో మళ్లీ బొంబాయి వెళ్లిన ప్రసాద్ తనదైన తీరులో విజయాలందుకోవటంతో పాటు బృహస్పతి ఫిల్మ్స్ నిర్మించిన పలు తమిళ్, తెలుగు హిందీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆపై శివాజీ గణేషన్ నటించిన పలు పురాణ నేపథ్య చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎల్వీ ప్రసాద్ అనేక విజయాలు సాదించా రు. 1955 లో అతను బ్యానర్ లక్ష్మీ ప్రొడక్షన్స్ బేనర్ మీద పలు సినిమాలు నిర్మాణ బాధ్యతలు నిర్వహి ం చా రు. 1950 లో విజయా ప్రొడక్షన్స్ లో 'షావుకారు' సినిమాకు దర్శకత్వం వహించారు.







మంచి విజయం సాధించడం తో అందులో నటించిన ఎన్టీఆర్ మరియు జానకిలకు మంచి పేరు లభించింది. అంతేకాదు ఈ సినిమాతోనే నటి జానకి కాస్తా షావుకారు జానకిగా మారింది. ఎల్.వి. ప్రసాద్ గారు తెలుగులో దర్శకత్వం వహించిన చివరి సినిమా 'అప్పు చేసి పప్పు కూడు'. ఎన్టీఆర్, సావిత్రి, జమున కలసి నటించిన ఈ సినిమా సక్సెస్ ను సొంతం చేసుకుంది. 1956లో ప్రసాద్ ప్రొడ క్షన్స్ ఏర్పాటు చేసారు. ఈ సంస్థ ద్వారా వచ్చిన చిత్రాలు దాదాపుగా అన్నీ సూపర్ హిట్లే. ఇందులో ఏక్ దుజే కే లియే. కూడా ఒకటి.

ప్రసాద్ ల్యాబ్స్

తన మిలన్, ఖిలోన, ససురాల్ సహా హిట్స్ తదుపరి రెండవ కుమారుడు రమేష్ డిగ్రీ పొందిన తర్వాత యునైటెడ్ స్టేట్స్ నుండి తిరిగి వెనక్కి రావటంతో ప్రసాద్ ప్రొడక్షన్స్ ఏర్పాటుకి శ్రీకారం చుట్టారు.1974 ప్రసాద్ ప్రొడక్షన్స్ లో చెన్నై ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ స్థాపించారు. ఎల్వి ప్రసాద్ హైదరాబాదు ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ స్థాపన దిశగా దాతృత్వముగా దోహదపడింది. నటుడు రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా, బిజినెస్ మ్యాన్ గా, సినిమాటోగ్రాఫర్ గా మారారు. దర్శకుడిగా, నిర్మాతగా దక్షిణ భారత దేశంలోని అన్ని భాషలతో సహా పలు హిందీ సినిమాలలో కూడా తనదైన ముద్ర వేసిన ప్రసాద్, 1956 లో ప్రసాద్ గ్రూప్స్ అనే సంస్థను స్థాపించి ప్రసాద్ స్టూడియో, ప్రసాద్ లాబ్స్ వంటి రికార్డింగ్ థియేటర్ల రూపకల్పనతో ప్రపంచంలో ఉన్న సాంకేతికతను మన దేశంలోకి తీసుకొచ్చిన ఘనత ఆ బహుముఖ ప్రజ్ఞాశాలిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు.

కంటి ఆసుపత్రి నిర్మాణం

సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న నానుడి వెనుక చాలా అర్ధం ఉంది. కంటి చూపు ప్రాముఖ్యతను మానసా వాచా కర్మణా నమ్మి.. మన దేశానికి అందించిన మరో అద్భుతమైన సంస్థ ఎల్. వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి. పేద వారికి చవకగా వైద్యం అందించాలని రూపొందించిన ఈ హాస్పిటల్ ఎంతో ఖ్యాతిని సంపాదించుకుంది. ఇక వరుసగా అయన పేరు మీద నెలకొల్పిన ప్రసాద్ మల్టీప్లెక్స్/మాల్, ప్రసాద్ ఐమాక్స్ రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాయి .



పురస్కారాలు :

భారతీయ సినిమాలో తన ప్రతిభను, అలాగే ఆయన సేవలకు గాను 1981లో రఘుపతి వెంకయ్య పురస్కారం, 1982లో దాదాసాహెబ్ పురస్కారాలతో సత్కరించడం జరిగింది. వీటితో పాటుగా ఆంధ్రర త్న, కళాప్రపూర్ణ, కళాతపస్వి, రాజా శాండో మెమోరియల్ అవార్డ్, రాంనాథ్ అవార్డ్, ఫిల్మ్ ఫేర్ లైఫ్ అచివ్‌మెంట్ అవార్డ్ లు ఆయన ప్రతిభకు దాసోహం అన్నాయి. 86 ఏళ్ళు నిండు జీవితంలో మొదట్లో అనేక ఆర్థిక ఇబ్బందులతో బొంబాయి చేరి థియేటర్ వద్ద వాచ్ మ్యాన్‌గా మారి.. తన కృషితో, సినిమా పట్ల ఉన్న మక్కువతో ఎన్నో ప్రత్యేకతలు, ఎన్నో రికార్డులు, మరెన్నో సంచల నాలు సృష్టించిన కర్త, కర్మ, క్రియ ఆయన మాత్ర మే. ఈ ఆదర్శ ప్రాయుడు జూన్ 22, 1994 లో దివికెగిసారు.



సూర్య
హైదరాబాద్
గురువారం
17 జనవరి 2019
cinema@suryaa.com
సూర్య సినిమా

ఊరంతా ఒకటే గోల



నవీన్ విజయ్‌కృష్ణ, శ్రీనివాస్ అవసరాల హీరోలుగా మేఘా చౌదరి, సోఫియా సింగ్ హీరోయిన్స్‌గా బాలాజి సానల దర్శకత్వంలో రోవా స్కైర్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై శ్రీహరి మంగళంపల్లి, రమ్య గోగుల, పి.ఎల్.ఎన్.రెడ్డి, ఎ.పద్మనాభరెడ్డి నిర్మిస్తోన్న చిత్రం ఊరంతా అనుకుంటున్నారు. ఈ సినిమా టైటిల్ లోగోను సూపర్ స్టార్ కృష్ణ, ఫస్ట్ లుక్, టీజర్‌ను విజయనిర్మల విడుదల చేశారు.

సూపర్ స్టార్ కృష్ణ మాట్లాడుతూ.. టైటిల్ బావుంటే సగం సినిమా సక్సెస్ అయినట్టే. అందులోనూ ఈ సినిమాకు ఊరంతా అనుకుంటున్నారు టైటిల్ దొరికింది. ఇంగ్లిష్ పదాలతో ఎక్కువ టైటిల్స్ వస్తున్న ఈ సమయంలో ఇలాంటి టైటిల్ రావడం బావుంది. చిన్నప్పటి నుంచి సినిమా అట్మాస్ఫియర్‌లో పెరిగాడు మా నవీన్. తనలో ఈజ్ ఉంది. పాటలు, ఫైట్లు అన్నీ బాగా చేయగలుగుతున్నాడు. ఆర్టిస్ట్‌గా మంచి ఫ్యూచర్ ఉంటుంది. మా నరేష్ జడ్జిమెంట్ బావుంటుంది. నరేష్ కథ విన్నానని.. బావుందని చెబుతున్నాడంటే సినిమాలో విషయం ఉన్నట్టే. నవీన్‌కి ఈ సినిమాతో ఫ్యాన్ ఫాలోయింగ్ రావాలి.. అన్నారు.

నవీన్ మాట్లాడుతూ.. పాలకొల్లులో ఈ సినిమా షూటింగ్ చేశాం. అక్కడే సెటిల్ కావాలనిపించింది. చాలా మంచి సినిమా అవుతుంది.. అన్నారు.

నరేష్ మాట్లాడుతూ.. నందిని నర్సింగ్ హోమ్‌తో నవీన్ మంచి హీరోగా పేరు తెచ్చుకున్నాడు. హీరోగా, ఆర్టిస్ట్‌గా నిలదొక్కుకోవాలనేది అతని తాపత్రయం. ఆ సినిమా తర్వాత 5,6 స్క్రిప్ట్‌లు విన్నాడు. వాటిలో ఈ కథ మాకు బాగా నచ్చింది. నేను బావున్నాయన్న సినిమాలు 99 శాతం ఫెయిల్ కాలేదు. ఇది మంచి ఎంటర్‌టైనర్ అవుతుంది. టైటిల్ బావుంది. నేను ప్రివ్యూ చూశాను. నిర్మాతలకు టేస్ట్ ఉందనిపించింది అని చెప్పారు.

నిర్మాత ఎ.పద్మనాభరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ నేపథ్యంలో అందంగా సాగే సినిమా ఇది. క్యూట్ విలేజ్ బోయ్‌గా నవీన్ మెప్పిస్తాడు. కొత్త జోనర్ సినిమా అవుతుంది. నవీన్‌లోని పలు షేడ్స్ ఈ సినిమాలో ఆవిష్కృతమవుతాయి.. అన్నారు!!

విశాల్, రిచా పెళ్లి చేసుకుంటున్నారు





తమిళ, తెలుగు భాషల్లో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న విశాల్ రెడ్డి వివాహం అనీషాతో జరగనుంది. అర్జున్‌రెడ్డిలో నటించిన అనీషాతో విశాల్ గత కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. వీరి వివాహానికి ఇరువైపుల పెద్దలు అంగీకరించారు. త్వరలోనే నిశ్చితార్థం జరగనుంది. పెళ్లి కూడా ఇదే ఏడాది చోటు చేసుకోనుంది. కాగా.. లీడర్ సినిమాతో తెలుగు తెరంగేట్రం చేసి, మిర్చి, మిరపకాయ్ వంటి చిత్రాలతో పాపులర్ అయిన బెంగాలీ భామ రిచా గంగోపాధ్యాయ పెళ్లి కూడా ఇదే ఏడాదిలో జరగనుంది. కెరీర్‌పరంగా డిమాండ్‌లో ఉండగానే, సినిమాలు విడిచిపెట్టి చదువు కొనసాగించేందుకు విదేశాలకు వెళ్లిపోయిన రిచా.. అక్కడ తన సహధ్యాయి జో అనే వ్యక్తితో ప్రేమలో పడింది. ఈ విషయాన్ని రిచా స్వయంగా వెల్లడించింది!!

విజయ విజృంభ రామ





మెగాపవర్ స్టార్ రాంచరణ్ హీరోగా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ వినయ విధేయ రామ. డి.వి.వి.ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డి.వి.వి.దానయ్య నిర్మించిన భారీ చిత్రమిది. సంక్రాంతి కానుకగా జనవరి 11న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సత్తా చాటింది. సంక్రాంతి రేసులో మంచి కలెక్షన్స్‌తో రాణిస్తున్న ఈ సినిమా గురించి... డి.వి.వి.ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత డి.వి.వి.దానయ్య మాట్లాడుతూ.. మెగాపవర్‌స్టార్ చిత్రం అదీ కూడా బోయపాటి శ్రీనుగారి దర్శకత్వంలో అని తెలియగానే సినిమాపై భారీ అంచనాలుంటాయనే సంగతి తెలిసిందే. మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించాం. అలాగే హీరోను మాస్ యాంగిల్‌లో దర్శకుడు బోయపాటి శ్రీనుగారు ప్రజెంట్ చేశారు. అన్నదమ్ముల మధ్య అనుబంధం, ఫ్యామిలీ ఎమోషన్స్ కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.. అన్నారు!!

సైరా సేనాపతి ఇతడే

విజయ్ సేతుపతి



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సైరా నరసింహారెడ్డి'. సురేందర్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కాగా.. ఇందులో కీలక పాత్రలో నటిస్తున్న ప్రముఖ తమిళ నటుడు విజయ్ సేతుపతి లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో విజయ్ రాజా పాండి అనే పాత్రలో నటిస్తున్నారు. విజయ్ పుట్టినరోజును పురస్కరించుకుని చిత్రబృందం మోషన్ టీజర్‌ను విడుదల చేసింది. ఇందులో వీరుడిలా కనిపిస్తున్న విజయ్ సేతుపతి లుక్ ఆకట్టుకుంటోంది.

కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ బ్యానర్‌పై రామ్‌చరణ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అలనాటి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితాధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో నయనతార నరసింహారెడ్డి భార్య సిద్ధమ్మ పాత్రలో నటిస్తున్నారు. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ నరసింహారెడ్డికి గురువుగా కీలక పాత్ర పోషిస్తున్నారు. జగపతిబాబు, సుదీప్, తమన్నా తదితరులు ముఖ్య భూమికలు పోషిస్తున్నారు. సినిమాను ఆగస్ట్ 15న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది!!

జనం మరిచిన జార్జిరెడ్డి





జార్జిరెడ్డి.. దశాబ్ధాల క్రితం విద్యార్థి విప్లవోద్యమ నాయకుడుగా చరిత్రలో నిలిచిపోయిన పేరు. ధైర్యానికి, సాహసానికి ప్రతీకగా నిలిచిన పేరు అది. సమసమాజ స్థాపనే ధ్యేయంగా సాగిన జార్జిరెడ్డి ప్రస్థానం నేటికీ ఎన్నో విద్యార్థి ఉద్యమాలకు ఆదర్శంగా నిలుస్తోంది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీలో చదువుతూ.. విద్యార్థి ఉద్యమాల్లో తిరుగులేని నాయకుడుగా ఎదిగిన జార్జిరెడ్డిని చాలా చిన్న వయసులోనే కొందరు ప్రత్యర్థులు క్యాంపస్‌లోనే హత్య చేశారు. జార్జిరెడ్డి మరణించినా ఆయన ఆశయం బ్రతికే ఉంది. ఆయన కోరుకున్న సమాజం కోసం నేటికీ ఎందరో పోరాటాలు చేస్తూనే ఉన్నారు. అలాంటి ఆదర్శనీయమైన విద్యార్థి నేత జీవితం వెండితెరపై ఆవిష్కృతం కాబోతోంది.

గతంలో 'దళం' సినిమాతో ఆకట్టుకున్న జీవన్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకుడు.. లేటెస్ట్‌గా ఈ మూవీ ప్రి లుక్ పోస్టర్ విడుదలైంది. జార్జిరెడ్డి అనగానే విపరీతమైన పఠనాసక్తి కలిగిన వాడు అని ఆయన మిత్రులు నేటికీ చెబుతుంటారు. ఆ విషయాన్నే ప్రతిబింబిస్తూ చేతిలో పుస్తకాలతో నాటి కాలపు డ్రెస్సింగ్ స్టైల్‌తో కాలేజ్‌కు నడిచి వెళుతోన్న 'జార్జిరెడ్డి'లుక్‌ను విడుదల చేశారు. అతి త్వరలో ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు నటీనటుల వివరాలు తెలియజేస్తామని దర్శక నిర్మాతలు అంటున్నారు. 'మీట్ ద ఫర్ గాటెన్ లీడర్ సూన్' అనే టైటిల్‌తో పాటు ఏ మ్యాన్ ఆఫ్ యాక్షన్ అనే క్యాప్షన్ కూడా ఉంది. 1970 దశకం బాక్‌డ్రాప్‌లో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మైక్ మూవీస్ అధినేత అప్పిరెడ్డి త్రీ లైన్స్ సినిమా బ్యానర్‌తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రాన్ని సమ్మర్‌లో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు!!

పంతులుగారి ఫ్యామిలీ





ప్రముఖ బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానా భార్య తహీరా కశ్యప్ దర్శకత్వంలో శర్మాజి కి భేటీ పేరుతో ఓ చిత్రం రూపొందనుంది. ఇందులో మాధురి దీక్షిత్, సయామీ ఖేర్ తల్లీకూతుళ్లుగా నటించనున్నారు. టైటిల్ పాత్రధారి ఎవరన్నది త్వరలోనే తెలియనుంది. క్యాన్సర్ మహమ్మారితో పోరాటం చేసి, విజేతగా నిలిచిన తహీరా ఇంతకుముందు టోఫీ పేరుతో ఓ చిత్రాన్ని రూపొందించి, అందరి ప్రశంసలు పొందారు. తాజాగా శర్మాజీ కి భేటీ చిత్రాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు!!

శుభాన్వితకు సూపర్ ఛాన్స్



ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలతో పలు అవార్డులందుకున్న కుమారి శుభాన్విత అలహాబాద్ (ప్రయాగరాజ్)లో జరుగుతున్న కుంభమేళలో నృత్య ప్రదర్శనకు ఎంపికైంది. సి.సి.ఆర్.టి. స్కాలర్ షిప్ అందుకుంటున్న శుభాన్విత తెలంగాణ ప్రభుత్వం నుండీ బాలరత్న అవార్డునూ పొందింది. 'దేశవ్యాప్తంగా 50 మంది నృత్యకళాకారులను ఎంపిక చేయగా, తెలంగాణా నుండి భరతనాట్యం కేటగిరిలో కేవలం శుభాన్వితకే ఈ అవకాశం దక్కింద'ని, ఆమె గురువు, ఉత్తర సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (యు.సి.పి.ఎ.) వ్యవస్థాపకురాలు శ్రీమతి గీతా గణేశన్ హర్షం వెలిబుచ్చారు!!

ప్రియా ప్రకాష్ ప్యాలస్



కన్ను కొట్టి కుర్రకారును తనవైపునకు తిప్పుకొన్న మలయాళీ భామ ప్రియా ప్రకాశ్ వారియర్. ఆమె నటించిన తొలి బాలీవుడ్ చిత్రం శ్రీదేవి బంగ్లా. ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. ప్రశాంత్ మాంబుల్లి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ప్రియా పాత్ర పేరు శ్రీదేవి. ఓ చిన్న పిల్లకి ఆటోగ్రాఫ్ ఇస్తున్న సన్నివేశంతో ట్రైలర్ మొదలైంది. 'మీకు ఇష్టమైన నటి ఎవరు' అని ఆ చిన్నారి అడగ్గా.. 'నాకు ఇష్టమైన నటి నేనే..' అని ప్రియా అంటారు. ఇందులో ఆమె రీల్ లైఫ్ హీరోయిన్‌గా నటించారు. 'ఓ నటిగా నేను చాలా అదృష్టవంతురాలిని. నాకు జీవితంలో దేవుడు అన్నీ ఇచ్చాడు. పేరు, డబ్బు, సంతోషం అన్నీ ఇచ్చాడు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా నాకు అభిమానులు ఉన్నారు. కానీ.. అన్న డైలాగ్ వినిపిస్తున్న సమయంలో కాలింగ్ బెల్ మోగుతుంది. ఆ తర్వాత ప్రియా ఓ పక్క ఏడుస్తూ మరోపక్క మద్యం తాగుతున్నట్లు కన్పించారు. చివర్లో బాత్‌టబ్‌లో ఓ శవం కాళ్లు చూపించడంతో సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. అంచనాలకు ధీటుగా దర్శకుడు ప్రశాంత్ మాంబుల్లి సినిమాని రూపొందిస్తున్నారు. అతి త్వరలో ఈ సినిమా విడుదల కానుంది!!



సూర్య



ధీర

VOICE OF WOMEN



టీనేజ్ అమ్మాయిలు తీసుకోవాల్సిన ఫుడ్

పాప రజస్వల అయ్యింది. ఆ అమ్మాయికి ఇప్పుడు ఎలాంటి ఆహారం ఇవ్వాలో అంటూ అమ్మకు టెన్షన్. ఇకపై నెలనెలా రుతుస్రావం అవుతుంటుంది. అమ్మాయి రక్తం కోల్పోతూ ఉంటుంది. నెత్తురు భర్తీ అవ్వాలి కాబట్టి ఎప్పుడూ తినేదానికంటే ఎక్కువే తినిపించమంటారు పొరుగువారు. ఆ మాట నిజమేనా? మరి అమ్మాయి సరిగా తినడం లేదే? ఏం చేయాలి. ఎటూ పాలుపోని ఈ పరిస్థితిపై అయోమయాలు తొలగిపోవాలంటే ఏం చెయ్యాలి.... అమ్మాయి ఆరోగ్యాన్ని పరిరక్షించండి.

రుతుస్రావం సమయంలో నెత్తురు ఎక్కువగా పోతుంటుంది కాబట్టి ఆహారం ఎక్కువ మోతాదులో పెట్టాలని పొరుగువారు, ఫ్రెండ్స్ చెబుతుంటారు. అది నిజం కాదు. ఈ సమయంలోనే అమ్మాయిలు తాము తీసుకునే క్యాలరీల వల్ల బరువు పెరుగుతుంటారు. అందుకే ఆహారం ఎక్కువగా తీసుకోవడం కంటే... ఎప్పటిలాగే తీసుకుంటూ అదనంగా ఇక్కడ పేర్కొన్న ఎక్కువగా తీసుకోవాల్సిన పదార్థాలు తీసుకోవాలి. కొత్తగా రుతుస్రావం మొదలైన వారికి కొబ్బరి, బెల్లం పెట్టాలంటారు. సంప్రదాయకంగా పెద్దలు చెప్పే ఆ ఆహారం పెట్టినా పరవాలేదు. అయితే కొబ్బరిలోనూ, నువ్వుల్లోనూ కొవ్వు పాళ్లు ఎక్కువ కాబట్టి కాస్తంత పరిమితి పాటిస్తే మంచిది.నెయ్యికి బదులు వెన్న వాడాలి. ఎందుకంటే వెన్న కాచి నెయ్యి చేశాక అందులో కొన్ని పోషకాలు తగ్గుతాయి. అందుకే ఒక స్టెప్ ముందుగానే వాటిని తీసుకుంటే కొవ్వులో జీర్ణమయ్యే విటమిన్లను ఒంటబట్టించుకునేందుకు వెన్న దోహదం చేస్తుంది.

ఎక్కువగా తీసుకోవాల్సినవి:

మీరు శాకాహారులైతే... మీ రోజువారీ ఆహారం తోపాటు తాజాగా ఉండే ఆకుపచ్చటి ఆకుకూరలు (గ్రీన్‌లీఫీ వెజిటబుల్స్), ఎండుఖర్జూరం, నువ్వులు, బెల్లం (బెల్లం, నువ్వులు ఉండే నువ్వుల జీళ్లు, బెల్లం, వేయించిన వేరుశనగలు ఉండే పల్లీపట్టీ కూడా మంచివే), గసగసాలు, అటుకులు ఎక్కువగా ఉండేలా చూడండి.మీరు మాంసాహారులైతే... మీ రోజువారీ ఆహారాన్నే తీసుకోండి. దాంతోపాటు మీ ఆహారంలో వేటమాంసం, చేపలు, చికెన్‌తో పాటు... మాంసాహారంలో లివర్‌ను ప్రత్యేకంగా ఇవ్వండి. మాంసాహారులైనా, శాకాహారులైనా... కోడిగుడ్డు, పాలు తప్పనిసరిగా రోజూ ఇవ్వండి. కోడిగుడ్డులో పచ్చసొన వద్దనే అపోహను తొలగించుకుని, దాన్ని అమ్మాయికి తప్పక ఇవ్వండి. ఎందుకంటే ఈ వయసులో వారు అది తీసుకోవడం వల్ల పచ్చసొన కారణంగా వచ్చే హానికరమైన కొలెస్ట్రాల్ కంటే, ఒకవేళ వారు గుడ్డు తీసుకోకపోతే కోల్పోయే పోషకాలే ఎక్కువ.

ఇకపై ప్రతినెలా రక్తం కోల్పోతుండటం వల్ల హిమోగ్లోబిన్ కౌంట్ తగ్గుతుంది. అందుకే రక్తహీనత రాకుండా ఐరన్‌ను భర్తీ చేయాల్సిన అవసరం ఉండటం వల్ల పై ఆహారాన్ని నిపుణులు సిఫార్సు చేస్తుంటారు.

మాంసాహారం, శాకాహారం ఈ రెండింటిలోనూ ఐరన్ ఉన్నప్పటికీ మాంసాహారంలో హీమ్ ఐరన్ ఉంటుంది. అంటే... అది తిన్నవెంటనే ఒంటికి పడుతుంది. అదే శాకాహార పదార్థాల్లోని నాన్ హీమ్ ఐరన్ మన ఒంటికి పట్టాలంటే, అదనంగా విటమిన్-సి కావాలి. కాబట్టి ఐరన్ ఉండే శాకాహార పదార్థాలతో పాటు విటమిన్-సి ఉండే తాజా పండ్లు... జామ, నిమ్మ, నారింజ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

ద్రవాహారం: రుతుస్రావం అవుతున్న సమయంలో ద్రవాహారం పుష్కలంగా లభించేలా ఎక్కువ నీళ్లు తాగుతూ, కొబ్బరినీళ్లు తీసుకోవడం కూడా మంచిదే.

పరిమితంగా మాత్రమే తీసుకోవలసినవి: ఉప్పు ఎక్కువగా ఉండే పచ్చళ్లు, అప్పడాలు వంటివాటినీ, కొవ్వులు ఉండే ఆహారాలను పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.

కెఫిన్ ఎక్కువగా ఉండే కాఫీ చాలా పరిమితంగా తీసుకోవాలి.

వ్యాయామం: అన్నిటికంటే ముఖ్యంగా ఆ సమయంలోనూ తేలికపాటి వ్యాయామం చేయడం అవసరమని గుర్తుంచుకోండి.

అస్సలు తీసుకోకూడనివి: బేకరీ ఐటమ్స్ అయిన చిప్స్, ఫ్రెంచ్‌ఫ్రైస్, బర్గర్లు, పిజ్జాల వంటి జంక్‌ఫుడ్‌తో పాటు కెఫిన్ పాళ్లు ఎక్కువగా ఉండే కూల్‌డ్రింక్స్ అస్సలు తీసుకోకూడదు.





పెరుగుతో ఆరోగ్యం మెరుగు

పెరుగు వల్ల చాలా ఉపయోగాలున్నాయి. పెరుగు కేవలం ఆరోగ్యకరమే కాదు సౌందర్య సాధనం కూడా. రోజూ ఆహారంలో తీసుకోవడం వలన పెరుగు మన శరీరవ్యవస్థను చల్లగా ఉంచటమేకాక, జీర్ణవ్యవస్థను మెరుగు పరచడంలో తోడ్పడుతుంది. పెరుగును ఏ రూపంలో ఆహారంగా తీసుకున్నా రుచిగానే ఉంటుంది. పెరుగును అలాగే తినడం ఇష్టం లేకపోతే వివిధ రకాలుగా ఆహార పదార్థాలలో వాడుకోవచ్చు.

కొద్దిగా ఉప్పు కలిపిన పెరుగన్నం రుచి మనందరికీ తెలుసు. పెరుగును అన్నంలో తినడం నచ్చని వారు కూరల్లో, స్వీట్లలో, ఎలాగైనా వాడుకోవచ్చు. ఏదో రూపంలో పెరుగును ఆహారంలో తీసుకోవడం మంచిది. ఏవిధంగా తిన్నా దాని పోషకాలు, ఉపయోగాలు మనకు అందుతాయి. ఏవిధంగా పెరుగు మనకు ఉపయుక్తమో చూడండి.

- పెరుగు పాలతో తయారైనప్పటికీ పాల కన్నా ఎక్కువ కాల్షియం కలిగి ఉండి ఎముకలకు, పళ్ళకు బలాన్నిస్తుంది. ఎముకలను పెళుసుబారకుండా కాపాడుతుంది.
- కొంతమందికి పాలంటే వాసన నచ్చక తాగరు. కానీ, పాల వలన కలిగే ఉపయోగాలు పొందాలనుకుంటే పెరుగు పాలకు చక్కని ప్రత్యామ్నాయం.
- అజీర్ణంతో బాధపడ్తున్నా లేక కడుపులో ఇతర సమస్యలున్నా పెరుగు తింటే జీర్ణవ్యవస్థ చక్కబడుతుంది.
- రోజూ ఒక కప్పు పెరుగు తింటే, పెరుగులో ఉన్న లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని మృదువుగా చేయడం మాత్రమే కాదు, కాంతివంతంగా కూడా చేస్తుంది. పెరుగును ముఖానికి పూతలా వేసుకుంటే చర్మంపై ముడుతలు, మచ్చలు మాయం.
- పెరుగు జుట్టుకు మంచి కండిషనర్‌గా ఉపయోగపడుతుంది. వారానికి ఒకసారి పెరుగును మాడుకు, జుట్టుకు రాసి 30 నిముషాల పాటు ఉంచితే జుట్టు మృదువుగా అవుతుంది. చుండ్రును దరి చేరనివ్వదు.
- పెరుగులో ఉండే యాంటీ ఆక్సిడెంట్‌లు, ఇంకా వివిధ ఎంజైములు శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. ఏవైనా హానికారక కెమికల్స్ శరీరంలోకి పొరబాటున వెళితే పెరుగు వాడకం వలన చాలా త్వరితంగా ఉపశమనం పొందవచ్చు.
- పెరుగులో ఎటువంటి కేలరీలు, కొవ్వు పదార్థాలు, చక్కెర లేకపోవడం వలన విరివిగా ఆహారంలో వివిధ రూపాలలో తీసుకోవచ్చు.ఆకలిగా ఉన్నప్పుడు జంక్‌ఫుడ్‌కు బదులు పెరుగును తీసుకోవడం అలవాటు చేసుకోవడం మంచిది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడానికి కూడా పెరుగు ఉపయోగపడుతుంది.



- పెరుగు వినియోగం వలన మనం తీసుకునే ఇతర ఆహారపదార్థాల నుండి పోషకాలను, మినరల్స్‌ను గ్రహించే శక్తి పెంపొందుతుంది.
- రోగ నిరోధకశక్తిని మెరుగు పరచడంతో పాటు రక్తపోటు ముప్పునూ తగ్గిస్తుంది.

వాటర్ ప్యూరిఫై వాడుతున్నారా!

వాటర్ ఫిల్టర్ శుభ్రతకోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలుసుకోవాలను కుంటున్నారా... అయితే ఈ కథనం చదవండి. మురికిగా వున్న నీటిని తాగడం వలన అనేక వ్యాధులు వస్తుంటాయి. అందుకోసం వాటర్ ఫిల్టర్ల ఉపయోగించడం ఉత్తమం. అలాగే వాటిని శుభ్రపరచడంలో జాగ్రత్త పడుతూ ఉండాలి.

-నీటి కాలుష్యం వల్ల అనేక వ్యాధులు వస్తుంటాయి. వాటర్ ఫిల్టర్ ఉపయోగం వల్ల నీటి కాలుష్యం నుండి కొంతైన మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి మంచి నీటి కోసం వాటర్ ఫిల్టర్లు ఉపయోగించడం ఉత్తమం. ప్రస్తుతం అందరి ఇళ్ళల్లో వాటర్ ఫిల్టర్ వాడుతుంటాం. వాడడంతో పాటే వాటిని శుభ్రపరచడంలో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.



వాటర్ ఫిల్డర్ కొత్త క్యాండిల్ బిగించిన తర్వాత పిల్టర్ అయిన నీళ్ళు మట్టివాసన వస్తాయి. అందుచేత కొత్తక్యాండిల్‌ను బిగించబోయేముందు ఆ క్యాండిల్స్ నీళ్ళలో మునిగేటట్లుగా ఒకటి రెండు రోజులు నీళ్ళలో నానబెట్టి ఆ తర్వాతనే ఉపయోగించాలి.

వారానికి రెండుమూడుసార్లు వాటర్‌ఫిల్టర్ క్యాండిల్స్‌ను శుభ్రం చేయాలి. లేకపోతే క్యాండిల్స్ మురికావడంతో పాటు క్యాండిల్స్ అమర్చిన డబ్బాలో అడుగున మట్టిచారలు పేరుకుని ఫిల్టర్ మురికి అవుతుంది.

క్యాండిల్స్ బాగా నల్లగా అయి అవి మురికిపట్టి వున్నప్పుడు సబ్బుపొడి కలిపిన వేడినీళ్ళలో వాటిని నానబెట్టి ఆ తర్వాత మెత్తని పీచుతో తోమితే క్యాండిల్స్ శుభ్రపడతాయి. క్యాండిల్స్‌ను శుభ్రపరచటానికి ప్రత్యేకమైన బ్రష్‌ను ఉపయోగించడం మంచిది.

-చివరగా.. మంచినీరు ఎక్కువగా ప్యూరిఫై అయ్యే నీటికంటే ఇలా క్యాండిల్స్ ద్వారా ఫిల్టర్ అయ్యే నీటిలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని నాలుగైదు నెలలకు ఒకసారి జాగ్రత్తగా తీసి వేడినీటిలో ఉడకబెడితే వాటి పనితీరు మరింత మెరుగ్గా ఉంటుంది.

-చక్కటి ఆహారం, శుభ్రమైన నీరు తీసుకుంటే మందుల ఖర్చు కూడా తగ్గుతుంది.



శిరోజాలకు ట్రిమ్మింగ్

జుట్టు పీచులా జీవం లేనట్టు అయ్యిందంటే వెంట్రుకలు ఎక్కువగా చిట్లిపోయి ఉన్నాయని అర్థం. ఎండ, కాలుష్యం, షాంపూలు, బ్లో డ్రైయ్యింగ్, స్ట్రెయిటనింగ్, కలరింగ్ ... వంటివన్నీ శిరోజాలను దెబ్బతీసేవే! హెయిర్ స్టైలింగ్‌లోనూ, దువ్వడంలోనూ వెంట్రుకలు సులువుగా దెబ్బతింటాయి. చిట్లిన వెంట్రుకలను బాగుపరచాలన్నా, కళ తప్పిన జుట్టుకు జీవం పోయాలన్నా ఈ మేలైన టిప్స్ పాటించాలి..





షాంపూలో సహజసిద్ధమైన గుణాలు ఉన్నవి ఎంచుకోవాలి. రసాయనాలు ఎక్కువగా ఉన్నవి, ఎక్కువసార్లు షాంపూ వాడటం వంటివి చేస్తే వెంట్రుకలు త్వరగా పొడిబారుతాయి. వారానికి మూడుసార్లకన్నా ఎక్కువగా షాంపూను ఉపయోగించకూడదు. రోజు విడిచి రోజు తలస్నానం చేసినా పర్వాలేదు. అయితే వేడినీటిని తలస్నానానికి ఉపయోగించకపోవడం మేలు.

సహజసిద్ధంగానే పొడిగా: జుట్టుకు వేడి ప్రధానమైన శత్రువు. అందుకే తడిగా ఉన్న జుట్టును ఆరబెట్టడానికి హెయిర్ డ్రయ్యర్లు, ఫ్లాట్ ఐరన్స్ వాడకూడదు. కనీసం వాటిని ఎక్కువసార్లు ఉపయోగించకుండా ఉండటానికి ప్రయత్నించాలి. వేడిని భరించగలిగే హీట్ సిరమ్‌ను ముందుగా జుట్టుకు రాసి, తర్వాత డ్రయ్యర్, స్ట్రెయిటనింగ్ మిషన్స్ వాడాలి. తడి జుట్టును త్వరగా వేడి చేయకుండా చూస్తే వెంట్రుకలు త్వరగా దెబ్బతినడాన్ని నివారించవచ్చు.

ట్రిమ్మింగ్: వెంట్రుకలు చిట్లడాన్ని అరికట్టడానికి మంచి పరిష్కారం ట్రిమ్ చేయడం. 6-8 వారాలకు ఒకసారి వెంట్రుకల చివరలను ట్రిమ్ చేయించుకోవాలి.

మెరుగైన ఇంటి చికిత్స: నూనెతో మర్దన: జుట్టు తేమను అందించాలంటే నూనెతో మసాజ్ చేయడం సరైన పద్ధతి. కొబ్బరి నూనె, ఆలివ్ నూనె లేదా బాదం నూనెలను కలిపి మాడుకు పట్టించి, మర్దనా చేయాలి. అరగంట వదిలేసి ఆ తర్వాత ప్రకృతి సిద్ధ గుణాలు ఎక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి.

గుడ్డుతో: మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, టేబుల్‌స్పూన్ తేనె గుడ్డు సొనలో కలిపి తలకు పట్టించాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి.

బొప్పాయితో: ప్రొటీన్లు ఎక్కువగా గల బొప్పాయి పండును గుజ్జులా చేయాలి. ఈ గుజ్జులో పెరుగు కలిపి తలకు పట్టించాలి. 30 ని.ల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తే తేమ కోల్పోయిన వెంట్రుకలకు తిరిగి జీవం లభిస్తుంది.

తేనెతో: తలస్నానం చేసిన తర్వాత చాలామంది కండిషనర్ వాడుతుంటారు. దానికి బదులుగా వెంట్రుకలకు కండిషనర్‌లా ఉపయోగపడే కప్పు తేనెలో రెండు టేబుల్ స్పూన్ల గోరువెచ్చని నీటిని కలిపి తలకు పట్టించాలి.

దేశ రాజధానిలో జ్యూస్‌లో మత్తుమందు కలిపి సామూహిక అత్యాచారం



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో కామాంధులు మరో దారుణానికి ఒడిగట్టారు. నమ్మి వచ్చిన ఓ యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన మంగళవారం రాత్రి సమయంలో చోటు చేసుకుంది. పోలీసు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, 'ఏడుస్తూ ఉన్న ఓ యువతి (25)ని అటు వైపు వెళుతున్న వారు గమనించారు. ఆ తరువాత వారి సహకారంతో తూర్పు ఢిల్లీలోని పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఉత్తర ప్రదేశ్‌లోని భాగ్‌పట్‌కు చెందిన అమిత్ (30) బిజినెస్ చేస్తున్నాడు. బాధితురాలికి అతను స్నేహితుడు. ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా రెండు నెలల క్రితం వారిద్దరికీ పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో తక్కువ వడ్డీ రేటుకు హోమ్ లోన్ ఇప్పిస్తానని బాధితురాలిని అమిత్ నమ్మించాడు. లోను విషయమై మాట్లాడటానికి రావాలని మంగళవారం అమిత్ పిలిచాడు. ఆమె అక్కడకు వెళ్లింది. ఆ సమయంలో అమిత్‌తో పాటు అతని స్నేహితులు మరి ఇద్దరు కూడా అక్కడ ఉన్నారు. ఈ సందర్భంగా మత్తు మందు కలిపిన జ్యూస్‌ను బాధితురాలికి ఇచ్చారు. కాసేపటి తరువాత ఆమె స్పృహ కోల్పోయింది. అనంతరం ముగ్గురూ కలసి ఆమెపై సామూహిక అత్యాచారం జరిపారు' బాధితురాలి ఫిర్యాదును అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలికి చేరుకుని అమిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగతా ఇద్దరి కోసం వెతుకుతున్నారు.

సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపిస్తున్న కర్నాటక రాజకీయాలు

- అదృశ్యమైన ఎమ్మెల్యేలు ప్రత్యక్షం
- ఉత్కంఠ రేపుతున్న కన్నడ రాజకీయం
- అదృశ్యమైన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ముగ్గురు ముంబయిలో
- కాంగ్రెస్- జేడీఎస్ ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమీ లేదన్న ఖర్గే
- కర్నాటకలో 'ఆపరేషన్ లోటస్' విజయవంతమవుతుంది: బీజేపీ
- కర్నాటకలో కమలం వికసిస్తుందన్న రామ్ షిండే
- ఇప్పటికే ఇద్దరు ఇండిపెండెంట్లు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు
- బీజేపీకి మద్దతు ఇవ్వాలనుకుంటున్నారు



బెంగళూరు : కర్నాటక రాజకీయాలు సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపిస్తున్నాయి. క్షణక్షణానికి మలుపులు తిరుగుతూ తీవ్ర ఉత్కంఠకు గురి చేస్తున్నాయి. రెండు రోజుల క్రితం అదృశ్యమైన ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రత్యక్షమయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏడుగురు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్టు మాజీ మంత్రి, బీజేపీ నేత ఈశ్వరప్ప సోమవారం ప్రకటించినప్పటి నుంచి కన్నడ నాట రాజకీయ వేడి రగులుకుంది. ఆయన ప్రకటించిన తరువాత ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అదృశ్యమయ్యారు. వారిలో ముగ్గురు ముంబయిలోని ఓ హోటల్‌లో ఉన్నట్టు తేలగా, మిగతా ఇద్దరు బుధవారం రాష్ట్రానికి తిరిగివచ్చారు. రాష్ట్రంలో ఆపరేషన్ కమల మొదలైందన్న ప్రచారంతో కాంగ్రెస్, జేడీఎస్ నేతలు తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కర్నాటక తిరిగి వచ్చిన ఎమ్మెల్యేల్లో ఒకరైన భీమా నాయక్ మాట్లాడుతూ, సీక్రెట్ ఫోన్ నంబర్ ద్వారా బీజేపీ నేతలతో చర్చలు జరుపుతున్నట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. అయితే, కనిపించకుండా పోయిన ఈ రెండు రోజులు ఎక్కడ ఉన్నారన్నది మాత్రం ఆయన బయటపెట్టేందుకు నిరాకరించారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులపై కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేలు అందరితోనూ టచ్‌లోనే ఉన్నామని, మరి రెండు రోజుల్లో పరిస్థితులు సద్దుమణుగుతాయని పేర్కొన్నారు. మరో వైపు ప్రస్తుత పరిస్థితులపై చర్చించేందుకు ఈ నెల 18న కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశానికి పిలుపు ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, కాంగ్రెస్- జేడీఎస్ ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమీ లేదని అన్నారు.

కర్నాటకలో 'ఆపరేషన్ లోటస్' విజయవంతమవుతుంది: బీజేపీ: కర్నాటకలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. 'ఆపరేషన్ లోటస్' (కమలం)ను భారతీయ జనతా పార్టీ పూర్తి స్థాయిలో అమలు చేస్తోంది. ఇప్పటికే, జేడీఎస్- కాంగ్రెస్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న ఇద్దరు ఇండిపెండెంట్లు తమ సపోర్టును ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. బీజేపీ దూకుడు చూస్తుంటే సంకీర్ణ ప్రభుత్వం నిలబడుతుందా? లేక పడిపోతుందా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. మహారాష్ట్ర బీజేపీ కీలక నేత రామ్ షిండే చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వేడిని మరింత పెంచుతున్నాయి. కర్నాటకలో ఆపరేషన్ లోటస్ విజయవంతమవుతుందని షిండే సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్- జేడీఎస్ పాలిస్తున్న దక్షిణాది రాష్ట్రంలో త్వరలోనే కమలం వికసించబోతోందని చెప్పారు. సంకీర్ణ ప్రభుత్వానికి ఇద్దరు ఇండిపెండెంట్లు మద్దతు ఉపసంహరించుకున్నారని, ప్రజలు పట్టం కట్టిన బీజేపీకే మద్దతు ఇవ్వాలని వారు అనుకుంటున్నారని తెలిపారు.

ఇద్దరు పోయినంత మాత్రాన నష్టమేమీ లేదు.. జరుగుతున్న పరిణామాలను ఎంజాయ్ చేస్తున్నా

- కుమారస్వామి
- ప్రభుత్వం సుస్థిరంగానే ఉంటుంది
- నా బలమేమిటో నాకు తెలుసు
- నేను చాలా రిలాక్స్‌గా ఉన్నా



బెంగళూరు : కర్నాటకలోని జేడీఎస్- కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వానికి ఇద్దరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు హెచ్. నగేష్, ఆర్. శంకర్ మద్దతు ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. కర్నాకలో భారతీయ జనతా పార్టీ 'ఆపరేషన్ కమల్' చేపట్టిందనే ప్రచారం నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం చర్చనీయమైంది. దీనిపై ముఖ్యమంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, ఇద్దరు పోయినంత మాత్రాన భయపడాల్సిందేమీ లేదని చెప్పారు. ప్రభుత్వం సుస్థిరంగానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇద్దరి మద్దతు పోయినంత మాత్రాన మ్యాజిక్ ఫిగర్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని అన్నారు. తాను చాలా రిలాక్స్‌గా ఉన్నానని చెప్పారు. తన బలమేమిటో తనకు తెలుసని అన్నారు. గత వారం రోజులుగా మీడియాలో వస్తున్నదంతా చూసి ఎంజాయ్ చేస్తున్నానని చెప్పారు.

జల్లికట్టులో విషాదం



మదురై : సంక్రాంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో కోడి పందేలు జోరుగా సాగుతుండగా ఇదే సమయంలో తమిళనాడులో జల్లికట్టు అదే స్థాయిలో జరుగుతోంది. జల్లికట్టు సందర్భంగా తమిళనాడులోని మదురై జిల్లా అవనియపురంలో అపశ్రుతి దొర్లింది. ఈ పోటీల్లో పాల్గొన్న 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎద్దులను నిలువరించే క్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. తమిళనాడులో జల్లికట్టు పోటీలను భారీ ఎత్తున నిర్వహించడం ఆనవాయతీగా వస్తున్న సంగతి తెలిసిందే. తమిళనాడు వ్యాప్తంగా ఈ క్రీడ జోరుగా సాగుతోంది.

అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న మోడీ



తిరువనంతపురం : ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం కేరళ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. కొల్లాంలో రెండు ప్రాజెక్టులను బుధవారం ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి తిరువనంతపురం చేరుకున్న ప్రధాని ప్రఖ్యాత శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రాష్ట్ర గవర్నర్ పళనిస్వామి సదాశివం ఉన్నారు. అంతకు ముందు ఆలయంలో 'స్వదేశీ దర్శన్ పథకం'ను మోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ నేత శశి థరూర్ కూడా పాల్గొన్నారు.

పేదల ఖాతాల్లోకి వచ్చి పడుతున్న డబ్బు

- నరేంద్ర మోడీ వేయిస్తున్నారని ప్రచారం
- పశ్చిమ బెంగాల్‌లో ఘటన
- 150 మంది పేదల ఖాతాల్లో రూ. 24 వేల వరకూ డబ్బు
- యాక్సిస్ బ్యాంక్ నుంచి 'నిఫ్ట్' విధానంలో జమ
- బ్యాంకుల వద్ద బారులు తీరుతున్న ప్రజలు



కోలకతా : వారంతా నిరుపేదలు. రెక్కాడితేగాని డొక్కాడని బతుకులు. అటువంటి వారి బ్యాంకు ఖాతాల్లో రూ. 24 వేల వరకూ డబ్బు జమ అయింది. దాదాపు 150 మంది ఖాతాల్లోకి ఇలా ఎవరు వేస్తున్నారో తెలియకుండా డబ్బులు వచ్చి పడ్డాయి. ఈ ఘటన పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు వర్ధమాన్ జిల్లాలో జరగగా, విషయం ఆనోటా ఈనోటా పాకి వైరల్ అయింది. దీంతో తమ ఖాతాలో ఏమైనా డబ్బు పడిందా అంటూ వేలాది మంది బ్యాంకుల ముందు బారులు తీరారు. ముఖ్యంగా కట్వా అనుమండల్ ప్రాంతంలోని ఖాతాల్లో యాక్సిస్ బ్యాంక్ నుంచి 'నిఫ్ట్' విధానంలో ఈ నెల 1న ఈ సొమ్ము జమైంది. ఈ మొత్తం ఎవరు జమ చేశారు? ఎందుకు చేశారన్న విషయమై బ్యాంకు అధికారులు విచారణ ప్రారంభించారు. ఇక తమ ప్రభుత్వం వస్తే, విదేశాల్లో ఉన్న నల్ల ధనాన్ని తెప్పించి ఒక్కో బ్యాంకు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామన్న నరేంద్ర మోడీ తాను ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటున్నారని ఇక్కడి జనం చెప్పుకుంటుండడం గమనార్హం.

శబరిమలకు వెళ్లినందుకు దుర్గపై అత్త దాడి

- కేసు నమోదు చేసిన పోలీసులు
- తిరువనంతపురంలో ఘటన
- అజ్ఞాతం నుంచి ఇంటికి వచ్చిన దుర్గ
- గాయాలపాలై ఆసుపత్రిలో చేరిన మహిళ



తిరువనంతపురం : శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకుని ఇంటికి వచ్చిన కనకదుర్గపై బుధవారం అత్త దాడి చేసిన సంగతి తెలిసిందే. హిందూ సంఘాల హెచ్చరికలతో 2 వారాల పాటు అజ్ఞాతంలో గడిపిన కనకదుర్గ తిరువనంతపురంలో ఉన్న తన ఇంటికి తెల్లవారు జామున చేరుకోగానే ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో కనకదుర్గను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. తాజాగా కోడలిపై దాడి చేసినందుకు సదరు అత్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. కనకదుర్గపై దాడి ఘటన మీడియాలో వైరల్‌గా మారడంతో ఆసుపత్రికి వెళ్లిన పోలీసులు ఆమె వాఙ్మూలాన్ని నమోదు చేశారు. ఈ నెల 2న కనకదుర్గ, బిందు అనే మరో మహిళతో కలసి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నది. శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్న మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని 2018 సెప్టెంబర్‌లో సుప్రీం కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.

శబరిమల అయ్యప్పను దర్శించుకుని ఇంటికి వచ్చిన దుర్గ కోపంతో ఊగిపోతూ చావగొట్టిన అత్త!

స్వామివారిని దర్శించుకున్న తొలి మహిళగా రికార్డు

కేరళలో శబరిమల అయ్యప్పస్వామి ఆలయం వద్ద కొంత కాలంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. రుతుస్రావం వయసులో ఉన్న మహిళలు (10-50 వయోవర్గంలోనివారు) ఆలయంలోకి వెళ్లవచ్చని సుప్రీం కోర్టు గత ఏడాది ఇచ్చిన తీర్పుతో చాలా మంది స్వామివారిని దర్శించుకునేందుకు యత్నించారు. ఇలా అయ్యప్పను దర్శించుకున్న తొలి మహిళ కనకదుర్గ (39)పై బుధవారం దాడి జరిగింది. హిందూ సంఘాల బెదిరింపులతో దాదాపు రెండు వారాల పాటు అజ్ఞాతంలో గడిపి, బుధవారం తెల్లవారు జామున ఇంటికి చేరుకున్న ఆమెపై అత్త విరుచుకుపడింది. తాము వెళ్లవద్దని చెప్పినా వినకుండా స్వామిని దర్శించుకున్న కోడలిని చూడగానే ఆమె కోపంతో ఊగిపోతూ దాడ చేసింది. ఓ బలమైన వస్తువుతో తలపై కొట్టింది. దీంతో బాధితురాలు తిరువనంతపురంలోని ఓ ఆసుపత్రిలో చేరింది. బిందు అనే మహిళతో కలసి ఈ ఏడాది జనవరి 2న కనకదుర్గ గట్టి పోలీస్ భద్రత మధ్య అయ్యప్ప స్వామిని దర్శించుకుంది. దీంతో హిందుత్వ సంఘాలు బెదిరింపులకు దిగడంతో వీరిద్దరూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాగా, కనకదుర్గ ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు.

గత జన్మలో మనమ్మాయేనేమో



న్యూఢిల్లీ : మహా గైడా (31) హిందీ, ఉర్దూ, మలయాళం, తమిళ భాషలు తెలిసిన ట్యునీషియా యువతి. 'భారత్ కో జానీయే' క్విజ్ కార్యక్రమం ఫైనలిస్ట్. ఆమె ప్రతిభను తెలుసుకున్న విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ పొగడ్తలు కురిపించారు. ఆమె తన గత జన్మలో భారతీయురాలు అని సుష్మా అన్నారు. ఇండియాతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మహా ట్యునీషియా, ఇండియా మధ్య ఎంతో స్నేహబంధం ఉందని, తనకు ఇండియాలో పర్యటించే అవకాశం ఇచ్చినందుకు సుష్మాకు కృతజ్ఞతలని అన్నారు. తాను ఈ పోటీలో విదేశీ కేటగరీలో పాల్గొన్నానని, గతంలో నాలుగు సార్లు ఇండియాను సందర్శించానని, ఈ దేశం తనకెంతో ఇష్టమని చెప్పారు. ప్రవాసీ భారతీయ కేంద్రంలో జరిగిన క్విజ్ పోటీలకు అతిథిగా వచ్చిన సుష్మా ప్రసంగిస్తూ, విదేశాంగ శాఖ నిర్వహించే అన్ని ఈవెంట్లలో ఈ క్విజ్ పోటీలు తనకు ఎంతో ఇష్టమని అన్నారు. 'మహా : నువ్వు గత జన్మలో ఇండియన్ అయి ఉంటావు. మేము గత జన్మ ఉందని నమ్ముతాం. నువ్వు మాట్లాడే భాషలో, నీ కళ్లలో భారతీయతత్వం, దేశంపై ప్రేమ కనిపిస్తోంది' అని అన్నారు. ఆపై మీడియాతో మాట్లాడిన మహా, తాను కథాకళి నేర్చుకున్నానని, బాలీవుడ్ సినిమాలు, దక్షిణాది సినిమాలంటే ఎంతో ఇష్టమని, షారూక్ ఖాన్, తమిళ నటుడు విజయ్‌లకు తాను అభిమానినని చెప్పారు. హిందీ నేర్చుకోవడానికి ఇంటర్నెట్‌లో బాలీవుడ్ చిత్రాలను చూసేదాన్నని తెలిపారు.

మాయావతి బర్త్‌డే : కేకు కోసం ఎగబడిన జనం

- ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు
- అమ్రోరా వేడుకల్లో పార్టీ నేతలకు జనం షాక్



లక్నో : ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ అధినేత్రి మాయావతి జన్మదినం సందర్భంగా ఆ రాష్ట్రంలోని అమ్రోరాలో జరిగిన వేడుకల దృశ్యా లు వైరల్ అయ్యాయి. కేకు కట్ చేసిన తరువాత దాని కోసం జనం ఎగబడ్డారు. కేకు ముక్కను దక్కి ంచుకునేందుకు పోటీ పడ్డారు. దాని మీద పడి అందినకాడికి లాక్కున్నారు. అక్కడే ఉన్న పార్టీ నేతలు వారిస్తున్నా, అరచి గీపెట్టినా పట్టించు కోలేదు. ఎవరికి వారు చేతులతో కేకును లాక్కోవడంతో అది కాస్తా చితికిపోయింది. అయినప్పటికీ వదల లేదు. క్షణాల్లోనే లూటీ చేసి జారుకున్నారు. ఇందు కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, మాయావతి 63వ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించాయి.

పెంపుడు పిల్లిని చంపిన పొరుగింటి వ్యక్తిపై కేసు నమోదు

థాణె : పెంపుడు పిల్లిని కర్రతో కొట్టి చంపిన వ్యక్తిపై మహారాష్ట్రలోని థాణె పోలీసులు కేసు నమోదు చేశారు. థాణె నగరంలోని బృందావన్ సొసైటీకి చెందిన నీలేష్ మోహన్ మాలవీయ (44) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. సొసైటీ పరిధిలో కొన్నాళ్ల క్రితం ఓ పిల్లి అతనికి కనబడింది. దానిని తెచ్చుకుని మాలవీయ కుటుంబం పెంచుకుంటున్నారు. ఇటీవలే ఆ పిల్లి మూడు పిల్లలకు జన్మ ఇచ్చింది. కాగా, పిల్లి బయటకు వచ్చి తన ఇంటి ముందు తచ్చాడుతోందన్న కోపంతో పొరుగునే నివసిస్తున్న మరో వ్యక్తి దాన్ని కర్రతో కొట్టి చంపేశాడు. కాసేపటికి చచ్చిపడి ఉన్న పిల్లిని చూసిన నీలేష్ దంపతులు అందుకు కారకుడు పక్కింటి వ్యక్తేనని అతనిపై ఫిర్యాదు చేశారు. దీంతో ఐపీసీ 429 సెక్షన్ ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు.

భారత నిఘా అధికారులకు దావూద్ అనుచరుడి సాయం



కరాచీ : మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం గ్యాంగ్‌లో కీలక సభ్యుడిగా ఉన్న ఫరూక్ దేవ్డీవాలాను సొంత ముఠా సభ్యులే కిరాతకంగా హత్య చేశారు. దావూద్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని భారత్‌కు అప్పగించడాన్ని గుర్తించిన ఛోటా షకీల్ కరాచీలో అతడిని తుపాకీతో కాల్చి చంపించాడు. ఛోటా షకీల్ దావూద్‌కు అత్యంత సన్నిహితుడిగా ముద్ర పడ్డాడు. ఇండియన్ ముజాహిదీన్ ఉగ్ర సంస్థలో యువతను చేరేలా ఆకర్షించడంతో పాటు చాలా నేరాల కింద ఫరూక్‌ను అరెస్ట్ చేసేందుకు భారత సంస్థలు యత్నిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టు నెలలో దుబాయి అధికారులు ఫరూక్‌ను అరెస్ట్ చేశారు. అయితే, డిపోర్టేషన్ ప్రక్రియ కింద భారత్ అతడిని అప్పగించాల్సిందిగా కోరక ముందే పాకిస్తాన్ తప్పుడు పత్రాలతో ఫరూక్‌ను కాపాడి తీసుకువెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో దుబాయిలోని భారత నిఘా సంస్థల ఉన్నతాధికారులతో ఫరూక్ చర్చలు జరిపినట్లు డీ గ్యాంగ్ గుర్తించింది. ఇక అతడిని బతకనివ్వడం సేఫ్ కాదని భావించిన దావూద్ ఇబ్రహీం చంపేయాల్సిందిగా ఛోటా షకీల్‌కు ఆదేశాలు జారీ చేశాడు. ఇంతకు ముందు దావూద్ పట్ల అగౌరవంగా ప్రవర్తించడంతో ఫిరోజ్ కొకానీ అనే మరో అనుచరుడ్ని 2000లో కాల్చి చంపారు. పలు ఉగ్రవాద కేసుల్లో నిందితుడిగా ఉన్న దావూద్ ప్రస్తుతం కరాచీ కేంద్రంగా తన నేర సామ్రాజ్యాన్ని నడుపుతున్న సంగతి తెలిసిందే.

ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలి

- బీఎస్‌పీ అధినేత్రి మాయావతి డిమాండ్
- కోటా లేక ఉద్యోగాల్లో తగ్గుతున్న ముస్లింల సంఖ్య
- ఒకప్పుడు మూడో వంతు ఉండేవారు... ఇప్పుడు మూడు శాతం దాటి లేరు
- ఉత్తర ప్రదేశ్‌లో ఫలితమే ఢిల్లీ ప్రధాని ఎవరన్నది తేలుస్తుందని వ్యాఖ్య
- పెద్ద పెద్ద ర్యాలీలను నిర్వహించడం మినహా మోడీ చేసిందేమీ లేదు: మాయావతి చురకలు
- బీఎస్పీ, ఎస్పీ పొత్తుతో ఇతర పక్షాలకు నిద్ర కరవైంది
- దేశ ప్రధాని ఎవరనేది ప్రజలే నిర్ణయిస్తారు
- పెద్ద ర్యాలీలను నిర్వహించడం మినహా మోడీ చేసిందేమీ లేదు



లక్నో : ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింల ప్రాతినిధ్యం రానురాను తగ్గిపోతోందని, అందువల్ల ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్ కోటా కల్పించాలని బీఎస్పీ అధినేత్రి, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి డిమాండ్ చేశారు. తన 63వ జన్మదినోత్సవ సభలో మాయావతి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చే నాటికి 33 శాతంగా ఉన్న ముస్లిం ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం 2 నుంచి 3 శాతం మధ్యకు పడిపోయిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో రిజర్వేషన్ వల్ల వారికి మేలు జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్ర వర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్రం ఇటీవల చేసిన ప్రకటన వల్ల ముస్లింలకు ఎటువంటి ఉపయోగమూ ఉండదని, వారికి ప్రత్యేక కోటా కల్పిస్తేనే న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని, అత్యధిక ఎంపీ సీట్లు సాధించి తనకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఉత్తర ప్రదేశ్‌లో వచ్చే ఎంపీ స్థానాలే ఢిల్లీలో ప్రధాని ఎవరన్నది నిర్ణయిస్తాయని చెప్పారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతాన్ని రాజకీయం చేస్తూ, నమాజ్ కూడా చేయకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు.

మాయావతి చురకలు: ఉత్తర ప్రదేశ్‌లో బీఎస్పీ, సమాజ్‌వాదీ పార్టీల పునాదులు చాలా బలంగా ఉన్నాయని బీఎస్పీ అధినేత్రి మాయావతి చెప్పారు. స్వార్థపూరిత ప్రయోజనాలకు అతీతంగా బీఎస్పీ, ఎస్పీలు జత కట్టాయని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం తాము పెట్టుకున్న పొత్తుతో ప్రత్యర్థులకు నిద్ర కరవైందని చెప్పారు. పెద్ద పెద్ద ర్యాలీలను నిర్వహించడం మినహా ప్రధాని నరేంద్ర మోడీ చేసిందేమీ లేదని విమర్శించారు. భారీ ఎత్తున హామీలను ఇవ్వడం, ఆ తరువాత వాటిని నిలబెట్టుకోలేకపోవడం మోడీ నైజమని అన్నారు. తన 63వ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆమె ఇలా వ్యాఖ్యానించారు. అక్రమ మైనింగ్ కేసులో అఖిలేష్ యాదవ్‌పై సీబీఐ చర్యలకు దిగడం దురదృష్టకరమని మాయావతి అన్నారు. ఇదంతా బీజేపీ చేస్తున్న రాజకీయ కుట్రలో భాగమని మండిపడ్డారు. దేశ ప్రధాని ఎవరనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అటు బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు గుణపాఠమని అన్నారు. తప్పుడు హామీలతో ప్రజలను వంచించలేరని చెప్పారు.

నర్మదా నదిలో పడవ బోల్తా : ఆరుగురి మృతి

ముంబయి : మకర సంక్రాంతి పర్వదినం నాడు మహారాష్ట్రలో తీవ్ర విషాదం నెలకొంది. నదిలో ఓ పడవ బోల్తా పడిన విషాద ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మహారాష్ట్రలోని నందుర్బర్ జిల్లాలో మకర సంక్రాంతి సందర్భంగా ప్రయాణికులు తమ ఆచారం ప్రకారం పూజలు నిర్వహించేందుకు నర్మదా నది వద్దకు భారీగా తరలి వచ్చారు. దాదాపు 60 మంది ప్రయాణికులతో బయలుదేరిన కొద్ది సేపటికే పడవ నీటిలో మునిగిపోయింది. పడవలో చిక్కుకున్న 32 మందిని సహాయక చర్యల ద్వారా రక్షించారు. కానీ ఆరుగురు మాత్రం ఈ ప్రమాదంలో మృతి చెందారు. మృతులంతా సమీప గిరిజన గ్రామ వాసులుగా పోలీసులు గుర్తించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·